ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం 25.03.2026 | సంపుటి :12 సంచిక : 245 | పేజీలు :12 వెల : రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370




హైదరాబాద్ Simultaneously Published from Hyderabad & Karimnagar ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

**మతం మారితే ఎస్సీ హక్కులు**

## కోల్పోతారు

- క్రిష్టియానిటీలో కుల వ్యవస్థ లేదు
- హిందువుల,సిక్కు, బౌద్ధమతస్థులకే కుల హక్కులు
- ఏపీ హైకోర్టు తీర్పును సమర్థించిన సుప్రీం ధర్మాసనం

న్యూఢిల్లీ(జనంసాక్షి):మతమార్పిడికి సంబంధించి సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. మతం మారిన ఎస్సీలకు ఆ హోదా ఉండదని స్పష్టం చేసింది. క్రిష్టియన్‌లోకి మారిన వారికి ఎస్సీ కింద లభించే వెసలుబాటు ఉండదని తేల్చింది. మతం మారితన తరవాత అట్రాసిటీ చట్టం కింద కేసులపై సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. క్రైస్తవంలోకి మారిన వారు ఎస్సీ హక్కులు పొందలేరని స్పష్టం చేసింది. హిందువులు, బౌద్ధులు, మిగతా 2లో..



**పీజీ వైద్యసీట్ల కౌన్సిలింగ్**

## పొడిగింపు అసాధ్యం

- ఇప్పటికే ఏడు రౌండ్లు పూర్తి
- ఇంతకంటే ఎక్కువ రౌండ్లు
- నిర్వహించడం సాధ్యం కాదు
- నిరంతరాయంగా కొనసాగిస్తే విద్యా క్యాలెండర్ దెబ్బతింటుంది

న్యూఢిల్లీ(జనంసాక్షి):రాష్ట్రాల్లోని పీజీ వైద్య విద్యార్థులకు, ముఖ్యంగా మేనేజ్‌మెంట్ కోటా సీట్ల కోసం ఎదురుచూస్తున్న వారికి సుప్రీంకోర్టు తీర్పు పెద్ద షాక్‌గా మారింది. పీజీ వైద్య సీట్ల భర్తీకి సంబంధించి కౌన్సెలింగ్ గడువును పొడిగించే ప్రసక్తే లేదని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. మిగిలిపోయిన పీజీ వైద్య సీట్ల భర్తీ కోసం కౌన్సెలింగ్ గడువును పొడిగించాలని దాఖలైన పిటిషన్లను జస్టిస్ పీఎస్. నరసింహ నేతృత్వంలోని ధర్మాసనం విచారించింది. నేషనల్ మెడికల్ కమిషన్ వాదనలతో ఏకీభవిస్తూ కోర్టు ఈ కీలక నిర్ణయం తీసుకుంది. మిగతా 2లో..

# ప్రతీ హామీకి కట్టుబడ్డాం

## బడ్జెట్‌లో మేం ఏం తప్పు చేశామని బీఆర్ఎస్ ప్రశ్నిస్తోంది?



- రాష్ట్రంలో ప్రతీ కుటుంబానికి బీమా కల్పించడం నేరమా?
- రైతు భరోసాను బీఆర్ఎస్ ఎన్నికల స్కీమ్‌గా మార్చుకుంది
- రైతులు పండించిన ధాన్యానికి క్వింటాకు రూ.500 అదనపు బోనస్ ఇస్తున్నాం
- క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు కావాలని ఉద్యోగులు పదేళ్ల నుంచి అడుగుతూనే ఉన్నారు
- వారి హయంలో ఉద్యోగులను భయబ్రాంతులకు గురిచేశారు
- వారికి వారి హక్కులపై మాట్లాడే పరిస్థితి లేకుండా పోయింది
- ప్రతిపక్షాల విమర్శలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ధ్వజం

హైదరాబాద్(జనంసాక్షి): బడ్జెట్‌లో మేం ఏం తప్పు చేశామని బీఆర్ఎస్ ప్రశ్నిస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. విద్యార్థులకు ఉదయం అల్పాహారం ఇవ్వడాన్ని కూడా ఓర్వలేకపోతే ఎలా? అని ప్రశ్నించారు. బడ్జెట్‌పై చర్చ సందర్భంగా శాసనసభలో ఆయన మాట్లాడుతూ.. కుటుంబాలకు బీమా సౌకర్యం కల్పించడం నేరమా? అని నిలదీశారు.' 'కుటుంబంలో పెద్ద మరణిస్తే.. ఆ కుటుంబ పరిస్థితి తలకిందులైపోతుంది. అలాంటి కుటుంబాలకు ఆర్థిక సమస్యలు ఉండకూడదని బీమా కల్పించాం. సంక్షేమ పథకాల గురించి చెబుతుంటే.. వినడానికి బీఆర్ఎస్‌కు సమయం లేదా? క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు కావాలని ఉద్యోగులు పదేళ్ల నుంచి అడుగుతూనే ఉన్నారు. గతంలో వారు మాట్లాడేందుకు కూడా భయపడే పరిస్థితి కల్పించారు. గతంలో నేను ప్రతిపక్ష నేతగా ఉన్నపుడు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వలేదు. డిప్యూటీ సీఎం హోదాలో బడ్జెట్ ప్రవేశ పెడితే.. బడ్జెట్ పత్రాలు చించి సభ నుంచి వెళ్లిపోయారు. బీఆర్ఎస్ సభ్యులు చెప్పిందే మేం వినాలి.. వినకపోతే మేం వెళ్లిపోతామంటున్నారు. ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే లక్ష్యంగా పని చేస్తున్నాం. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని చులకనగా చూడకండి.రైతు భరోసా పథకాన్ని బీఆర్ఎస్ ఎన్నికల స్కీమ్‌గా మార్చుకుంది. 2018లో ప్రజలు ఓట్లేసేందుకు క్యూలైన్‌లో ఉండగా.. రైతు భరోసా నిధులు జమచేశారు. మేం ఎప్పుడూ ఎన్నికల కోసం రైతు భరోసా నిధులు జమచేయలేదు. రైతులు పండించిన ధాన్యానికి క్వింటాకు రూ.500 అదనపు మిగతా 2లో..

# ఎంపీ సీట్ల పెంపు ఏ ప్రాతిపదికన చేపడతారు?

**ఈ ప్రక్రియ వల్ల ఉత్తర, దక్షిణ రాష్ట్రాల మధ్య అంతరం పెరుగుతుంది**

**దక్షిణాది రాష్ట్రాలు డిలిమిటేషన్‌పై పోరాటానికి సిద్ధం కావాలి:సీఎం రేవంత్**



హైదరాబాద్(జనంసాక్షి):లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనలో ఉత్తర, దక్షిణ రాష్ట్రాల మధ్య అంతరాన్ని మరింతగా పెంచే ప్రయత్నాలను విరమించుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రాల వారిగా ఉన్న లోక్‌సభ స్థానాల నిష్పత్తిలోనే నియోజకవర్గాలను పెంచాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న స్థానాలకు 50 శాతం సీట్లు పెంచుతూ లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ చేపడితే, రేపటి రోజున జాతీయ రాజకీయాల్లో దక్షిణాది రాష్ట్రాల పాత్ర ఉండదని విశ్లేషించారు. కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో దక్షిణాది రాష్ట్రాల ప్రమేయం లేకుండా పోతుందని అభ్యంతరం వ్యక్తం చేశారు. ఓ మీడియా సంస్థ నిర్వహించిన 'భారతదేశం – ప్రపంచం' అన్న ఇతివృత్తంపై "వాట్ ఇండియా థింక్స్ టుడే" సమ్మిట్ 2026 లో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గాల పునర్విభజన, మూసీ నది ప్రక్షాళన, తెలంగాణ విజన్ 2047, పరిపాలన, రాజకీయ స్థితిగతులపై అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనలో 50 శాతం మేరకు సీట్లను పెంచాలన్న నిర్ణయం ఏ ప్రాతిపదికన చేశారని ప్రశ్నించారు. ఈ ప్రక్రియ వల్ల ఉత్తర, దక్షిణ రాష్ట్రాల మధ్య అంతరాన్ని పెంచుతుందని మిగతా 2లో..

## హైదరాబాద్ అభివృద్ధి కుంటుపడుతోంది

- దివ్యాంగులను ఆరువేల పెన్షన్ హామీ ఏమయ్యింది?
- ఫార్ములా ఈ-కార్ రేస్ కేసులో ప్రజల దృష్టి మరల్చేందుకే చార్జిషీటు: కేటీఆర్

2లో..

## మా వల్లే బ్రాండ్ ఇమేజ్ పెరుగుతోంది

అసెంబ్లీలో ప్రతిపక్షాల విమర్శలకు కాంగ్రెస్ కౌంటర్

## నాకు మంత్రి పదవి ఇస్తే కాంగ్రెస్‌కే ప్రతిష్ట పెరుగుతుంది

- గతంలోనే హైకమాండ్ నాకు హామీ ఇచ్చింది
- మరోసారి మంత్రి పదవిపై పెదవి విప్పిన రాజగోపాల్



3లో..

## పార్టీ వీడొద్దు

- జీవన్‌రెడ్డిని బుజ్జగించిన పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్
- నిర్ణయం ఎవరి చేతుల్లోనూ లేదన్న కాంగ్రెస్ సీనియర్ నేత



2లో..

## 'సాదాబైనామా'కు త్వరలోనే పరిష్కారం



- కొనుగోలుదారు అఫ్పిడవిట్ ఇస్తే సరిపోతుంది
- దరఖాస్తుదారులకు మేలు జరిగేలా జీ.ఓ. 76
- శాసన మండలిలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

హైదరాబాద్(జనంసాక్షి):రాష్ట్రంలో 2020 నుంచి పెండింగ్ లో ఉన్న సాదాబైనామా దరఖాస్తులను వీలైనంత త్వరితగతిన పరిష్కరిస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రకటించారు. శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇస్తూ, ఆనాటి బి.ఆర్.ఎస్. ప్రభుత్వం సాదబైనామాలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించిందని, కానీ 2020 ఆర్.ఓ.ఆర్. చట్టంలో పరిష్కారం మార్గం చూపించలేదన్నారు. భూ భారతి చట్టంలో ఈ సమస్యకు పరిష్కారం చూపించడం జరిగిందని, అయితే కొనుగోలుదారు అమ్మకందారు ఇద్దరి నుంచి అఫ్పిడవిట్ తీసుకోవాలన్న నిబంధనను పొందుపరచడంవల్ల క్షేత్రస్థాయిలో సమస్యలు ఎదురవుతున్నాయి. వీటిని దృష్టిలో పెట్టుకొని కొనుగోలుదారు నుంచి మాత్రమే అఫిడవిట్ తీసుకోవాలని నిర్ణయించామని, మిగతా 2లో..

## ఇరాన్ ప్రతీకార దాడులతో భీతిల్లిన ట్రంప్

**ట్రంప్ తగ్గినా.. ఆగని దాడులు • దద్దరిల్లుతున్న ఇరాన్-ఇజ్రాయెల్**

వాషింగ్టన్(జనంసాక్షి):ఇరాన్‌లోని విద్యుత్తు కేంద్రాలపై దాడులను 5 రోజుల పాటు వాయిదా వేస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించగానే అంతర్జాతీయ సమాజం కాస్త ఊపిరి పీల్చుకుంది. చమురు ధరలు, అంతర్జాతీయ మార్కెట్లు కూడా ఒకింత కోలుకున్నాయి. అయితే, యుద్ధం విషయంలో ట్రంప్ వెనక్కి తగ్గినా.. ఇరాన్–ఇజ్రాయెల్ మాత్రం ఆగేలా కన్పించట్లేదు. అమెరికా అధ్యక్షుడి ప్రకటన తర్వాత కూడా ఈ రెండు దేశాలు పరస్పరం దాడులు చేసుకోవడం గమనార్హం.ఇజ్రాయెల్‌పై 78వ విడత దాడులు ప్రారంభించినట్లు ఐఆర్‌జీసీ తాజాగా ప్రకటించింది. ఇజ్రాయెల్‌లోని డిమోనా, టెల్ అవీవ్, ఇలాట్‌తో పాటు పశ్చిమాసియాలోని అమెరికా సైనిక స్థావరాలను కూడా లక్ష్యంగా చేసుకున్నట్లు తెలిపింది. వాటిపై క్షిపణులు, డ్రోన్ల దండును ప్రయోగించినట్లు మంగళవారం ప్రకటన విడుదల చేసింది. ఈ దాడుల్లో ఇజ్రాయెల్‌కు చెందిన పలు ప్రాంతాలు ధ్వంసమైనట్లు పేర్కొంది. ఈ తెల్లవారుజామునుంచి ఇజ్రాయెల్ వ్యాప్తంగా సైరన్ల మోత మోగుతోంది.మరోవైపు ఇరాన్‌లోని రెండు గ్యాస్ స్థావరాలపై నేడు దాడులు జరిగాయి. ఇస్ఫహాన్‌లోని గ్యాస్ వ్యవస్థ, ఖొర్రమ్‌షహర్‌లోని పవర్ ప్లాంట్‌ను క్షిపణులు, డ్రోన్లు తాకాయి. ఇవి ఎవరు చేశారన్న దానిపై స్పష్టత లేదు. మిగతా 2లో..



## కింకర్తవ్యం!

- ప్రధాని మోదీకి ట్రంప్ ఫోన్
- 'హర్మూజ్' తెరిచి ఉంచడం అత్యవసరం
- చర్చలు, సంప్రదింపులతోనే విభేదాలను
- పరిష్కరించుకోవాలి.. అమెరికా అధ్యక్షుడితో మోదీ

న్యూఢిల్లీ(జనంసాక్షి):అమెరికా–ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య ఉద్రిక్తతల వేళ ప్రధాని నరేంద్ర మోదీకి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఫోన్ చేశారు. పశ్చిమాసియాలో కొనసాగుతున్న పరిస్థితులపై ఇరువురు నేతలు చర్చించారు. అలాగే, హర్మూజ్ జలసంధిని తెరిచిఉంచాల్సిన ప్రాముఖ్యతపైనా చర్చించినట్లు భారత్‌లో అమెరికా రాయబారి సెర్గియో మిగతా 2లో..



2లో..

## సార్వభౌమ దేశాల హక్కులను అగ్రరాజ్యం కాలరాస్తోంది

అమెరికా దూకుడును తప్పుపట్టిన కిమ్ జాంగ్



## హైదరాబాద్‌లో భారీ వర్షం

### బంజారాహిల్స్‌లో విద్యుత్‌కు అంతరాయం

హైదరాబాద్(జనంసాక్షి):హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. ఈదురు గాలులు, ఉరుములతో వర్షం పడింది. పలు చోట్ల రహదారులపై భారీగా వరద చేరడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. గచ్చిబౌలి వంతెనపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. మణికొండలో వడగళ్ల వాన కురిసింది. యూసుఫ్‌గూడ, శ్రీకృష్ణనగర్‌లో రహదారులను వాన నీరు ముంచెత్తింది. బేగంబజార్, కోఠి, సుల్తాన్ బజార్, అబిడ్స్, నాంపల్లి, బషీర్‌బాగ్, లిబర్టీ, హిమాయత్ నగర్, లక్డీకాపుల్, కుత్బుల్లాపూర్ తదితర ప్రాంతాల్లో రహదారులపై వాన నీరు చేరి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

## యుద్ధం కారణంగానే ఇంధన సంక్షోభం

**కోవిడ్‌ను తలపిస్తున్న పశ్చిమాసియా ఉద్రిక్తతలు**

- పరిస్థితులను నిశితంగా గమనిస్తున్నాం
- దేశంలో సరిపడా ఇంధన నిల్వలు
- ముడి చమురు, గ్యాస్, ఎరువుల రవాణాకు ఆటంకం లేకుండా చర్యలు తీసుకుంటున్నాం
- రాజ్యసభలో ప్రధాని మోదీ ప్రకటన

న్యూఢిల్లీ(జనంసాక్షి):పశ్చిమాసియా యుద్ధం వల్ల ప్రపంచవ్యాప్తంగా తీవ్రమైన ఇంధన సంక్షోభం ఏర్పడిందని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. భారత్‌లో కూడా పరిస్థితి ఆందోళనకరంగానే ఉందన్నారు. పశ్చిమాసియా యుద్ధంతో ఏర్పడిన పరిస్థితులు, ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై ప్రధాని మోదీ రాజ్యసభలో ఓ ప్రకటన చేశారు. యుద్ధం వాణిజ్య మార్గాలపై ప్రభావం చూపడమే కాకుండా పెట్రోల్, డీజిల్, గ్యాస్ సరఫరాకు అంతరాయం ఏర్పడిందన్నారు. పశ్చిమాసియా యుద్ధం ప్రభావం దేశంపై సాధ్యమైనంత వరకు తక్కువ ఉండేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ప్రధాని



మోదీ తెలిపారు. వర్తమాన సంక్షోభం ప్రపంచ ఆర్థికవ్యవస్థపై ప్రభావం చూపింది. పశ్చిమాసియాలో జరిగిన నష్టం నుంచి తేరుకోవటానికి ప్రపంచానికి చాలా సమయం మిగతా 2లో..

## కోవిడ్ విషాదాలను మరిచిన ప్రధాని మోడీ

రాజ్యసభలో మోదీ ప్రకటనపై మండిపడ్డ విపక్ష నేత రాహుల్

న్యూఢిల్లీ(జనంసాక్షి): పశ్చిమాసియా ఉద్రిక్తతలను గురించి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పార్లమెంటులో మాట్లాడుతూ పరిస్థితి కోవిడ్ తరహాలా ఉందంటూ పేర్కొనడంపై లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు. కోవిడ్ మహమ్మారి సమయంలో జరిగిన విషాదాల గురించి ఆయన మరిచిపోయారా? అని ప్రశ్నించారు. పార్లమెంటు వెలుపల మీడియాతో రాహుల్ మంగళవారంనాడు మాట్లాడారు. 'పార్లమెంటులో ఆయన నిన్న సందర్భోచితం కాని మాటలు మాట్లాడారు. కరోనా మహమ్మారితో ప్రస్తుత సందర్భాన్ని పోల్చారు. ఎల్పీజీ, పెట్రోల్ ధరల్లో ఇప్పుడే పెరుగుదల మొదలైంది. ఇంతలోనే పరిస్థితిని మిగతా 2లో..



## పాపారావు లొంగుబాటు

**పోలీసుల ఎదుట సరెండరైన మావోయిస్టు అగ్రనేత**

చర్ల, బీజాపూర్(జనంసాక్షి): మావోయిస్టు అగ్రనేత పాపారావు అలియాస్ సున్నం చంద్రయ్య పోలీసుల ఎదుట లొంగిపోయాడు. 17 మంది అనుచరులతో బీజాపూర్ ఎస్పీ ఎదుట లొంగిపోయాడు. లొంగిపోయిన వారిలో 10 మంది పురుషులు, 8 మంది మహిళలు ఉన్నారు. వారి నుంచి భారీగా ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బస్తర్ ప్రాంతానికి చెందిన పాపారావుపై రూ.2 కోట్ల రివార్డు ఉంది. అతడిపై 50 కేసులు ఉన్నాయి. సుక్మా జిల్లా కలెక్టర్ అపహరణ ఉదంతంలో పాపారావు కీలక పాత్ర పోషించాడు. 76 మంది భద్రతా సిబ్బంది ప్రాణాలు కోల్పోయిన ఘటనలోనూ ఇతడి హస్తం ఉన్నట్లు పోలీసులు చెబుతున్నారు.

# ఎంపీ సీట్ల పెంపు ఏ ప్రాతిపదికన చేపడతారు?

ఆందోళన వ్యక్తం చేశారు. ఈ అంశంపై తొలుత అఖిల పక్ష సమావేశం నిర్వహించి అందరి అభిప్రాయం మేరకు మార్గదర్శకాలు రూపొందించాల్సిందని అన్నారు. అలా కాకుండా ముందే నిర్ణయం తీసుకుని, తర్వాత అందరి అభిప్రాయాలు అడగడటం సమంజసం కాదన్నారు. కేంద్రం, రాష్ట్రాల మధ్య సుహృద్భావ వాతావరణం ఉండాలనే మేం కోరుకుంటున్నామని చెప్పారు. ఉత్తరాదిలోని పెద్ద రాష్ట్రాలే కేంద్రంలో ప్రభుత్వాలను ఏర్పాటు చేయగలుగుతాయని, దక్షిణాది రాష్ట్రాలు వివక్షకు గురికావడమే కాకుండా తీరని నష్టం జరుగుతుందని అన్నారు. మంచి ఎక్కడున్నా స్వీకరిస్తామని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారు హైదరాబాద్‌కు మూడు బుల్లెట్ ట్రెయిన్లు ఇచ్చినందుకు వారికి కృతజ్ఞతలు చెప్పానని గుర్తుచేశారు. దేశంలో గ్యాస్, పెట్రోల్ కొరత సమస్యను ఎదుర్కొనడానికి కార్యాచరణ ప్రకటించాలని కోరారు.

## ప్రతీ హామీకి కట్టుబడ్డాం

బోనస్ ఇస్తున్నాం. రైతులకు ఉచిత కరెంట్ పథకం పేటెంట్ హక్కు మాదే. వ్యవసాయాన్ని పండగలా చేసిందే కాంగ్రెస్. మా ప్రభుత్వం రాగానే రైతులకు ఒకేసారి రుణమాఫీ చేసింది. మహిళలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగకూడదన్నదే బీఆర్ఎస్ ఆలోచన. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్నదే మా లక్ష్యం" అని భట్టి విక్రమార్క అన్నారు.

## యుద్ధం కారణంగానే ఇంధన సంక్షోభం

పట్టనుంది. భారత్‌పై తక్కువ ప్రభావం ఉండేలా నిరంతరం ప్రయత్నాలు చేస్తున్నాం. స్వల్ప, మధ్య, దీర్ఘకాల ప్రభావాలపై యుద్ధప్రాతిపదికన పనిచేస్తోంది. కరోన సమయంలో ఎంపవర్ గ్రూప్‌లను ఏర్పాటు చేసినట్లుగానే ఏడు గ్రూప్‌లను ఏర్పాటు చేశాం. ఈ గ్రూప్‌లు సప్లయి సరఫరా, పెట్రోల్, డీజిల్, ఫర్టిలైజర్, గ్యాస్, ధరల పెరుగుదల అంశాలపై త్వరగా నిర్ణయం తీసుకునేలా పనిచేస్తాయి. ఎరువుల సరఫరాకు ఇబ్బంది లేకుండా ప్రభుత్వం అన్నిచర్యలు తీసుకుంది. ఈ పరీక్షా సమయాన్ని అధిగమించేందుకు రాష్ట్రాల తోడ్పాటు ఎంతో అవసరం. ఈ సంక్షోభ సమయంలో పేదలు, కార్మికులు, వలసదారులపై తీవ్రప్రభావం పడుతుంది. అందువల్ల పీఎం గరీబ్ కల్యాణ్ అన్న యోజన ప్రయోజనం సమయానికి అందించాలి. వలస ప్రజలు పనిచేసే చోటవారి ఇబ్బందులను దూరం చేసేందుకు రాష్ట్రప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి. ఈ సమయంలో బ్లాక్‌మార్కెటింగ్‌కు పాల్పడేవారు యాక్టివ్ అవుతారు. ఇలాంటి ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితులను గమనిస్తున్నామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వెల్లడించారు. గల్ఫ్ దేశాల్లో యుద్ధం వల్ల అనేక సమస్యలు వస్తున్నాయని, దేశంలో ముడిచమురు, గ్యాస్, ఎరువుల రవాణాకు ఆటంకం లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మనకు ఎక్కువగా గల్ఫ్ నుంచే ముడిచమురు, గ్యాస్ వస్తోందని, ఆ దేశాలతో నిరంతరం చర్చలు జరుపుతున్నామని చెప్పారు. గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న వారిని సురక్షితంగా తీసుకొచ్చామని పేర్కొన్నారు."పశ్చిమాసియాలో యుద్ధం ప్రారంభమై మూడు వారాలకు పైగా గడిచింది. పశ్చిమాసియాలో యుద్ధం వల్ల ప్రపంచవ్యాప్తంగా తీవ్ర ఇంధన సంక్షోభానికి దారితీసింది. భారతదేశానికి కూడా ఆందోళనకరంగా మారింది. వాణిజ్య మార్గాలపై ప్రభావం చూపడమే కాకుండా పెట్రోల్, డీజిల్, గ్యాస్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. భారతీయుల భద్రతే ప్రథమ ప్రాధాన్యతగా తీసుకున్నాం. ముడిచమురు, ఎల్‌పీజీని దిగుమతి చేసుకుంటున్నాం. ప్రస్తుతం మనకు సరిపడా నిల్వలు ఉన్నాయి. ముడిచమురు, గ్యాస్, ఎరువుల రవాణాకు ఆటంకం లేకుండా చర్యలు. మన నౌకలు సురక్షితంగా భారత్‌కు చేరేలా జాగ్రత్తలు తీసుకున్నాం. గత 11 ఏళ్లలో వ్యూహాత్మక పెట్రోలియం నిల్వలను సుమారు 53 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యానికి పెంచాం. ప్రస్తుతం 65 లక్షల మెట్రిక్ టన్నులకు పెంచడమే లక్ష్యంగా పని చేస్తున్నాం. ఇంకా గత దశాబ్ద కాలంలో భారత రిఫైనరీ సామర్థ్యం కూడా వేగంగా పెరుగుతోంది. భారత్? వద్ద సరిపడా ముడి చమురు నిల్వలు ఉన్నాయని సభతో పాటు దేశమంతటికి చెబుతున్నాను."అని అన్నారు..

## కోవిడ్ విషాదాలను మరచిన ప్రధాని మోడీ

కరోనా మహమ్మారి రోజులతో ఆయన పోలుస్తున్నారు. కరోనా విరుచుకుపడిన సమయంలో జరిగిన విషాదాల గురించి ఆయన మరిచిపోయినట్టున్నారు' అని రాహుల్ అన్నారు. దేశ విదేశాంగ విధానంపై రాహుల్ విమర్శలు గుప్పిస్తూ, దేశ విదేశాంగ విధానం మోదీ వ్యక్తిగత విదేశాంగ విధానంగా మారిందని, అంతర్జాతీయంగా ఇదొక హాస్యాస్పద అంశంగా మారిందని అన్నారు. అంతర్జాతీయంగా ఇదొక హాస్యాస్పద అంశంగా మారిందని అన్నారు. 'మోదీ రాజీపడితే మన విదేశాంగ విధానం కూడా రాజీపడినట్టే. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో మోదీ రాజీకొచ్చినట్టే కనిపిస్తోంది' అని వ్యాఖ్యానించారు. మధ్యఆసియాలో పరిణామాలపై ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న అఖిలపక్ష సమావేశంపై అడిగినపుడు, అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసినా సరిదిద్దుకోలేని నిర్మాణాత్మక తప్పిదం జరిగిందని అన్నారు. అమెరికా ఏది చెబితే అది మోదీ చేస్తారని, రైతులు, దేశ ప్రయోజనాల కోసం పనిచేయరని విమర్శించారు. కేరళలో తనకు ప్రోగ్రాం ఉన్నందున అఖిల పక్ష సమావేశానికి హాజరుకాకపోవచ్చని చెప్పారు.

## గ్యాస్ కొరతపై నిజాలు చెప్పండి

### అసెంబ్లీ గన్‌పార్క్ వద్ద బిఆర్ఎస్ ఆందోళన

హైదరాబాద్(జనంసాక్షి):రాష్ట్రంలో నెలకొన్న గ్యాస్ కొరతపై బీఆర్ఎస్ సభ్యులు నిరసన తెలిపారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ముందుగా గన్‌పార్క్ వద్దకు చేరుకున్న బీఆర్ఎస్ సభ్యులు గ్యాస్ సిలిండర్ల ప్లకార్డులతో నిరసన తెలిపారు. పెరిగిన ధరలపై ఆందోళన వ్యక్తం చేశారు. అవే ప్లకార్డులతో అసెంబ్లీకి బయల్దేరి వెళ్లారు. గ్యాస్ కొరత లేదని చెబుతూనే హోటళ్లు, చిరు వ్యాపారులకు వాణిజ్య సిలిండర్ల సరఫరాను నిలిపివేయడంపై బీఆర్ఎస్ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. గ్యాస్ కొరత కారణంగా సాధారణ ప్రజానీకంతో పాటు చిరు వ్యాపారులు, హోటల్ వ్యాపారంపై ఆధారపడిన లక్షలాది మంది ఉపాధికి తీవ్ర విఘాతం కలిగిందని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి గ్యాస్ సరఫరా సంక్షోభంపై ప్రజలకు నిజాలు చెప్పాలని డిమాండ్ చేశారు. యుద్ధం ప్రారంభమయ్యాక ఎల్‌పీజీ సిలిండర్ల కోసం గ్యాస్ ఏజెన్సీల వద్ద చాంతాడంత లైన్లు కనిపిస్తున్నాయని కేటీఆర్ తెలిపారు.

**తెలంగాణ ప్రభుత్వం**
**వ్యవసాయమార్కెట్ కమిటీ కార్యాలయము, గడ్డిఅన్నారం**

**టెండరు నోటిఫికేషన్**

నెం.వ్య.మా.క.గ./టెండర్స్/35(3)/2022-23 తేది: 23.03.2026

వ్యవసాయ మార్కెట్ కమిటీ, గడ్డి అన్నారం పరిధిలో ఒక సంవత్సరం కాలము పాటు ఈ క్రింద చూపబడిన పనికిగానూ సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.
1.బాటసింగారం పండల్ల మార్కెట్ యార్డు నందు చెత్త చెదారములు ఊడ్చుట, ప్రోగుచేయుట, ఎత్తివేయుట మరియు అట్టి చెత్తను డంపింగ్ యార్డుకు తరలించుకుటకు గానూ. టెండరు షెడ్యూల్ ధర :3000/-, ధరావత్తు రూ.3,00,000/-,
2.ఎల్‌బీనగర్ సబ్ యార్డ్ నందు చెత్త చెదారములు ఊడ్చుట, ప్రోగుచేయుట, ఎత్తివేయుట మరియు అట్టి చెత్తను డంపింగ్ యార్డుకు తరలించుటకు గాను. టెండరు షెడ్యూల్ ధర :3000/-, ధరావత్తు రూ.1,00,000/-,
3.ఎల్‌బినగర్ సబ్ యార్డు నందు గల మరుగు దొడ్లను నిర్వహించుటకు గాను.టెండరు షెడ్యూల్ ధర :3000/-, ధరావత్తు రూ.50, 000/-, టెండరు షెడ్యూల్ అమ్మకము తేదిలు: 30.03.2026 మరియు 31.03.2026 (కార్యాలయ పనివేళ్లో)
1.టెండర్ షెడ్యులు దాఖలు చేయు తేది:2.04.2026 నాడు ఉదయం 10.00 గం॥ల నుండి మ॥ 12.30 గ॥ల వరకు మరియు అదే రోజు టెండరు దారుల సమక్షంలో మధ్యాహ్నం 12.45 టెండర్లు తెరవబడును. 2.టెండరు షెడ్యులు ధర మరియు దరావత్తు
సొమ్ము రూపాయలు డిమాండ్ డ్రాఫ్టు ద్వారా **selection Grade Secretary, Agril.Market Committe, Gaddiannaram** నందు చెల్లుబాటు అగునట్లు ఉండవలయును. ఎటువంటి కారణము లేకుండానే టెండర్ నిలుపుదల గాని, రద్దు పరుచుటకు గాని ఈ క్రింది సంతకము దారునికి అధికారము కలదు. ఇతర వివరములకు కార్యాలయము పనివేళలలో ఉ॥ 10.30 నుండి సా॥ 5.00 గం॥లకు స్వయంగా సంప్రదించి తెలుసుకొనవచ్చును.

**సం/-ఉన్నతశ్రేణి కార్యదర్శి,**
**వ్యవసాయ మార్కెట్ కమిటీ, గడ్డి అన్నారం**

DIPR No.17518-PP/CL/ADVT/1/2025-26

# మా వల్లే బ్రాండ్ ఇమేజ్ పెరుగుతోంది

అమలు చేయకుండా మహిళలను మోసం చేస్తున్నారని, వాటికి సమాధానం చెప్పకుండా దాటవేసే ధోరణి సరికాదని విమర్శించారు.వెంటనే స్పందించిన పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్క బీజేపీఎల్పీ నేత వాదనలు ఆరోపణలకు కౌంటర్ ఇచ్చారు. పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్న బీజేపీ గత పది సంవత్సరాలుగా వికలాంగులు, వితంతుల పెన్షన్లు పెంచలేదని ఎదురుదాడికి దిగిన సీతక్క, కేంద్రం చేసిన నల్ల చట్టాలపై రాహుల్ గాంధీ పోరాటంతో వెనక్కి తీసుకున్నారని ఎద్దేవా చేశారు. 16 లక్షల కోట్ల బడా పారిశ్రామికవేత్తలకు రుణమాఫీ చేశారు కానీ, రైతు రుణమాఫీ చేయలేదని సీతక్క విమర్శలు గుప్పించారు. వడ్డీ లేని రుణాల మీద తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, కానీ తాము రూ.58 వేల కోట్ల బ్యాంకింగ్ రుణాలు ఇచ్చామని మంత్రి వివరించారు. కేంద్రం ఏ రకంగా మద్దతు ఇవ్వకున్నా ప్రజాసంక్షేమం కోసం నిధులు అధికంగా వెచ్చిస్తున్నామని వెల్లడించారు. కేంద్రంలో ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు ఉన్నారు రాష్ట్రం నుంచి నిధులు తెచ్చే బాధ్యత మీకు లేదా అని సూటిగా ప్రశ్నించారు.తాము ఉచిత విద్యుత్, సన్న వడ్లకు బోనస్, నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్లు కడుతున్నామని మంత్రి వివరించారు. బీజేపీ నేతల ఊకదంపుడు ఉపన్యాసాలతో ప్రజలకు పనిలేదన్నారు. రైతులకు ప్రతి నెల పెన్షన్? ఇస్తామని బీజేపీ ఇచ్చిన హామీ ఏమైందని ఆమె ప్రశ్నించారు. విదేశాల నుంచి నల్లధనం తెచ్చి అందరి ఖాతాల్లో రూ.15 లక్షలు వేస్తామని, లీటర్ పెట్రోల్ రూ.50కే ఇస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి రాగానే ధరలను ఇష్టారాజ్యంగా పెంచారని మండిపడ్డారు. తెలంగాణ నుంచి పన్నులు కావాలి కానీ తెలంగాణ ప్రజల ప్రయోజనాలు పట్టవా అంటూ ప్రశ్నలు సంధించారు. ప్రభుత్వ ఆర్థిక చేయూతతో నాలుగు లక్షల 70 వేల మంది మహిళలు వ్యాపారాలను ప్రారంభించారని వివరించారు. కోటి మంది మహిళలు కోటీశ్వరులను చేస్తామని సంకల్పంతో పనిచేస్తున్నామని పేర్కొన్నారు. అయినా కూడా ఎగతాళి చేయడం మీకే చెల్లిందని ఎద్దేవా చేశారు. బీజేపీ ఎమ్మెల్యేలకు మంత్రి వాకిటి శ్రీహరి కౌంటర్: అసెంబ్లీలో బీజేపీ ఎమ్మెల్యేలకు మంత్రి వాకిటి శ్రీహరి గట్టి కౌంటర్ ఇచ్చారు. ప్రపంచ దేశాలు మోకరిల్లి మహాత్మాగాంధీకి దండం పెడుతున్నాయని, అంతటి గొప్ప వ్యక్తి గాంధీజీని చంపిన గాడ్సేను పొగిడితే ఏట్లా? అని ప్రశ్నించారు. గాంధీజీని చంపిన గాడ్సే గొప్పవాడు ఎలా అవుతాడో బీజేపీ నేతలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఆర్ఎస్ఎస్‌ను నిషేధించన సర్ధార్ వల్లభాయి పటేల్ గురించి బీజేపీ నేతలు మాట్లాడటం విడ్డూరంగా ఉందంటూ విమర్శించారు.

# 'సాదాబైనామా'కు త్వరలోనే పరిష్కారం

ఈ మేరకు జీ.ఓ. 76 ను విడుదల చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో 9 లక్షలకు పైగా దరఖాస్తును పెండింగ్ లో ఉన్నాయని, వీటన్నింటికీ పరిష్కారం లభించబోతుందని తెలిపారు.నక్షా లేని 413 గ్రామాలకు గాను 5 గ్రామాల ల్లో ప్రయోగాత్మకంగా రీ సర్వే నిర్వహించామని, ఇందులో ప్రతీ సర్వే నెంబర్ కు ఆధార్ నెంబర్ మాదిరిగానే భూధార్ కేటాయించడం జరిగిందని అన్నారు. త్వరలో హైదరాబాద్ మినహా 32 జిల్లాల్లో ప్రతీ జిల్లలో 70 గ్రామాల్లో భూ సర్వే నిర్వహించాలని నిర్ణయించడం జరిగిందని తెలిపారు. దశల వారిగా భూ సర్వే నిర్వహించి భూధార్ ను ఇస్తామని, రాష్ట్రం లోని భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామని చేలిపారు. ధరణి పోర్టల్ లోని లోసగులను ఆసరాగా చేసుకొని కొంత మంది మీ-సేవ నిర్వాహకులతో కలిసి 3.99 కోట్ల రూపాయల ప్రభుత్వ సొమ్మును కాజేశారని, దీనిపై ఉన్నత స్థాయి కమిటీతో విచారణ జరిపించామని తెలిపారు. తప్పుచేసిన వారి నుంచి ఆ సొమ్మును రికవరీ చేస్తామని ప్రకటించారు.

# హైదరాబాద్ అభివృద్ధి కుంటుపడుతోంది

హైదరాబాద్(జనంసాక్షి):దాదాపు ఆరున్నర, 7 లక్షల మంది దివ్యాంగులకు కాంగ్రెస్ పార్టీ చాలా వాగ్దానాలు ఇచ్చింది. 100 రోజుల్లోనే 6 వేల పెన్షన్ అని చెప్పింది. రూ.6 వేల పెన్షన్ ఇంకా ఎందుకివ్వడం లేదని ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. కేటీఆర్ దివ్యాంగులతో కలిసి మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పిస్తామని హామీనిచ్చింది. బ్యాక్ లాగ్ పోస్టుల విషయంలో, చదువుల విషయంలో కానీ చాలా చాలా వాగ్దానాలు వారి అభయహస్తం మేనిఫెస్టోలో చాలా వివరంగా ఇచ్చారు. అవన్నీ కూడా మా సోదరుల దగ్గర చాలా వివరంగా వారి ఫోన్లలో, వారి మనసుల్లో ముద్రించుకొని పోయి ఉన్నయి. తెల్లారి లేస్తే శారీరకంగా అవస్థలు పడే దివ్యాంగులు కోరుతున్నది ప్రత్యేకంగా కొత్తగా ఏం లేదన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలి. కాంగ్రెస్ పార్టీగా ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని వారు ఇవాళ అసెంబ్లీలోకి రావాలని ప్రయత్నం చేశారు. నేనడిగాను అసెంబ్లీలో లోపలికి రానీయండి.. మా లెసిస్లేచర్ పార్టీ ఆఫీస్‌లో కలుద్దాం. వారు బయట రోడ్డు మీద కలవటం కరెక్టు కాదు. కానీ వీళ్లంతా వస్తే మాకేదో ఇబ్బంది అయితది. వాళ్లను వద్దు అని చెప్పి పాసులు కూడా ఇయ్యకుండా సతాయిస్తే వారిని నడిరోడ్డుమీద కలవాల్సిన దుస్థితి ఈ రాష్ట్రంలో నెలకొందని కేటీఆర్ మండిపడ్డారు. దివ్యాంగుల గురించి కళ్లబొల్లి కబుర్లు చెప్పి ఓట్లు పొంది గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీని మేం ఈ బ్జడెట్ సెషన్‌లో అడుగుతాం.. నిలదీస్తాం. రూ.6 వేల పెన్షన్ ఇంకా ఎందుకివ్వడం లేదు. పక్క రాష్ట్రంలో రూ.6 వేల పెన్సన్ ఇస్తున్నరు. మీరు గద్దెనెక్కిన తర్వాత మూడో బ్జడెట్ ఇది 60 శాతం సమయం అయిపోయిన తర్వాత కూడా ఎందుకు ఇంకా డబ్బులు కేటాయించడం లేదు. నిలదీస్తాం. దీంతోపాటు దివ్యాంగులకు గతంలో మేం డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇచ్చి ఆదుకునే ప్రయత్నం చేసినం. ప్రతీ దాంట్లో కోటా పెట్టి వారిని ఆదుకునే ప్రయత్నం చేశాం. భవిష్యత్‌లో ఇంకా ఎక్కువ చేస్తాం. కానీ ఈ ప్రభుత్వం దివ్యాంగ సోదరసోదరీమణులకు ఇచ్చిన హామీలు అమలు చేసేదాకా వదిలిపెట్టమని కేటీఆర్ హెచ్చరించారు. నేడు ఇందిరాపార్క్ దగ్గర వాళ్లు రిలే నిరాహార దీక్షకు పిలుపునిచ్చారు దానికి కూడా మా మద్దతు ఉంటుంది. పార్టీ నాయకులం కూడా హాజరవుతాం. తప్పకుండా దాన్ని కూడా విజయవంతం చేయాల్సిందిగా దివ్యాంగ సోదరులను విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

## మా వల్లే బ్రాండ్ ఇమేజ్ పెరుగుతోంది

**హైదరాబాద్(జనంసాక్షి):**అసెంబ్లీ సమావేశాల్లో ఇవాళ బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డికి మంత్రి సీతక్క మధ్య మాటల యుద్ధం సాగింది. బడ్జెట్ పై చర్చ సమయంలో ఆరు గ్యారంటీల అమలు, వికలాంగులు వితంతుల పెన్షన్ పెంపు విషయంలో మహేశ్వర్ రెడ్డి ప్రభుత్వంపై విరుచుకుపడుతూ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కేంద్రప్రభుత్వాన్ని మంత్రులు బద్నాం చేస్తున్నారని, రాష్ట్రానికి కేంద్రం ఎన్ని నిధులు ఇచ్చిందో దానిపై చర్చకు సిద్ధమంటూ సవాల్ చేశారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మహిళలను మోసం చేస్తున్నారని, వాటికి సమాధానం చెప్పకుండా దాటవేసే ధోరణి సరికాదని విమర్శించారు.వెంటనే స్పందించిన పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్క బీజేపీఎల్పీ నేత వాదనలు ఆరోపణలకు కౌంటర్ ఇచ్చారు. పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్న బీజేపీ గత పది సంవత్సరాలుగా వికలాంగులు, వితంతుల పెన్షన్లు పెంచలేదని ఎదురుదాడికి దిగిన సీతక్క, కేంద్రం చేసిన నల్ల చట్టాలపై రాహుల్ గాంధీ పోరాటంతో వెనక్కి తీసుకున్నారని ఎద్దేవా చేశారు. 16 లక్షల కోట్ల బడా పారిశ్రామికవేత్తలకు రుణమాఫీ చేశారు కానీ, రైతు రుణమాఫీ చేయలేదని సీతక్క విమర్శలు గుప్పించారు. వడ్డీ లేని రుణాల మీద తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, కానీ తాము రూ.58 వేల కోట్ల బ్యాంకింగ్ రుణాలు ఇచ్చామని మంత్రి వివరించారు. కేంద్రం ఏ రకంగా మద్దతు ఇవ్వకున్నా ప్రజాసంక్షేమం కోసం నిధులు అధికంగా వెచ్చిస్తున్నామని వెల్లడించారు. కేంద్రంలో ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు ఉన్నారు రాష్ట్రం నుంచి నిధులు తెచ్చే బాధ్యత మీకు లేదా అని సూటిగా ప్రశ్నించారు.తాము ఉచిత విద్యుత్, సన్న వడ్లకు బోనస్, నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్లు కడుతున్నామని మంత్రి వివరించారు. బీజేపీ నేతల ఊకదంపుడు ఉపన్యాసాలతో ప్రజలకు పనిలేదన్నారు. రైతులకు ప్రతి నెల పెన్షన్? ఇస్తామని బీజేపీ ఇచ్చిన హామీ ఏమైందని ఆమె ప్రశ్నించారు. విదేశాల నుంచి నల్లధనం తెచ్చి అందరి ఖాతాల్లో రూ.15 లక్షలు వేస్తామని, లీటర్ పెట్రోల్ రూ.50కే ఇస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి రాగానే ధరలను ఇష్టారాజ్యంగా పెంచారని మండిపడ్డారు. తెలంగాణ నుంచి పన్నులు కావాలి కానీ తెలంగాణ ప్రజల ప్రయోజనాలు పట్టవా అంటూ ప్రశ్నలు సంధించారు. ప్రభుత్వ ఆర్థిక చేయూతతో నాలుగు లక్షల 70 వేల మంది మహిళలు వ్యాపారాలను ప్రారంభించారని వివరించారు.

# మతం మారితే ఎస్సీ హక్కులు కోల్పోతారు

సిక్కులు మాత్రమే ఆ హక్కులు పొందుతారని పేర్కొంది. ఈ వ్యవహారంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు సమర్థించింది. ఏపీ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ చింతాడ ఆనంద్ అనే వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్‌పై అత్యున్నత న్యాయస్థానం విచారణ చేపట్టి.. మంగలశారం తుది ఉత్తర్వులు జారీ చేసింది. బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెంలో పాస్టర్ చింతాడ ఆనంద్ ఎటువంటి అనుమతులు లేకుండా చర్చి నిర్వహించడంపై అక్కల రామిరెడ్డితో పాటు స్థానికులు అభ్యంతరం తెలిపారు. వారిపై అట్రాసిటీ నిరోధక చట్టం కింద ఆనంద్ కేసు పెట్టారు. ఆ కేసును కొట్టివేయాలంటూ రామిరెడ్డి, స్థానికులు ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. చింతాడ ఆనంద్ పాస్టర్‌గా పనిచేస్తుండటంతో క్రైస్తవుడవుతారని.. రాజ్యాంగం ప్రకారం షెడ్యూలు కులాలకు సంబంధం ఉండదని రామిరెడ్డి తరపు న్యాయవాదులు వాదనలు వినిపించారు. పుట్టుకతో హిందువు అయినా.. క్రైస్తవం స్వీకరించడంతో ఆనంద్ షెడ్యూల్ కులానికి చెందరని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అట్రాసిటీ చట్టంలోని సెక్షన్లు ఆయనకు వర్తించవని, ఫిర్యాదు చట్ట వ్యతిరేకమని.. తమపై పెట్టిన కేసుకు విచారణార్హత లేదని వాదించారు. రామిరెడ్డి తరపు న్యాయవాదుల వాదనలను హైకోర్టు పరిగణనలోకి తీసుకుంది. క్రైస్తవ మతంలో కులవ్యవస్థ లేదని పేర్కొంది. హిందూ, సిక్కు, బౌద్ధ మతాలకు చెందిన వారికే ఎస్సీ హక్కులు పొందే అర్హత ఉంటుందని స్పష్టం చేసింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ ఆనంద్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పీకే మిశ్రా, జస్టిస్ అంజరియా ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ఏపీ హైకోర్టు తీర్పును సమర్థించింది. హిందూ, బౌద్ధ, సిక్కు మతాల్లోని వారు మాత్రమే ఎస్సీ హోదాకు అర్హులని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అలా కాకుండా మతం మారితే ఎస్సీ హోదా రద్దవుతుందని తేల్చి చెప్పింది. క్రైస్తవ మతంలోకి మారి పాస్టర్‌గా పని చేస్తున్న వ్యక్తి ఎస్సీ, ఎస్టీ చట్టం కింద రక్షణ పొందలేరని స్పష్టం చేసింది. పాస్టర్ ఆనంద్ దశాబ్దానికి పైగా క్రైస్తవంలో ఉన్నారని.. తిరిగి మారలేదని నిరూపణ అయిందని ధర్మాసనం పేర్కొంది.

## కౌన్సిలింగ్ పొడిగింపు అసాధ్యం

ఇప్పటికే ఏడు రౌండ్ల కౌన్సెలింగ్ నిర్వహించామని, ఇంతకంటే ఎక్కువ రౌండ్లు నిర్వహించడం సాధ్యం కాదని న్యాయస్థానం తేల్చిచెప్పింది. కౌన్సెలింగ్ ప్రక్రియను నిరంతరాయంగా కొనసాగిస్తే విద్యా క్యాలెండర్ దెబ్బతింటుందని, ఇది వైద్య విద్య నాణ్యతపై ప్రభావం చూపుతుందని ధర్మాసనం అభిప్రాయపడింది. ప్రతి సంవత్సరం కొన్ని సీట్లు మిగిలిపోవడం సహజమేనని, ముఖ్యంగా ప్రైవేట్ మెడికల్ కాలేజీల్లో అధిక ఫీజుల కారణంగా సీట్లు మిగిలిపోతాయని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. ఈ కేసులో ఎన్ఎంసీ తన నివేదికను సమర్పిస్తూ కౌన్సెలింగ్ పొడిగింపును తీవ్రంగా వ్యతిరేకించింది. మిగిలిపోయిన సీట్లలో అత్యధికం ప్రైవేట్ మెడికల్ కాలేజీలకు చెందినవేనని, ప్రభుత్వ సీట్లు దాదాపు భర్తీ అయ్యాయని వివరించింది. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పుల ప్రకారం, నిర్దేశించిన తేదీ దాటిన తర్వాత అడ్మిషన్లు చేపట్టడం నిబంధనలకు విరుద్ధమని స్పష్టం చేసింది. ఈ తీర్పుతో సీటు వస్తుందని ఆశపడిన వందలాది మంది విద్యార్థులు ఈ విద్యా సంవత్సరానికి అవకాశం కోల్పోయారు.

# తుదిశ్వాస విడిచిన హరీశ్ రాణా

### కారుణ్య మరణం కేసులో సుప్రీం అనుమతితో చికిత్స నిలిపివేసిన వైద్యులు

న్యూఢిల్లీ(జనంసాక్షి):ప్రమాదవశాత్తు గాయపడి 13 ఏళ్ల క్రితం కోమాలో వెళ్లిపోయిన హరీశ్ రాణా తుదిశ్వాస విడిచినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఇటీవల సుప్రీంకోర్టు కారుణ్య మరణాన్ని ప్రసాదించడంతో దిల్లీలోని ఎయిమ్స్ వైద్యులు అతడికి చికిత్స నిలిపివేశారు. దాంతో మంగళవారం రాణా మృతి చెందారని ఆ వర్గాలు పేర్కొన్నాయి దిల్లీ సమీప గాజియాబాద్‌కు చెందిన 32 ఏళ్ల హరీశ్ రాణా పంజాబ్ యూనివర్సిటీలో ఇంజినీరింగ్ చదువుతున్న సమయంలో 2013 ఆగస్టు 20న వసతి గృహ భవనం నాలుగో అంతస్తు నుంచి ప్రమాదవశాత్తు కింద పడిపోయాడు. తలకు తీవ్ర గాయమై కోమాలోకి వెళ్లిపోయాడు. ప్రముఖ ఆసుపత్రుల్లో చికిత్స అందించినా, అతని ఆరోగ్యంలో ఎలాంటి పురోగతి కనిపించలేదు. అప్పటినుంచి అతడు కోమాలోనే ఉండిపోయాడు. కుమారుడి చికిత్స కోసం ఆర్థికంగా, మానసికంగా చితికిపోయిన ఆ తల్లిదండ్రులు అతడి కారుణ్య మరణానికి అనుమతించాలంటూ అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.వైద్య నివేదికలు పరిశీలించిన అనంతరం రాణాకు చికిత్స నిలిపివేయొచ్చని రెండువారాల క్రితం న్యాయస్థానం తీర్పు ఇచ్చింది. సర్వోన్నత న్యాయస్థానం ఈ తరహా తీర్పు వెలువరించడం ఇదే మొట్టమొదటిసారి. ఈ తీర్పు అనంతరం మార్చి 14న రాణాను గాజియాబాద్‌లోని ఇంటి నుంచి దిల్లీలోని ఎయిమ్స్‌కు తరలించారు. అప్పటి నుంచి అందిస్తోన్న చికిత్సను దశలవారీగా తగ్గించారు. ఈ క్రమంలోనే అతడు తుదిశ్వాస విడిచాడు.

# ఇరాన్ ప్రతీకార దాడులతో భీతిల్లిన ట్రంప్

దీనిపై ఇజ్రాయెల్/అమెరికా నుంచి ఎలాంటి స్పందన రాలేదు. అయితే, ఇది ఇజ్రాయెల్ పనేనని ఇరాన్ ఆరోపిస్తోంది. ఇరాన్ విద్యుత్ వ్యవస్థలపై దాడులను ఐదు రోజుల పాటు వాయిదా వేస్తున్నట్లు ట్రంప్ ప్రకటన చేసినా.. ఈ దాడులు జరగడం గమనార్హం. ఈ పరిణామాలతో పశ్చిమాసియాలో పరిస్థితులు ఉద్రిక్తంగానే కన్పిస్తున్నాయి.

**ఆ నౌకలు హర్మూజ్ నుంచి వెళ్లొచ్చు..**

ఇదిలాఉండగా.. హర్మూజ్‌లో చమురు రవాణాపై ఇరాన్ డిఫెన్స్ కౌన్సిల్ కీలక ప్రకటన చేసింది. ఇరాన్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ.. తటస్థ దేశాల నౌకలు ఈ జలసంధి మీదుగా వెళ్లొచ్చని తెలిపింది. అయితే, ఇందుకు ముందస్తు అనుమతులు తప్పనిసరి అని పేర్కొంది. మరోవైపు, తమ విద్యుత్ ప్లాంట్లు, ఇంధన మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుంటే మాత్రం ప్రతిస్పందన తీవ్రంగా ఉంటుందని కౌన్సిల్ పునరుద్ఘాటించింది.కాగా.. తాజా దాడులపై అమెరికా అధికారి ఒకరు స్పందించారు. కేవలం ఇరాన్ ఇంధన మౌలిక సదుపాయాలపై దాడులను మాత్రమే వాయిదా వేసినట్లు తెలిపారు. టెహ్రాన్‌లోని ఇతర ప్రాంతాలపై అమెరికా దాడులు కొనసాగుతాయని పేర్కొన్నట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి.

## కింకర్తవ్యం!

గోర్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. ఈ ఏడాదిలో ప్రధాని మోదీతో ట్రంప్ టెలిఫోన్ సంభాషణ జరపడం ఇది రెండోసారి.అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో ఫోన్‌లో సంభాషించినట్లు ప్రధాని మోదీ వెల్లడించారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. పశ్చిమాసియాలో పరిస్థితులపై తమ మధ్య ఉపయోగకరమైన రీతిలో చర్చ సాగిందన్నారు. వీలైనంత త్వరగా ఉద్రిక్తతలను తగ్గించి, శాంతిని పునరుద్ధరించేందుకు భారత్ మద్దతు ఉంటుందని స్పష్టం చేసినట్లు పేర్కొన్నారు. హర్మూజ్ జలసంధిని తెరిచి ఉంచడం, రక్షణ కల్పించడం, అందరికీ అందుబాటులో ఉండేలా చూడటం యావత్ ప్రపంచానికి అత్యవసరమని పేర్కొన్నారు. శాంతి, సుస్థిరత కోసం చేసే ప్రయత్నాలకు భారత్ సహకారం ఉంటుందని తెలిపారు. ఇరాన్‌లో విద్యుత్కేంద్రాలు, ఇంధన మౌలికసదుపాయాలపై ఐదు రోజుల పాటు దాడులు నిలిపివేస్తున్నట్లు ట్రంప్ సోమవారం ప్రకటించిన మరుసటిరోజే నేరుగా ప్రధాని మోదీకి ఫోన్ చేసి మాట్లాడటం ప్రాధాన్యం సంతరించుకుంది. పశ్చిమాసియాలో పరిణామాలు, ట్రంప్ తీసుకున్న నిర్ణయాలు, యుద్ధం నేపథ్యంలో ప్రపంచ వ్యాప్తంగా చోటుచేసుకుంటున్న పరిణామాలపై ఇరువురు నేతల మధ్య చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. భారత్‌ది ఎప్పుడూ శాంతి మార్గమేనని, యుద్ధమనేది మానవాళి ప్రయోజనాలకు ఏమాత్రం శ్రేయం కాదని ప్రధాని మోదీ ఇప్పటికే స్పష్టం చేశారు. ఇరు దేశాలు చర్చల ద్వారానే తమ మధ్య విభేదాలను పరిష్కరించుకోవాలని, ఆ దిశగానే ముందుకెళ్లాలని పార్లమెంటులో నిన్న మోదీ మాట్లాడిన నేపథ్యంలో ట్రంప్ ఫోన్ చేసి మాట్లాడటం ప్రాధాన్యత సంతరించుకుంది.

# పార్టీ వీడొద్దు

జగిత్యాల(జనంసాక్షి):తన పదేళ్ల ఒంటరి పోరును పార్టీ అధిష్ఠానం చిన్నచూపు చూసిందని మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తనకు పీసీసీ చీఫ్ పదవి రాకున్నా.. పార్టీ అధికారంలోకి వచ్చినందుకు సంతోషపడ్డానన్నారు. మంగళవారం జగిత్యాలలోని తన నివాసానికి పార్టీ అధిష్ఠానం పంపిన దూతలతో సమావేశమయ్యారు. ఈ సమావేశం అనంతరం జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. రాజకీయాల్లో తనది పూలబాట కాదని.. ముళ్ల బాట అని స్పష్టం చేశారు. పీసీసీ చీఫ్ కాబట్టి రేవంత్ రెడ్డికి ముఖ్యమంత్రి, సీఎల్పీ లీడర్ కాబట్టి భట్టి విక్రమార్కకు డిప్యూటీ సీఎం పదవి ఇచ్చారన్నారు. కానీ తాను శాసన మండలిలో నేతను అని ఈ సందర్భంగా జీవన్ రెడ్డి గుర్తు చేశారు. మరి తనకెందుకు అన్యాయం చేశారంటూ కాంగ్రెస్ అధిష్ఠానం పెద్దలను ఈ సందర్భంగా జీవన్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు. పార్టీ ఫిరాయింపుల్లో మనకు బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఆదర్శం కాదు కదా? అంటూ కాంగ్రెస్ నేతలకు ఆయన చరకలంటించారు. పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆలోచనలు ఏమిటి? మనం చేస్తున్నదేమిటంటూ రాష్ట్రంలోని పార్టీ నేతలను ఈ సందర్భంగా ఆయన సూటిగా నిలదీశారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కె.సి.వేణుగోపాల్ వంటి నేతలు ఇచ్చిన హామీ అమలు కాకపోతే పార్టీ ఎందుకంటూ జీవన్ రెడ్డి ఈ సందర్భంగా కొంత అసహనం వ్యక్తం చేశారు. అధిష్ఠానం తనను బుజ్జగించలేదని చెప్పారు. తాను పార్టీ వీడి వెళ్తున్నానని తెలిసి.. అలా వచ్చి వెళ్లారంటూ కాంగ్రెస్ ప్రతినిధుల రాకపై జీవన్ రెడ్డి స్పందించారు.కాంగ్రెస్ పార్టీని వీడొద్దని మాజీ మంత్రి జీవన్‌రెడ్డిని కోరామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. జగిత్యాలలో జీవన్‌రెడ్డితో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సాకేవత్‌తో కలిసి ఆయన సమావేశమయ్యారు. సుదీర్ఘమైన రాజకీయ చరిత్ర, 43 ఏళ్ల అనుభవం ఉన్న నాయకుడు జీవన్‌రెడ్డి. ఆయన మాకు తండ్రిలాంటివారు. రాజకీయాల్లో ఆయన సీనియర్ నేత. జీవన్‌రెడ్డిని కొన్ని ఇబ్బందులకు గురయ్యారు. కాంగ్రెస్ పార్టీ ఆయన్ను వదలుకోదలచుకోలేదు. పార్టీ వీడే అంశంలో పునరాలోచన చేయాలని కోరాం అని మహేశ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. జగిత్యాలలో జీవన్ రెడ్డితో పీసీసీ అధ్యక్షులు మహేష్ భేటీ ముగిసింది. పార్టీలో కొనసాగండి, పార్టీని వీడకండి. భవిష్యత్తుపై చర్చిద్దామని పీసీసీ చర్చలు జరిపారు. ఏఐసీసీ నాయకులు సైతం పార్టీలోనే కొనసాగాలని జీవన్ రెడ్డిని కోరారు. భేటీ అనంతరం మహేష్‌గౌడ్ మాట్లాడారు. 'జీవన్ రెడ్డి మా తండ్రి సమానులు. 43 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ చరిత్ర ఆయనది. రాష్ట్రంలో అంతకన్నా సీనియర్ నాయకులు లేరు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కొంత ఇబ్బంది పడ్డారు. ఈ వయసులోనూ ఇబ్బంది పడ్డారు. కొన్ని సార్లు రాజకీయంలో అనుకోని నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తుంది. జీవన్‌రెడ్డి ఇబ్బందుల్లో ఉన్నారు కాబట్టి నా సూచనల మేరకు మంత్రి శ్రీధర్ బాబు వచ్చారు. నేను కూడా ఈ రోజుల కలిశాను. కాంగ్రెస్‌తో అనుబంధాన్ని తెంచొద్దని, మమ్మల్ని వీడొద్దని వారికి విన్నవించడం జరిగింది. కార్యకర్తల ఒత్తిడి తదితర కారణాల వల్ల వారు ఈ నిర్ణయం తీసుకుంది. వారు పార్టీలోనే ఉండాలని ఏఐసీసీ పట్టుబడుతోంది. నాకు జీవన్‌రెడ్డితో 1986 నుంచి పరిచయం. అప్పటి నుంచి మాకు రాజకీయంగా సలహాలు ఇచ్చారని తెలిపారు. జీవన్ రెడ్డి రాజీనామా చేయరు అనే ఆశతో ఇక్కడి నుంచి వెళ్తున్నామని మహేష్‌కుమార్ గౌడ్ చెప్పారు.అయితే వారు ఎలాంటి హామీ ఇవ్వలేక పోయారు. దీంతో ఆయనకు సూచనలు చేసి వెనుదిరిగారు. పార్టీ మారదామా లేదా అన్నది కూడా తన చేతిలో లేదని ఈ సందర్భంగా జీవన్ రెడ్డి వ్యాఖయానించారు.

# ఢిల్లీ అసెంబ్లీ స్పకర్‌కు బెదిరింపు మెయిల్

- మోడీ,అమిత్ షా,జైశంకర్‌లను కూడా లేపేస్తామని హెచ్చరిక
- ఢిల్లీ మెట్రో, అసెంబ్లీ లకు బాంబు బెదరింపులు

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**దేశంలోని ప్రముఖులను హతమారుస్తామంటూ ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్ విజేందర్ గుప్తాకు ఒక బెదిరింపు ఈ మెయిల్ వచ్చింది. దీంతో ఈ అంశంపై భద్రతా సిబ్బంది, అధికారులు దృష్టిసారించి తగిన చర్యలు చేపట్టారు. మంగళవారం తనకు బెదిరింపు మెయిల్ వచ్చిందని స్పీకర్ విజేందర్ గుప్తా అధికారులకు తెలిపారు. దేశంలోని ప్రముఖులను హతమారుస్తామని పేర్కొంటూ ఆ మెయిల్ వచ్చింది. అందులో ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్.జై శంకర్, ఢిల్లీ సీఎం రేఖా గుప్తా, ఢిల్లీ మంత్రి మంజిందర్ సింగ్ సిర్సా, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ తరంజిత్ సింగ్ సందు వంటి ప్రముఖుల పేర్లు ఉన్నాయి. అలాగే ఢిల్లీ అసెంబ్లీ, విధాన సభ మెట్రో స్టేషన్‌లకు కూడా బాంబు బెదిరింపు వచ్చింది. దీనిపై సమాచారం అందుకున్న భద్రతా సిబ్బంది, అధికారులు వెంటనే అసెంబ్లీ, విధాన సభ మెట్రో స్టేషన్లలో బాంబ్ స్క్వాడ్‌తో, డిస్పోజబుల్ టీమ్స్‌తో తనిఖీలు చేపట్టారు. అసెంబ్లీ ప్రాంగణం, మెట్రో స్టేషన్ పరిసరాల్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. ఈ ప్రాంతం మొత్తం హై అలర్ట్ కొనసాగిస్తున్నారు. అయితే, ఇలాంటి బెదిరింపులు రావడం సహజమే అని, అలాగని వాటిని తేలిగ్గా తీసుకోలేమని, అందుకే భద్రతను కట్టుదిట్టం చేశామని ఢిల్లీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ మోహన్ సింగ్ బిష్ట్ అన్నారు. ఈ బెదిరింపులపై తామేమీ భయపడటం లేదని, అసెంబ్లీ సమావేశాలు యథావిధిగా కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు.

# 28 ఏళ్లుగా పెరగని పెన్షన్



దేశం నిత్య నూతనముగా వెలుగొంది విశ్వవ్యాప్తంగా మొదటి స్థానములో నిలబడుటకు మేడిన్ ఇండియాగా రూపాంతరం చెందుటకు ఇంధనం విద్యుత్ శక్తి నిరంతరాయముగా అవసరం. ఈ రెండు కూడా భూ పొరలలో ఉన్న బొగ్గు నిక్షేపాలతో ఉద్భవిస్తాయి ఈ బొగ్గును భూగర్భం నుండి విషవాయువుల మధ్య ప్రకృతి విరుద్ధముగా అణవణువునా ప్రమాదంతో సహవాసం చేస్తూ బొగ్గు గని ఉద్యోగులు వెలికి తీస్తారు. ఉద్యోగంలో ఉన్నప్పుడు పనికి తగిన వేతనం పొందుతూ మృత్యువుతో పోరాటం జరుపుతూ అనారోగ్యం తో సహవాసం చేస్తూ ఉద్యోగ విరమణ చేస్తారు. రిటైర్మెంట్ రోజున ఆనాటి జీతభత్యాల పై 25 శాతం కోల్ మైన్స్ పెన్షన్ 1998 పథకంతో జీవితాంతం పెరుగుదలలేని పెన్షన్ చెల్లిస్తున్నారు విచిత్రం ఏమిటంటే దేశంలోనే కాదు విశ్వమంతా అనేక రంగాలలో సమూలమైన మార్పులు చేర్పులు చేస్తున్నారు అన్ని రంగాలలో లోని ఉద్యోగులకు కాలానుగుణంగా జీతభత్యాలు సవరిస్తూనే ఉంటారు కానీ బొగ్గు ఉద్యోగుల పెన్షన్ పథకాన్ని 28 సంవత్సరాల లో ఒక్కసారి కూడా విశ్లేషణ చేసి సవరణ చేయలేదు దేశం అభివృద్ధి పథంలో పయనించుటకు చెమట రక్త మాంసాలను ధారపోసిన రిటైర్డ్ బొగ్గు ఉద్యోగుల పట్ల కరుణ దయ చూపడం లేదు ఫలితంగా చాలీచాలని పెన్షన్ తో జీవిత చరమాంకంలో అనేక అష్ట కష్టాలను ఎదుర్కొంటున్నాం దీనికి తోడు వైద్య సౌకర్యాలు కూడా ఎండమావుల వంటివే.

కాలానుగుణంగా అనుక్షణం పెరుగుతున్న ధరలతో పాటు పెన్షన్ పెంచాలని కనిపించిన నాయకులకు అనేకసార్లు మొర పెట్టుకుంటూనే ఉన్నాము సాక్షాత్తు బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి బొగ్గు కార్యదర్శి కోల్ ఇండియా చైర్మన్ సింగరేణి చైర్మన్ ను కలిసిన ఫలితం శూన్యం రాష్ట్రపతి ప్రధానమంత్రి ఇతర మంత్రులకు విన్నపాలు చేసిన గోడకు కొట్టిన సున్నం లాగానే ఉంటున్నది మా సమస్య ఎవరికీ చెప్పుకోవాలో అర్థం కావడం లేదు ఢిల్లీ వారణాసి కోల్ కతా ఇతర ప్రాంతాలలో ధర్నాలు నిర్వహించిన చెవిటివాని ముందు శంఖం ఊదినట్లే ఉంటున్నది అనేక వార్త పత్రికల ద్వారా ప్రభుత్వానికి ప్రజలకు మా పెన్షన్ విషయం నిరంతరం తెలియపరుస్తున్నాము.

పెన్షన్ పెంపొంది శేష జీవితం ఆరోగ్యం సుఖమంతముగా ఉండాలని కలలు కంటున్నవారికి కలలుగానే మిగిలిపోతున్నవి అవుతున్నది ఈ పలాలు పొందకుండానే చాలామంది కనుమరుగవుతున్నారు మా దీనావస్థ చూసి పెన్షన్ వెంటనే పెంచుటకు తగిన చర్యలు చేపట్టాలని ప్రధాని నరేంద్ర మోడీని ముక్కులిత హస్తాలతో వేడుకొనుచున్నాము బొగ్గు ఉద్యోగుల పెన్షన్ సమస్య గురించి పెద్దపల్లి గౌరవ పార్లమెంట్ సభ్యులు వంశీకృష్ణ నిరంతరం లోకసభలో మరియు ఇతర వేదికలపై ప్రస్తావిస్తూ ప్రభుత్వ దృష్టికి తీసుకొని పోతున్నారు వారికి సర్వదా కృతజ్ఞతలు తెలుపుతున్నాను.

**దండంరాజు రాంచందర్ రావు**
**అధ్యక్షుడు సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ కాప్ర**
**హైదరాబాదు**
**9849592958**

# విస్తరిస్తున్న యుద్ధం, మారుతున్న సమీకరణాలు

***ఫిబ్రవరి 28న అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్త దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మరణించిన నాటి నుంచి పశ్చిమాసియా అగ్నిపర్వతంగా మారింది. నాలుగో వారంలోకి అడుగుపెట్టిన ఈ సంఘర్షణ ఇప్పుడు హిందూ మహాసముద్రం వరకు విస్తరించి, ప్రపంచ శక్తి భద్రత, వాణిజ్య మార్గాలు, అంతర్జాతీయ దౌత్యం అన్నింటినీ కలచివేస్తోంది. ప్రారంభంలో ఇరాన్ మాత్రమే లక్ష్యంగా భావించిన ఈ యుద్ధం ఇప్పుడు ప్రాంతీయ దేశాలను, ప్రపంచ ఆర్థిక వ్యవస్థను కూడా తీవ్రంగా ప్రభావితం చేస్తున్న దుస్థితికి చేరుకుంది.***

**డియాగో గార్సియాపై క్షిపణి ప్రయోగం - కొత్త దశ**

గత వారం ఇరాన్ ప్రయోగించిన రెండు బాలిస్టిక్ క్షిపణులు హిందూ మహాసముద్రంలోని డియాగో గార్సియా సైనిక స్థావరాన్ని లక్ష్యంగా చేసుకోవడం ఈ సంఘర్షణలో నాటకీయ మలుపు. ఇరాన్ సరిహద్దు నుంచి సుమారు 4,000 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ స్థావరం అమెరికా-బ్రిటన్లకు సంయుక్తంగా ఉన్న అత్యంత వ్యూహాత్మక కేంద్రం. ఒక క్షిపణి మార్గమధ్యలో విఫలం కాగా, రెండోదాన్ని అమెరికా యుద్ధనౌక ఎస్ఎమ్-3 ఇంటర్సెప్టర్ తో కూల్చివేసినట్లు బ్రిటన్ రక్షణ మంత్రి జాన్ హీలీ ధృవీకరించారు.

ఈ దాడి యొక్క ప్రాధాన్యత ఏమిటంటే, ఇరాన్ తన క్షిపణి పరిధి గురించి ఇప్పటివరకు ప్రపంచానికి తెలిసిన అవగాహనను పూర్తిగా మార్చివేసింది. ఇరాన్ ఇంతకుముందు తన క్షిపణుల పరిధిని 2,000 కిలోమీటర్లకే పరిమితం చేసుకున్నట్లు ప్రకటించుకుంది. అయితే ఈ ప్రయోగం ద్వారా 4,000 కిలోమీటర్ల దూరంలో ఉన్న లక్ష్యాలను ఛేధించగల సామర్థ్యం ఇరాన్ కు ఉందని స్పష్టమైంది. ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ ఈ ప్రయోగాన్ని "రెండు-దశల బాలిస్టిక్ క్షిపణి"గా అభివర్ణించారు.

ఇరాన్ అంతరిక్ష కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి చేసిన 'ఖయిమ్-100' రాకెట్ నుంచి ఈ సాంకేతికతను స్వీకరించి ఉండవచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇది నిజమైతే, ఇరాన్ తన అంతరిక్ష ప్రయోగాలను సైనిక సామర్థ్యంగా మార్చుకోగలదని, అది పశ్చిమ యూరోపియన్ దేశాలకు కూడా ముప్పుగా మారే అవకాశం ఉందని భావించాలి. బెర్లిన్, రోమ్, వియన్నా, లండన్ వంటి నగరాలు ఇప్పుడు ఇరాన్ క్షిపణుల పరిధిలోకి వచ్చాయన్నది ఈ ప్రయోగం ద్వారా వెల్లడైన అతిపెద్ద వాస్తవం.

**డియాగో గార్సియాపై దాడి విషయంలో ఎవరి మాట నిజం?**

ఈ దాడికి సంబంధించి అత్యంత ఆసక్తికరమైన అంశం ఏమిటంటే, ఇరాన్ దీనిని ఖండించడం. ఇరాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి ఎస్మాయిల్ బఘాయ్ ఈ ఆరోపణలను "తప్పుడు సమాచారం"గా కొట్టిపారేశారు. నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టే కూడా ఈ ఆరోపణలను ధృవీకరించలేదని, ఇజ్రాయెల్ ప్రచారంలో భాగంగా ఇది ఉండవచ్చని ఆయన సూచించారు.

అయితే బ్రిటన్ రక్షణ మంత్రి జాన్ హీలీ మాత్రం ఈ దాడి జరిగిందని, ఒక క్షిపణి విఫలమైందని, రెండోదాన్ని కూల్చివేశామని స్పష్టంగా ప్రకటించారు. అమెరికా పెంటగాన్ నుంచి అధికారిక ప్రకటన ఇంకా రాలేదు. ఈ విరుద్ధ ప్రకటనలు ఈ ఘటన చుట్టూ ఉన్న అనిశ్చితిని మరింత పెంచుతున్నాయి.

ఈ దాడికి ముందు బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ అమెరికా బాంబర్లు డియాగో గార్సియా నుంచి ఇరాన్ పై దాడులు చేయడానికి అనుమతించారు. ఈ నేపథ్యంలోనే ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ బ్రిటన్ చర్యలు తమపై దురాక్రమణకు సమానమని, తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఈ హెచ్చరికకు కొద్ది గంటల వ్యవధిలోనే ఈ దాడి జరగడం గమనార్హం.

**ఖార్గ్ ద్వీపం - చమురు యుద్ధం కేంద్రం:**

యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ఇరాన్ చమురు ఎగుమతులకు కేంద్రమైన ఖార్గ్ ద్వీపం అమెరికా దాడుల లక్ష్యంగా మారింది. మార్చి 14న అమెరికా ఈ ద్వీపంలోని 90కి పైగా సైనిక స్థాపనలపై దాడులు చేసింది. అయితే చమురు మౌలిక సదుపాయాలను ఇంకా లక్ష్యంగా చేసుకోలేదు. ఖార్గ్ ద్వీపం ఇరాన్ చమురు ఎగుమతుల్లో 90 శాతానికి పైగా నిర్వహిస్తుంది. ఇక్కడ సుమారు 3 కోట్ల బ్యారెళ్ల నిల్వ సామర్థ్యం ఉంది. ప్రస్తుతం ఇరాన్ రోజుకు 15-16 లక్షల బ్యారెళ్ల చమురు ఎగుమతి చేస్తోంది. ఈ ఎగుమతుల్లో ఎక్కువ భాగం చైనాకు వెళ్తోంది. ఈ ద్వీపంలోని మౌలిక సదుపాయాలు దెబ్బతిస్తే, ప్రపంచ చమురు మార్కెట్లో రోజుకు 20 లక్షల బ్యారెళ్ల వరకు సరఫరా తగ్గే ప్రమాదం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. అమెరికా ఈ ద్వీపాన్ని స్వాధీనం చేసుకునే ఆలోచన కూడా చేస్తోందని వార్తలు వస్తున్నాయి.



**నాలుగు వారాలు దాటినా యుద్ధం తీవ్రత తగ్గడం లేదు. ఇరాన్ తన సుదూర క్షిపణి సామర్థ్యాన్ని ప్రదర్శించడం, ఖార్గ్ ద్వీపంపై అమెరికా దృష్టి పెట్టడం, గల్ఫ్ దేశాలు యుద్ధాన్ని కొనసాగించాలని కోరడం ఇవన్నీ ఈ సంఘర్షణ ఇంకా చాలా కాలం కొనసాగే అవకాశాన్ని సూచిస్తున్నాయి.**

ఇందుకోసం వేలాది మెరైన్లను ఈ ప్రాంతానికి తరలిస్తున్నట్లు సమాచారం. అయితే ఇరాన్ ప్రతిగా పర్షియన్ గల్ఫ్ లో దిదులు చేస్తామని హెచ్చరించింది, ఇది అమెరికా దాడిని క్లిష్టతరం చేయడంతోపాటు అంతర్జాతీయ షిప్పింగ్ కు తీవ్ర ముప్పుగా మారుతుంది.

**హోర్ముజ్ జలసంధి : ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు మూలం**

ప్రపంచ చమురు సరఫరాలో 20 శాతం రవాణా అయ్యే హోర్ముజ్ జలసంధి ఇప్పుడు యుద్ధం యొక్క కేంద్ర బిందువుగా మారింది. యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ఇరాన్ ఈ జలసంధి గుండా అమెరికా, ఇజ్రాయెల్ మిత్రదేశాల నౌకల రాకపోకలను అడ్డుకుంటోంది. అయితే భారత్, చైనా వంటి దేశాల నౌకలకు మాత్రం అనుమతిస్తోంది. ఈ నేపథ్యంలో ముడి చమురు ధరలు బ్యారెల్ కు 100 డాలర్లు దాటాయి. బ్రెంట్ క్రూడ్ ధర మార్చి 19న 108.65 డాలర్లకు చేరుకుంది. అయితే ట్రంప్ ఇరాన్ తో చర్చలు జరుపుతున్నట్లు ప్రకటించిన వెంటనే ధరలు కొద్దిగా తగ్గాయి, కానీ ఇరాన్ దానిని తిరస్కరించడంతో మళ్లీ పెరిగాయి. ఈ జలసంధిని ఇరాన్ పూర్తిగా మూసివేస్తే ప్రపంచ ఆర్థిక వ్యవస్థ తీవ్ర సంక్షోభంలో పడుతుంది. అందుకే అమెరికా ఇప్పటికీ ఇరాన్ చమురు ఎగుమతులను పూర్తిగా నిలిపివేయడం లేదు. యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ఇరాన్ 2.4 కోట్ల బ్యారెళ్ల చమురును ఎగుమతి చేసుకుంది, దీని ద్వారా రోజుకు 14 కోట్ల డాలర్ల ఆదాయాన్ని సంపాదిస్తోంది.

**ప్రాంతీయ దేశాల వైఖరి.. భారత్‌కు సవాళ్లు**

ఈ సంఘర్షణలో యూఏఈ, సౌదీ అరేబియా, ఖతార్, బహ్రెయిన్ వంటి గల్ఫ్ దేశాలు అమెరికా వైపు నిలిచాయి. ఇరాన్ నుంచి తమకు ముప్పు పూర్తిగా తొలగించుకోవాలని, అందుకోసం యుద్ధం కొనసాగించాలని ఈ దేశాలు అమెరికాను కోరుతున్నాయి. ఇరాన్ సైనిక సామర్థ్యం పూర్తిగా నశించిన తర్వాతే కాల్పుల విరమణకు సిద్ధపడాలని వారి వాదన. భారత్ మాత్రం సమతూలిత వైఖరి అవలంబిస్తోంది. ప్రధాని నరేంద్ర మోదీ ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్తో మాట్లాడి, ప్రాంతీయ స్థిరత్వం కోసం తమ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీతో చర్చలు జరిపి, ప్రాంతీయ స్థిరత్వం, సముద్ర మార్గాల భద్రతపై దృష్టి పెట్టారు. భారత్ కు ఇది అత్యంత సున్నితమైన సమయం. ఒకవైపు అమెరికాతో వ్యూహాత్మక భాగస్వామ్యం, మరోవైపు ఇరాన్తో సాంప్రదాయ సంబంధాలు. హోర్ముజ్ జలసంధి గుండా భారత వాణిజ్యం, శక్తి భద్రత కూడా ముడిపడి ఉన్నాయి. ఈ నేపథ్యంలో భారత్ దౌత్యపరంగా సమతుల్యతను కాపాడుకుంటూ, స్వదేశీ ప్రయోజనాలను కాపాడుకోవడం ఎంతో కీలకం.

**ఇంతకు ట్రంప్ దౌత్యం చర్చలా? ప్రచారమా?**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల ఇరాన్ తో చర్చలు జరుగుతున్నాయని, యుద్ధాన్ని ముగించేందుకు దాదాపు అన్ని అంశాలపై ఒప్పందం దగ్గరకు వచ్చామని ప్రకటించడం సంచలనంగా మారింది. ఇరాన్ శక్తి కేంద్రాలపై దాడి చేస్తామన్న తమ హెచ్చరికను ఐదు రోజుల పాటు వాయిదా వేస్తున్నట్లు కూడా ఆయన తెలిపారు. అయితే ఇరాన్ ఈ ప్రకటనలను పూర్తిగా తిరస్కరించింది. ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మొహమ్మద్ బఘేర్ ఘాలిబాఫ్ ఎటువంటి చర్చలు జరగలేదని, ఇవన్నీ ఆర్థిక మార్కెట్లను మార్చడానికి చేసే తప్పుడు ప్రచారమని ఖండించారు. రివల్యూషనరీ గార్డ్స్ కూడా ట్రంప్ వ్యాఖ్యలను "మానసిక యుద్ధం"గా అభివర్ణించాయి. ఈ విరుద్ధ ప్రకటనలు ఇరాన్-అమెరికా సంబంధాల్లో ఉన్న అపనమ్మకాన్ని మరోసారి హైలైట్ చేశాయి. గతంలో కూడా ఇరాన్ అణు కేంద్రాలపై దాడి జరగడానికి ముందు చర్చలు జరుగుతున్నాయన్న ప్రచారం జరిగింది, అది ఇప్పుడు మళ్లీ పునరావృతమవుతోంది. ఇరాన్ ఈసారి అప్రమత్తంగా స్పందిస్తోంది.

**భవిష్యత్తులో ఏమి జరగనుందో?**

పశ్చిమాసియాలో ఈ సంఘర్షణ ఇంకా ఎంతకాలం కొనసాగుతుందనేది ఎవరికీ తెలియదు. నాలుగు వారాలు దాటినా యుద్ధం తీవ్రత తగ్గడం లేదు. ఇరాన్ తన సుదూర క్షిపణి సామర్థ్యాన్ని ప్రదర్శించడం, ఖార్గ్ ద్వీపంపై అమెరికా దృష్టి పెట్టడం, గల్ఫ్ దేశాలు యుద్ధాన్ని కొనసాగించాలని కోరడం ఇవన్నీ ఈ సంఘర్షణ ఇంకా చాలా కాలం కొనసాగే అవకాశాన్ని సూచిస్తున్నాయి. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఇప్పటికే చమురు ధరల పెరుగుదలను ఎదుర్కొంటోంది. హోర్ముజ్ జలసంధి పూర్తిగా మూసుకుపోతే, ప్రపంచ సరఫరా గొలుసులు తీవ్రంగా దెబ్బతింటాయి. భారత్ వంటి దిగుమతి ఆధారిత దేశాలకు ఇది పెద్ద సవాలుగా మారుతుంది. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ సమాజం ఎలాంటి మధ్యవర్తిత్వం చేపడుతుందనేది కీలకం. ఇప్పటివరకు పాకిస్థాన్, ఒమన్, ఈజిప్ట్ వంటి దేశాలు మధ్యవర్తిత్వ ప్రయత్నాలు చేస్తున్నాయి. అయితే ఇరాన్-అమెరికా మధ్య ఉన్న అపనమ్మకం ఏ ఒప్పందాన్నైనా అతిక్లిష్టంగా మారుస్తోంది.

పశ్చిమాసియా యుద్ధం ఇప్పుడు కేవలం ఒక ప్రాంతీయ సంఘర్షణగా మాత్రమే కాకుండా, ప్రపంచ శక్తి భద్రత, సముద్ర మార్గాల నియంత్రణ, అంతర్జాతీయ దౌత్యం అన్నింటినీ కలిపే పెద్ద సమస్యగా మారుతోంది. ఇకపై ఇది ఎలా పరిణమిస్తుందనేది రాబోయే రోజుల్లో తేలాల్సి ఉంది.



**డాక్టర్. కోలాహలం రామ్ కిశోర్**
**9849328496**

# గ్రామీణ వ్యవసాయ ఆర్థిక పురోభివృద్ధి - సామాజిక పురోభివృద్ధి

**భారతదేశం వంటి వ్యవసాయ ఆధారిత దేశంలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయం కేవలం ఒక వృత్తి కాదు; అది జీవన విధానం, ఉపాధి ఆధారం, ఆహార భద్రతకు మూలం, స్థానిక మార్కెట్ చలనం వెనుక ఉన్న ప్రాథమిక శక్తి. గ్రామీణ సమాజంలో రైతు, కౌలు దారుడు, వ్యవసాయ కూలి, పశుపోషకుడు, చిన్న వ్యాపారి, గ్రామీణ మహిళా శ్రామికురాలు ఇవన్నీ ఒకే ఆర్థిక వలయంలో భాగస్వాములు. అందువల్ల వ్యవసాయం అభివృద్ధి చెందితే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడుతుంది; గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడితే సమాజంలో ఆదాయ ప్రసరణ పెరుగుతుంది; ఆదాయ ప్రసరణ పెరిగితే విద్య, ఆరోగ్యం, ఉపాధి, వినియోగం, పొదుపు, పెట్టుబడి రంగాల్లో సానుకూల మార్పులు చోటుచేసుకుంటాయి. ఈ నేపథ్యంతో గ్రామీణ వ్యవసాయ ఆర్థిక పురోభివృద్ధి అనేది కేవలం పంట ఉత్పత్తి పెరుగుదలతో కొలిచే అంశం కాదు; ఇది ఉత్పాదకత, మార్కెటింగ్, మౌలిక సదుపాయాలు, సాగునీరు, రుణాల లభ్యత, సాంకేతిక పరిజ్ఞానం, పర్యావరణ స్థిరత్వం, సామాజిక సమానత్వం, మహిళల భాగస్వామ్యం, గ్రామీణ పారిశ్రామికీకరణ వంటి అనేక పరిమాణాల సమ్మిళిత ఫలితం.**

గ్రామీణ వ్యవసాయ ఆర్థిక వ్యవస్థ యొక్క ప్రాథమిక నిర్మాణాన్ని పరిశీలిస్తే భూమి, నీరు, విత్తనం, శ్రమ, మూలధనం, జ్ఞానం అనే 6 మూలాధారాల చుట్టూ అది తిరుగుతూ ఉంటుంది. భూమి రైతుకి ప్రధాన ఉత్పత్తి సాధనం. కానీ భారత గ్రామీణ వాస్తవికతలో భూస్వామ్యం సమానంగా విభజించబడలేదు. చాలా మంది రైతులు చిన్న, సూక్ష్మ భూధారులే. 1 ఎకరం నుండి 5 ఎకరాల మధ్యే సాగుచేసే రైతుల శాతం అధికం. చిన్న భూభాగాల్లో సాగు చేయడం వల్ల యాంత్రీకరణ పరిమితమవుతుంది, ఉత్పత్తి వ్యయం తగ్గించడం కష్టమవుతుంది, ఆదాయ నిలకడ దెబ్బతింటుంది. దీనికి తోడు అనిశ్చిత వర్షపాతం, మార్కెట్ ధరల హెచ్చుతగ్గులు, ఎరువులు--విత్తనాల ధరల పెరుగుదల, రుణభారం వంటి అంశాలు రైతు ఆదాయాన్ని అస్థిరంగా మారుస్తాయి. కాబట్టి గ్రామీణ వ్యవసాయ పురోభివృద్ధి అనేది భూమి పరిమాణంతో సంబంధం ఉన్న నిర్మాణాత్మక సమస్యలను పరిష్కరించే దిశగా ఉండాలి.

వ్యవసాయం గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఎంత ముఖ్యమో ఉపాధి నిర్మాణం స్పష్టంగా తెలియజేస్తుంది. గ్రామీణ భారతదేశంలో ఇప్పటికీ పెద్దశాతం కుటుంబాలు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్నాయి. పంటల సాగు, పశుసంవర్ధక కార్యకలాపాలు, కోళ్ల పెంపకం, పాల ఉత్పత్తి, కూరగాయల సాగు, మత్స్యపంపకం, అటవీ ఆధారిత జీవనోపాధులు అన్నీ కలిపి గ్రామీణ ఆదాయానికి పునాది అవుతున్నాయి. అయితే వ్యవసాయంలో పని చేసే ప్రజల శాతం అధికంగా ఉన్నా, దాని వాటా స్థూల దేశీయోత్పత్తిలో తక్కువగా ఉండటం ఒక విరోధాభాసం. అంటే ఉపాధి ఎక్కువగా ఉన్న రంగంలో ఆదాయ సృష్టి తక్కువగా ఉంది. ఇదే గ్రామీణ పేదరికానికి, వ్యవసాయ ఆదాయాల అసమానతకు ప్రధాన కారణం. కాబట్టి వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చడం గ్రామీణ పురోభివృద్ధి యొక్క కేంద్ర లక్ష్యంగా ఉండాలి.

గ్రామీణ వ్యవసాయ ఆర్థిక పురోభివృద్ధిలో సాగునీటి పాత్ర అత్యంత కీలకం. వర్షాధార వ్యవసాయం ఉన్న ప్రాంతాల్లో రైతు భవిష్యత్తు వానలపై ఆధారపడుతుంది. వర్షపాతం సరైన సమయంలో లేకపోతే విత్తనం నష్టమవుతుంది; అధిక వర్షం పడితే పంట ముంపుకు గురవుతుంది; వర్షాభావం ఉంటే దిగుబడి పడిపోతుంది. ఈ పరిస్థితుల్లో స్థిరమైన నీటిపారుదల సదుపాయం రైతుకు భరోసా ఇస్తుంది. చెరువులు, కాలువలు, బోర్లు, చెక్డ్యామ్‌లు, జల సంరక్షణ నిర్మాణాలు, వర్షపు నీటి నిల్వ పద్ధతులు, మైక్రో ఇరిగేషన్ వంటి చర్యలు సాగునీటి సామర్థ్యాన్ని పెంచుతాయి. నీటి వినియోగ సామర్థ్యం పెరిగితే పంటల వైవిధ్యం పెరుగుతుంది; వరి, గోధుమలతో పాటు తోటపంటలు, పప్పుదినుసులు, నూనెగింజలు, కూరగాయలు, పూల సాగు వంటి అధిక విలువైన పంటలకు అవకాశం ఏర్పడుతుంది. ఫలితంగా రైతు ఆదాయం పెరుగుతుంది. నీటి నిర్వహణలో సమూహ భాగస్వామ్యానికి, నీటి వినియోగ సంఘాలకు, సూక్ష్మ సేద్య పద్ధతులకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలి.



సాంకేతిక పరిజ్ఞానం గ్రామీణ వ్యవసాయ ఆర్థికాభివృద్ధిని వేగవంతం చేసే శక్తివంతమైన సాధనం. మెరుగైన విత్తనాలు, నేల పరీక్షలు, సమతుల్య ఎరువు వినియోగం, యాంత్రీకరణ, పురుగు--రోగ నియంత్రణలో శాస్త్రీయ పద్ధతులు, డిజిటల్ మార్కెట్ సమాచారం, వాతావరణ అంచనాలు, డ్రిప్-స్ప్రింక్లర్ సేద్యం, పంటల బీమా వినియోగం- ఇవన్నీ రైతుకు రిస్క్ తగ్గించి ఉత్పాదకత పెంచే మార్గాలు. కానీ సాంకేతికత అందుబాటులో ఉండటం ఒక్కటే సరిపోదు; అది గ్రామీణ రైతు చేతికి చేరాలి, అతని భాషలో అర్థమయ్యాలి, అతని భూమి పరిమాణానికి సరిపడాలి, అతని పెట్టుబడి సామర్థ్యానికి అందుబాటులో ఉండాలి. చాలా సందర్భాల్లో వ్యవసాయ విశ్వవిద్యాలయాల్లో అభివృద్ధి చేసిన సాంకేతికత క్షేత్రస్థాయికి చేరడంలో లోటు ఉంది. విస్తరణ సేవలు బలహీనంగా ఉండటం, శిక్షణ లోపం, డిజిటల్ అంతరం, చిన్న రైతుల వద్ద పెట్టుబడి కొరత వంటి కారణాల వల్ల సాంకేతిక ప్రయోజనం సమగ్రంగా అందడం లేదు. కాబట్టి పరిశోధన సంస్థలు, వ్యవసాయ శాఖ, రైతు ఉత్పత్తిదారుల సంఘాలు, సహకార సంస్థలు, గ్రామస్థాయి వనరుల కేంద్రాలు పరస్పర సమన్వయంతో పనిచేయాలి.

గ్రామీణ ఆర్థిక పురోభివృద్ధిలో వ్యవసాయ రుణాలు, ఆర్థిక సేవల ప్రాధాన్యం కూడా అపారమైనది. రైతు విత్తనం కొనాలి, ఎరువు కొనాలి, కూలీలకు చెల్లించాలి, యంత్రం అద్దెకు తీసుకోవాలి, పంట కోసిన తర్వాత నిల్వ చేయాలి. ఈ ప్రతి దశలో మూలధనం అవసరం. కానీ గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి రైతుకు సరసమైన వడ్డీపై సమయానికి రుణం అందడం లేదు. బ్యాంకు రుణాల ప్రాప్యత పరిమితమైతే రైతు ప్రైవేట్ సాహుకారులపై ఆధారపడాల్సి వస్తుంది. అధిక వడ్డీ భారం రైతు ఆదాయాన్ని తినేస్తుంది. కాబట్టి వ్యవసాయ రుణ వ్యవస్థలో చేరిక, అందుబాటు, సమయపాలన, పంట చక్రాలకు అనుసంధానం వంటి అంశాలు బలోపేతం కావాలి. కిసాన్ క్రెడిట్ కార్డులు, స్వయం సహాయక బృందాల ఆర్థిక సశక్తీకరణ, మహిళా రైతులకు రుణ సౌకర్యం, పంటల బీమా, ధర పతనం నుంచి రక్షణ కల్పించే ఆర్థిక సాధనాలు, గ్రామీణ సహకార బ్యాంకుల పునరుద్ధరణ ఇవన్నీ అవసరమైన సంస్కరణలు.

వ్యవసాయం లాభదాయకతను నిర్ణయించేది కేవలం దిగుబడి కాదు; మార్కెటింగ్ వ్యవస్థ కూడా సమానంగా ప్రభావితం చేస్తుంది. రైతు కష్టపడి పంట పండించినా, సరైన ధర లభించకపోతే అతని శ్రమకు తగిన ఫలితం దక్కదు. చాలా గ్రామీణ ప్రాంతాల్లో రైతు తక్షణ నగదు అవసరం వల్ల పంట కోత అనంతరం వెంటనే తక్కువ ధరకు అమ్మకానికి దిగాల్సి వస్తుంది. నిల్వ సదుపాయాల లేమి, శీతల గిడ్డంగుల కొరత, రవాణా ఇబ్బందులు, మధ్యవర్తుల ఆధిపత్యం, ధరల పారదర్శకత లోపం ఇవి రైతు లాభాన్ని తగ్గిస్తాయి. ఈ పరిస్థితిని మార్చేందుకు గ్రామీణ గిడ్డంగులు, కోల్డ్ చెయిన్ వ్యవస్థలు, రైతు బజార్లు, డిజిటల్ వ్యవసాయ మార్కెట్లు, ముందస్తు ధర సమాచారం, ప్రాసెసింగ్ యూనిట్లు, రైతు ఉత్పత్తిదారుల సంస్థలు కీలక పాత్ర పోషిస్తాయి. రైతు తన ఉత్పత్తిని ముడిసరకుగా విక్రయించకుండా విలువ ఆధారిత ఉత్పత్తులుగా మార్చగలిగితే లాభదాయకత మరింత పెరుగుతుంది. ఉదాహరణకు పాలు కేవలం ముడి పాలుగా కాకుండా పెరుగు, నెయ్యి, పనీర్ రూపంలో; మామిడి కేవలం పండుగా కాకుండా పల్ప్, ఊరగాయ, డ్రై స్లైస్ రూపంలో; పసుపు కేవలం ముడి దుంపగా కాకుండా శుద్ధి చేసి పొడి రూపంలో విక్రయించగలిగితే గ్రామీణ ఆదాయానికి కొత్త మార్గాలు తెరుస్తాయి.

గ్రామీణ వ్యవసాయ పురోభివృద్ధిలో పంటల వైవిధ్యీకరణకు విశేష ప్రాధాన్యం ఉంది. ఒకే పంటపై పూర్తిగా ఆధారపడే వ్యవస్థ ప్రమాదకరం. ధరలు పడిపోతే ఆదాయం క్షీణిస్తుంది; పురుగు దాడి జరిగితే పూర్తినష్టం సంభవిస్తుంది; నీటి కొరత ఉంటే సాగు అసాధ్యం అవుతుంది. కాబట్టి రైతు ధాన్య పంటలతో పాటు పప్పులు, నూనెగింజలు, తోటపంటలు, ఔషధ మొక్కలు, పశుసంవర్ధక కార్యకలాపాలు, చేపల పెంపకం, తేనెటీగల పెంపకం వంటి అనుబంధ కార్యకలాపాల్లోకి అడుగుపెట్టాలి. ఇలా విభిన్న ఆదాయ వనరులు ఏర్పడితే కుటుంబ ఆర్థిక స్థిరత్వం పెరుగుతుంది. ఇది కేవలం ఆదాయ విస్తరణ మాత్రమే కాదు; పోషకాహార భద్రతకు, స్థానిక ఉపాధి పెరుగుదలకు, మహిళల భాగస్వామ్యానికి కూడా దోహదం చేస్తుంది.

డిజిటల్ పరివర్తన కూడా గ్రామీణ వ్యవసాయ ఆర్థిక పురోభివృద్ధికి కొత్త దారి చూపుతోంది. మొబైల్ ఫోన్ల ద్వారా ధర సమాచారం, వాతావరణ హెచ్చరికలు, ప్రభుత్వ పథకాల వివరాలు, నిపుణుల సలహాలు, డిజిటల్ చెల్లింపులు, ఈ-వ్యాపార వేదికలు రైతులకు చేరుతున్నాయి. అయితే డిజిటల్ మౌలిక వసతుల అసమానత, ఇంటర్నెట్ ప్రాప్యత లోపం, భాషా అవరోధాలు, డిజిటల్ సాక్షరత కొరత వల్ల ఈ అవకాశాలు సమానంగా అందడం లేదు. కాబట్టి గ్రామీణ డిజిటల్ విద్య, స్థానిక భాషా సమాచార వ్యవస్థలు, గ్రామ స్థాయి డిజిటల్ సహాయక కేంద్రాలు అవసరం.

మొత్తంగా చూసినప్పుడు గ్రామీణ వ్యవసాయ ఆర్థిక పురోభివృద్ధి అనేది ఒక సమగ్ర మార్పు ప్రక్రియ. ఇది కేవలం పంటల ఉత్పత్తి పెరుగుదల కాదు; రైతు ఆదాయ భద్రత, గ్రామీణ ఉపాధి విస్తరణ, మహిళా సశక్తీకరణ, నీటి--నేల వనరుల పరిరక్షణ, మార్కెట్ న్యాయం, సాంకేతిక చేరిక, విలువ ఆధారిత ప్రాసెసింగ్, సామాజిక సమానత్వం, పర్యావరణ సుస్థిరత అన్నీ కలిసిన సమతుల్య దృక్పథం. గ్రామీణ భారత భవిష్యత్తు వ్యవసాయ భవిష్యత్తుతో విడదీయలేనిది. రైతు బలపడితే గ్రామం బలపడుతుంది; గ్రామం బలపడితే దేశ ఆర్థిక వ్యవస్థకు స్థిరత్వం వస్తుంది. అందువల్ల గ్రామీణ వ్యవసాయ అభివృద్ధిని సంక్షేమపు అంశంగా కాకుండా దేశ సమగ్ర ఆర్థిక వ్యూహంలో కేంద్ర స్థానంలో ఉంచాలి.

భవిష్యత్తు దిశలో కొన్ని స్పష్టమైన మార్గదర్శకాలు కనిపిస్తాయి. చిన్న రైతుకు అనుకూల విధానాలు, ప్రాంతానుసార పంట ప్రణాళిక, నీటి సమర్థ వినియోగం, రైతు ఉత్పత్తిదారుల సంస్థల బలోపేతం, గ్రామీణ ప్రాసెసింగ్ పరిశ్రమలు, మహిళా రైతుల గుర్తింపు, కౌలు రైతులకు భద్రత, వాతావరణానుకూల వ్యవసాయం, డిజిటల్ సేవల విస్తరణ.. ఇవి సమన్వయంతో అమలైతే గ్రామీణ వ్యవసాయ ఆర్థిక పురోభివృద్ధి సాధ్యమే. వ్యవసాయాన్ని సమస్యల రంగంగా కాకుండా అవకాశాల రంగంగా రూపాంతరం చేయగలిగితేనే గ్రామీణ సమాజం నిజమైన అర్థంలో అభివృద్ధి మార్గంలో నడుస్తుంది. రైతు చెమటకు న్యాయం జరిగే ఆర్థిక నిర్మాణమే స్థిరమైన గ్రామీణ పురోభివృద్ధికి మూలసూత్రం.

గ్రామీణ వ్యవసాయ ఆర్థిక అభివృద్ధి అనే అంశాన్ని పరిశీలించినప్పుడు చివరికి స్పష్టమయ్యే సత్యం ఒకటే దేశ ఆర్థిక వ్యవస్థకు నిజమైన పునాది గ్రామీణ వ్యవసాయ రంగమే. నగరాలు పరిశ్రమలతో, సేవారంగంతో ఎదిగినా ఆ ఎదుగుదలకు ఆహారం, ముడిసరుకు, శ్రమ, మార్కెట్ అనే నాలుగు ప్రాథమిక ఆధారాలు గ్రామీణ జీవన నిర్మాణం నుంచే లభిస్తాయి. అందువల్ల గ్రామీణ వ్యవసాయ ఆర్థిక అభివృద్ధిని కేవలం రైతు ఆదాయం పెరుగుదలతో మాత్రమే కొలవలేం. అది గ్రామ సమాజం మొత్తం జీవన ప్రమాణాల పెరుగుదల, ఉపాధి అవకాశాల విస్తరణ, సహజ వనరుల సంరక్షణ, మహిళల భాగస్వామ్యం, యువతకు స్థిర భవిష్యత్తు, స్థానిక ఉత్పత్తులకు విలువ ఆధారిత విస్తరణ, గ్రామీణ మార్కెట్ల బలోపేతం వంటి విస్తృత పరిమాణాలతో ముడిపడి ఉంటుంది.

కేవలం సంప్రదాయ పద్ధతులపై ఆధారపడిన వ్యవసాయం గ్రామీణ ఆర్థిక అభివృద్ధికి చాలదు. నీటి వినియోగ సామర్థ్యం, నేల సార సంరక్షణ, పంటల వైవిధ్యీకరణ, సాంకేతిక పరిజ్ఞాన వినియోగం, నిల్వ సదుపాయాలు, శీతల గొలుసు, సరైన మద్దతు ధర, ప్రత్యక్ష మార్కెటింగ్ వ్యవస్థ, వ్యవసాయ ఆధారిత చిన్న పరిశ్రమలు.. ఇవన్నీ కలిసొచ్చినప్పుడే స్థిరమైన అభివృద్ధి సాధ్యమవుతుంది. రైతు పంట పండించడం వరకే పరిమితం కాకుండా ప్రాసెసింగ్, ప్యాకేజింగ్, మార్కెటింగ్ దశల వరకూ చేరినప్పుడే అతని ఆదాయం గణనీయంగా పెరుగుతుంది. ఇదే గ్రామీణ ఆర్థికాభివృద్ధికి నిజమైన మార్గరేఖ.

గ్రామీణ వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయాలంటే ప్రభుత్వ విధానాలు, శాస్త్రీయ పరిశోధనలు, సహకార సంస్థలు, రైతు ఉత్పత్తిదారుల సంఘాలు, బ్యాంకింగ్ సౌకర్యాలు, డిజిటల్ సమాచారం. ఇవన్నీ పరస్పర అనుసంధానంతో పని చేయాలి. రైతును కేవలం లబ్ధిదారుడిగా కాకుండా ఆర్థిక వ్యవస్థ నిర్మాతగా చూడాలి. గ్రామాన్ని కేవలం వెనుకబడిన ప్రదేశంగా కాకుండా ఉత్పత్తి కేంద్రంగా గుర్తించాలి. వ్యవసాయాన్ని కేవలం జీవనోపాధి కాకుండా గౌరవప్రదమైన ఆర్థిక కార్యాచరణగా పునర్నిర్వచించాలి.

మొత్తానికి, గ్రామీణ వ్యవసాయ ఆర్థిక అభివృద్ధి అనేది దేశ సమగ్ర అభివృద్ధికి మూలస్తంభం. రైతు బలపడితే గ్రామం బలపడుతుంది; గ్రామం బలపడితే దేశం బలపడుతుంది. కాబట్టి భవిష్యత్ భారత నిర్మాణంలో గ్రామీణ వ్యవసాయ అభ్యున్నతిని అగ్ర ప్రాధాన్యంగా తీసుకోవడం కాలపరిమితి అవసరం మాత్రమే కాదు, జాతీయ కర్తవ్యమూ కూడా. స్థిరమైన, సమానమైన, మానవకేంద్రిత అభివృద్ధి దిశగా ప్రయాణించాలంటే గ్రామీణ వ్యవసాయ ఆర్థిక వ్యవస్థను శక్తివంతం చేయడం తప్ప మరొక విశ్వసనీయ మార్గం లేదు.



**డాక్టర్ రక్కిరెడ్డి ఆదిరెడ్డి**
**కాకతీయ విశ్వవిద్యాలయం**

# పారాక్వాట్ గడ్డిమందును నిషేధించాలి

**విరుగుడు లేని విషం పారక్వాట్ • బి.ఎన్. రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో గడ్డిమందు నిషేధంపై అవగాహన**




**కరీంనగర్ బ్యూరో, మార్చి 24 (జనంసాక్షి) :** అత్యంత విషపూరితమైన పారాక్వాట్ గడ్డిమందును వెంటనే నిషేధించాలని రాష్ట్ర స్థాయి వైద్య నిపుణులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం రోజు నగరంలోని ఐఎంఏ భవనంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పి. కిషన్ మాట్లాడుతూ... పారాక్వాట్ కు కచ్చితమైన విరుగుడు లేకపోవడం అత్యంత ప్రమాదకరమని ఆందోళన వ్యక్తం చేశారు. స్వల్ప పరిమాణంలో సేవించినా ప్రాణాపాయం తప్పదని, ఆసుపత్రికి చేరినా చికిత్స అందించడం కష్టమని పేర్కొన్నారు. దీనికి ప్రత్యామ్నాయ మందులను రైతులకు అందుబాటులోకి తేవాలని సూచించారు. బి.ఎన్. రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో గడ్డిమందు నిషేదం పై అవగాహన కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం అన్నారు.

పబ్లిక్ హెల్త్, డాక్టర్ పి. రంగారెడ్డి మాట్లాడుతూ... వ్యవసాయంలో సులభత కోసం వాడుతున్న ఈ రసాయనం ప్రాణాంతకమైందని, రైతుల భద్రత దృష్ట్యా దీని వినియోగాన్ని నియంత్రించాలన్నారు. తానా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ అరుణ్ కటారి మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంట్లో ఈ మందు అందుబాటులో ఉండటం వల్ల క్షణికావేశంలో దీనిని సేవించి ప్రాణాలు కోల్పోతున్న వారి సంఖ్య రోజు, రోజుకు పెరుగుతోందని తెలిపారు. అరుణ్ కటారి మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంట్లో ఈ మందు అందుబాటులో ఉండటం వల్ల క్షణికావేశంలో దీనిని సేవించి ప్రాణాలు కోల్పోతున్న వారి సంఖ్య పెరుగుతోందని తెలిపారు.

బి.ఎన్.రావు ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ బి.నరేందర్ రావు మాట్లాడుతూ... ఈ మందు ఊపిరితిత్తులు, కాలేయం, కిడ్నీలపై తీవ్ర ప్రభావం చూపుతుందని, ఊపిరితిత్తుల కణజాలం దెబ్బతిని శ్వాస తీసుకోవడం కష్టమవుతుందని వివరించారు. ప్రభుత్వం దీనిపై కట్టుదిట్టమైన నియంత్రణలు అమలు చేయాలని, సురక్షిత ప్రత్యామ్నాయాల పై రైతులకు అవగాహన కల్పించాలని వైద్యులు కోరారు. ఈ సమావేశంలో ఐఎంఏ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ ఆకుల శైలజ, ప్రధాన కార్యదర్శి డాక్టర్ మహేశ్ బాబు, ట్రెజరర్ డాక్టర్ నీలిమా, డాక్టర్ అలీం, కాంగ్రెస్ డాక్టర్ వింగ్ చైర్మన్ డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ శ్రీధర్, గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ కిరణ్, నెఫ్రలాజిస్ట్ డాక్టర్ రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

# సైబరాబాద్ ప్రాంత పరిశుభ్రతను పరిరక్షించండి

**అధికారులకు సిఎంసి కమిషనర్ ఆదేశం**

**శేరిలింగంపల్లి, మార్చి 24 (జనంసాక్షి) :** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి ఆయా ప్రాంతాలలో పరిశుభ్రతను పరిరక్షించాలని, ఇందుకోసం ప్రతి డిపార్ట్మెంట్ బాధ్యతతో పని చేయాలని సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సృజన పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం కార్పొరేషన్ కార్యాలయం ఆవరణలో వివిధ స్థాయి ఉన్నతాధికారులతో కలిసి మున్సిపల్ ఘన వ్యర్థాల నిర్వహణ మరియు పారిశుధ్య కార్యకలాపాలపై సమీక్షను నిర్వహించారు. న్యాక్ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరు కాగా ఐలా కమిషనర్లు, జోనల్ కమిషనర్లు, ఆయా సర్కిల్ ల ఉప కమిషనర్లు, ఏఎంసిలు, పారిశుధ్య, టౌన్ ప్లానింగ్ విభాగాల ఉన్నతాధికారులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ సృజన మాట్లాడుతూ... ఏప్రిల్ 1 నుండి కొత్త మున్సిపల్ ఘన వ్యర్థాల నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలని సంబంధిత ఉన్నతాధికారులకు సూచించారు. పారిశుధ్య సేవలలో జవాబుదారీతనం, పారదర్శకత మరియు సామర్థ్యాన్ని పెంపొందించడమే కార్పొరేషన్ ప్రథమ ప్రాధాన్యత



అని స్పష్టం చేశారు. సైబరాబాద్ ప్రాంత పరిశుభ్రతను మెరుగుపరచడానికి అన్ని ప్రాంతాలలో 100 శాతం ఇంటింటి చెత్తను సేకరించాలని, సోర్స్ ఆఫ్ సెగ్రిగేషన్ చర్యలు పకడ్బందీగా చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. భవన నిర్మాణ వ్యర్థాలను ఇష్టానుసారంగా రోడ్లపై పారవేసేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, బిల్డర్లు నిబంధనలను కచ్చితంగా పాటించేలా చర్యలను కఠినంగా అమలుచేయాలని కమిషనర్ సూచించారు. వార్డుల వారీగా రూట్ ప్లాన్‌లు మరియు పారిశుధ్య మౌలిక సదుపాయాల సమగ్ర మ్యాపింగ్‌ను సిద్ధం చేసుకోవాలని, పర్యావరణ హితంకోసం చెత్త సేకరణలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగానికి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు వివరించారు. అధికారికంగా అనుమతి పొందిన వ్యక్తులు లేదా ఏజెన్సీలు మాత్రమే చెత్త సేకరణ చేపట్టాలని, పౌర సేవలను మెరుగుపరచడానికి మరియు నగర పరిశుభ్రతను కాపాడటానికి అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సిఎంసి కమిషనర్ స్పష్టం చేశారు.



# మహేంద్రహిల్స్‌లో 'ఇస్కాన్' కేంద్రం ఏర్పాటు చేయాలి

**మంత్రి కొండ సురేఖకు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి విన్నపం**



**మల్కాజిగిరి, మార్చి 24 (జనంసాక్షి) :** మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలోని మహేంద్రహిల్స్‌లో ఆధ్యాత్మిక కేంద్రం ఏర్పాటుకు భూమి కేటాయించాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కోరారు. మంగళవారం అసెంబ్లీలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖను కలిసి ఆయన వినతిపత్రం అందజేశారు. మహేంద్రహిల్స్‌లోని శ్రీ జయగిరి లక్ష్మీనరసింహ స్వామి ఆలయం సమీపంలో దేవాదాయ శాఖకు చెందిన 500 నుంచి 1500 చదరపు గజాల భూమిని ఇస్కాన్ సంస్థకు కేటాయించాలని విన్నవించారు. అక్కడ శ్రీ కృష్ణ దేవాలయం, కళ్యాణ మండపంతో పాటు భగవద్గీత బోధనలు, యువతకు నైతిక విద్యా శిక్షణ వంటి కార్యక్రమాలు నిర్వహించేలా అనుమతులు ఇవ్వాలని కోరారు. ఈ విన్నపంపై మంత్రి సానుకూలంగా స్పందించారు. ఇస్కాన్ వంటి సంస్థల ద్వారా నియోజకవర్గంలో ఆధ్యాత్మిక, సామాజిక సేవలు మరింత విస్తృతమవుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# మహిళా సాధికారతలో ఓయూ మొదటి వరుసలో ఉంది

- ఓయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కుమార్ మొలుగరం
- ఘనంగా ప్రారంభమైన అంతర్జాతీయ మహిళా సదస్సు




**సికింద్రాబాద్(జనంసాక్షి):** మహిళా సాధికారతలో ఓయూ మొదటి వరుసలో ఉందని ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కుమార్ మొలుగరం పేర్కొన్నారు. మహిళా దినోత్సవం-2026 కోసం ఐక్యరాజ్యసమితి నిర్దేశించిన నినాదం "గివ్ టు గెయిన్" "సుస్థిరత కోసం మహిళా శక్తి" అనే అంశంపై ఓయూ ఠాగూర్ ఆడిటోరియంలో మూడు రోజుల అంతర్జాతీయ సదస్సును మంగళవారం ప్రారంభించారు.

ఈ సదస్సుకు ప్రొఫెసర్ కుమార్ మొలుగరం అధ్యక్షత వహించగా... భారత సైన్యపు మాజీ అధికారిణి కెప్టెన్ మీరా సిద్ధార్థ దవే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ కుమార్ మొలుగరం మాట్లాడుతూ..ఈ సదస్సు కేవలం ఒక విద్యా కార్యక్రమం మాత్రమే కాదని... ప్రపంచ సుస్థిరతలో మహిళల యొక్క విశిష్ట దృక్పథాలను భాగం చేయాలనే ఒక పిలుపుగా అభివర్ణించారు. ఈ మార్పుకు ఉస్మానియా విశ్వవిద్యాలయం ఒక కేంద్ర బిందువుగా నిలవడం గర్వకారణంగా ఉందని అన్నారు. ప్రముఖుల మాటలనూ ప్రస్తావిస్తూ.... ఓయూలో మహిళా నాయకత్వం ఉత్తమ ఫలితాలిస్తుందని గుర్తు చేశారు. 50 శాతానికి పైగా మహిళలే ఆయా విభాగాలకు నాయకత్వం వహిస్తున్నారని.... ఓయూ విద్యార్థుల్లో 65శాతం విద్యార్థినిలేనని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా మహిళలు ఆయా రంగాల్లో ఘననీయ పురోగతి సాధించారని... అత్యంత ప్రభావిత మహిళల పేర్లు చదువుతూ వారు ఏ రంగంలో స్ఫూర్తిగా నిలిచారో వివరించారు. వారిలాగే భవిష్యత్తులో ఓయూ విద్యార్థినులు ప్రపంచానికి ఆయా రంగాల్లో నాయకత్వం వహించాలని పిలుపునిచ్చారు. ముఖ్య అతిథిగా కెప్టెన్ మీరా సిద్ధార్థ దవే మాట్లాడుతూ.. గివ్ టు గెయిన్" ఒక గొప్ప మార్పు అని ఆమె అవర్ణించారు.

భారతీయ మహిళ ఇక్కడి సంస్కృతిలో ధరించే చీర, శిగలో పూలు, గాజులు తొడిగిన చేతితోనే ఏకే 47 లు పేల్చగలదని, రాకెట్ లాంఛర్లు ప్రయోగించగలదని కొనియాడారు. సుస్థిరతకు సైనికుడి క్రమశిక్షణ, నాయకుడి ప్రణాళిక అవసరం" అని ఆమె అన్నారు. "గివ్ టు గెయిన్" అనేది కేవలం ఇచ్చిపుచ్చుకోవడమే కాదని, సమాజంలో గొప్ప మార్పుకు నాంది అని ఆమె వివరించారు. నైతిక నాయకత్వం, వ్యక్తిత్వ నిర్మాణం అనేవి సామాజిక సుస్థిరతకు పునాదులని ఆమె పేర్కొన్నారు. దేశ, సమాజ అవసరాలకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి... వ్యక్తిగత ప్రయోజనాలకు ప్రాధాన్యత లేకపోవటమే గివ్ టు గెయిన్ సారాంశమని వ్యాఖ్యానించారు. అనంతరం తెలంగాణ ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టా రెడ్డి మాట్లాడుతూ... సామాజిక సమానత్వం కోసం విద్యార్థులు వాస్తవిక పరిష్కారాలను కనుగొనాలని పిలుపునిచ్చారు. సమాజంలో మహిళలు త్యాగానికి ప్రతిరూపంగా అభివర్ణించారు. అందుకే కుటుంబ వ్యవస్థ నిలబడిందని గుర్తు చేసారు. పద్మశ్రీ డాక్టర్ మంజుల అనగాని మాట్లాడుతూ... మహిళలు తమ అంతర్గత విలువను గుర్తించాలని, ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. వృత్తి జీవితంలో ఆరోగ్యాన్ని విస్మరించటం సరికాదని హితవు పలికారు. మహిళలు వాడే ప్లాస్టిక్ సానిటరీ ప్యాడ్ ల వల్ల మహిళలు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని.. ఆర్గానిక్ లేదా ప్రత్యమ్నాయాలు వెతకాలని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వల్ల తీవ్ర అనార్థాలున్నాయని గుర్తు చేశారు. మహిళల ఆరోగ్యం, సాధికారత అనే అంశంపై ఆమె కీలకోపన్యాసం చేశారు.

పద్మశ్రీ డాక్టర్ పి. రఘురామ్ మాట్లాడుతూ... మహిళలు ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. రొమ్ము క్యాన్సర్ రోగుల్లో 60 శాతం మంది అడ్వాన్స్డ్ స్థితిలో ఆసుపత్రులకు వస్తున్నారని అన్నారు. చదువుకున్న మహిళల్లోనూ కాన్సర్ల పట్ల అవగాహన లేకపోవటం ఆవేదన కలిగిస్తోందన్నారు. మొదటి దశలోనే గుర్తిస్తే సులభంగా నయం చేసే అవకాశముందన్నారు. రొమ్ము క్యాన్సర్ పట్ల అవగాహన కల్పిస్తూనే, యువత "అమ్మ, అమ్మభాష, అమ్మదేశం" నుండి స్ఫూర్తిని, శక్తిని పొందాలని పిలుపునిచ్చారు. ప్రముఖ నటి గౌతమి తడిమల్లా మాట్లాడుతూ..నిజ జీవితంలో మహిళలకు ఎదురయ్యే ఆటుపోట్లు ఎలా ఎదుర్కోవాలనే అంశాలపై ప్రసంగించారు. కుటుంబ జీవితం, మహిళల ఆరోగ్య జీవితంపై ఆమె లోతైన ప్రసంగం చేశారు. ప్రొఫెసర్ రేఖా పాండే మాట్లాడుతూ... తెలంగాణ మహిళా ఉద్యమాల చరిత్రను వివరించారు. సదస్సు కన్వీనర్ ప్రొఫెసర్ ఎం.విజ్జులత స్వాగతోపన్యాసం చేశారు. సదస్సు కార్యక్రమానికి ఓయూ రిజిస్ట్రార్ ఆచార్య జి. నరేష్ రెడ్డి, ఓఎస్డీ ప్రొఫెసర్ ఎస్. జితెంద్ర కుమార్ నాయక్, ప్రొఫెసర్ హమీదా బీ తదితరులు పాల్గొన్నారు.

# పూడూరు భూమి కేటాయింపుపై పరిశీలన



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 23 (జనంసాక్షి) :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలోని మేడ్చల్ మండలం పూడూరు గ్రామంలో సర్వే నంబర్ 608లో ఉన్న భూమిని తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్‌కు కేటాయించేందుకు జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి మంగళవారం స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా స్థలానికి సంబంధించిన పూర్తి వివరాలను మేడ్చల్ ఎమ్మార్వో అదనపు కలెక్టర్‌కు వివరించారు. భూమి స్థితి, పరిధి, కేటాయింపుకు అనుకూలత వంటి అంశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ ఎమ్మార్వో భూపాల్, ఆర్ఐ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# టాస్క్ ఫోర్స్ దాడులు.. 51 కేసులు నమోదు

**వారంలో అక్రమ రవాణాకు సంబంధించి 13.. అక్రమ రవాణాపై కఠిన చర్యలు**



**వికారాబాద్ జిల్లా బ్యూరో మార్చ్ 25 (జనం సాక్షి):** వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఆదేశాల మేరకు జిల్లాలో అక్రమ రవాణాపై టాస్క్ ఫోర్స్ అధికారులు కఠిన చర్యలు చేపడుతున్నారు.జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా టాస్క్ ఫోర్స్ ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ ఎస్‌కే.అన్వర్ పాషా ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక తనిఖీలలో గత వారం రోజుల వ్యవధిలో మొత్తం 13 అక్రమం రవాణా కేసులు నమోదు చేయడం జరిగింది. ఈ సంధార్భంగా యాలాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న 08 ట్రాక్టర్లను , కరణ్‌కోట్ ప్రాంతంలో అక్రమంగా కలప రవాణా చేస్తున్న 1 లారీని పట్టుకొని సీజ్ చేయడం జరిగింది. గత వారం రోజుల క్రితం నవాబ్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎర్రమట్టి అక్రమ రవాణాకు ఉపయోగిస్తున్న 3 లారీలు సీజ్ చేసి ఆయా పోలీస్ స్టేషన్ ల పరిధిలలో కేసులు నమోదు చేయడం జరిగింది.జిల్లాలో అక్రమ రవాణా కార్యకలాపాలను పూర్తిగా అరికట్టేందుకు ప్రత్యేక దృష్టి సారించినట్లు ఎస్పీ తెలిపినారు. ఎక్కడైనా అనుమానాస్పద రవాణా కనిపించిన వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఇందుకోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, రాత్రి పూటలు సహా నిరంతర తనిఖీలు నిర్వహిస్తున్నారు. అక్రమంగా సహజ వనరులను తరలించే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు. ఈ సంవత్సరంలో ఇప్పటివరకు టాస్క్ ఫోర్స్ అధికారులు జనవరి నెలలో 22 అక్రమ రవాణా కేసులు, ఫిబ్రవరి నెలలో 9 అక్రమ రవాణా కేసులు, మార్చి నెలలో 20 మొత్తం ఈ సంవత్సరం 51 అక్రమ రవాణా కేసులు నమోదు చేసినట్లు ఎస్పీ తెలిపారు.జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణతో పాటు సహజ వనరుల సంరక్షణకు పోలీసు శాఖ కట్టుబడి ఉందని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు.

**28న జాతీయ లోక్ అదాలత్**

ఈ నెల 28న జాతీయ లోక్ అదాలత్ జరుగుతుందని కక్షిదారులు సద్వినియోగం చేసు కోవాలని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా కోరారు.ప్రజల న్యాయ సంబంధిత సమస్యలను త్వరితగతిన, సులభంగా పరిష్కరించేందుకు నిర్వహిస్తున్న జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ స్నేహమేహ్రా పిలుపునిచ్చారు.

## ఉప్పల్ అభివృద్ధికి ఎమ్మెల్యే బండారి వినతి

# సీఎం రేవంత్ రెడ్డి గ్రీన్ సిగ్నల్



**ఉప్పల్, మార్చి 24 (జనంసాక్షి):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి, నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలను వినిపించారు. వచ్చే వారం జరగనున్న మల్కాజిగిరి మున్సిపల్ కమిషనరేట్ భూమిపూజ కార్యక్రమానికి హాజరు కావలసిందిగా ముఖ్యమంత్రిని ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఉప్పల్ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని కోరారు. ప్రాంతంలో మౌలిక వసతులు మెరుగుపరచడంతో పాటు ప్రజలకు నాణ్యమైన విద్య అందించేందుకు సమగ్ర పాఠశాల నిర్మాణానికి నిధులు కేటాయించాలని అభ్యర్థించారు. నియోజకవర్గంలో పెరుగుతున్న జనాభాను దృష్టిలో ఉంచుకుని సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. రామంతపూర్ ప్రాంతంలో కొత్త పోలీస్ స్టేషన్ మంజూరు చేయాలని, ప్రభుత్వ డిగ్రీ కళాశాల కోసం స్థలం కేటాయించాలని కోరారు.అదేవిధంగా చర్లపల్లి డివిజన్ పరిధిలోని ఇందిరా గృహ పథకం కాలనీల్లో నీటి లీకేజీలు, డ్రైనేజ్ సమస్యలు, స్లాబ్ పగుళ్లు వంటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయని వివరించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. కాలనీల పరిసరాల్లో ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురవుతున్నాయని తెలియజేసి, వాటి రక్షణకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పటేల్ కుంట, రామంతపూర్ చిన్న చెరువుల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కోరగా, ఈ అంశాలపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు సమాచారం. ఉప్పల్ అభివృద్ధికి సహకరిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## కల్వకుర్తి-హైదరాబాద్ రహదారిని

# ఆరు లైన్లుగా మార్చండి



ఎమ్మెల్యే కసిరెడ్డి

**కల్వకుర్తిరూరల్ (జనంసాక్షి) :** హైదరాబాద్-శ్రీశైలం ప్రధాన రహదారిపై వాహనాల రద్దీ అధికమై ప్రతిరోజు ప్రమాదాలు జరుగుతున్నాయని,తుక్కుగూడ నుంచి కల్వకుర్తి వరకు ఆరు లైన్ల రహదారిగా నిర్మాణం చేయాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీలో జరిగిన ప్రశ్నోత్తరాల సమయంలో ఎమ్మెల్యే కసిరెడ్డినారాయణరెడ్డి మాట్లాడుతూ,,హైదరాబాద్ శ్రీశైలం-తిరుపతి-రహదారి నిర్మాణం కొనసాగుతున్నందున వాహనాల రద్దీ అధికమైందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

# జనసంద్రం.. శ్రీనివాసపురం

- మంచి మనిషికి గ్రామస్తుల కన్నీటి వీడ్కోలు
- శ్రీనివాస్ చౌదరి కాంస్య విగ్రహం ఏర్పాటుకు నిర్ణయం





**హుజూర్‌నగర్ రూరల్, మార్చి 24 (జనంసాక్షి) :** శ్రీనివాసపురం జనసంద్రమైంది. మంచి మనిషికి కడసారి వీడ్కోలు పలికింది. మనసున్న మానవతావాది ఇకలేడు, తిరిగి రాడని గుండెలవిసేలా విలపించింది. హుజూర్‌నగర్ మండలం శ్రీనివాసపురంలో ఆదివారం మెట్ల పైనుండి జారిపడిన సంఘటనలో ఎన్ఆర్ఐ యలమంచి శ్రీనివాస్ చౌదరి (53) మరణించిన విషయం విదితమే. మంగళవారం మధ్యాహ్నం 12:30 నిమిషాల సమయంలో అశేష జనవాహిని నడుమ అంత్య క్రియలు ముగిశాయి. అమెరికా నుండి భార్యా పిల్లలు గ్రామానికి రావడంతో ఉదయం ఒక్కసారిగా ఆ ప్రాంతమంతా మూగబోయింది. యలమంచి ఇంటి పేరులోనే మంచితనం మూర్తీభవించడం యాదృశ్చి కమే అయినా.. ఆ కుటుంబ సభ్యుల ప్రేమా ఆప్యాయతలు తమను ఎప్పటికీ వీడిపోవని గ్రామస్తులు గుర్తుచేసుకున్నారు. శ్రీనివాస్ చౌదరిని కడసారి చూసేందుకు వచ్చిన బంధువులు, స్నేహి తులు, గ్రామ మహిళలు, అభిమాను లతో ఆ ప్రాంతం కిక్కిరిసిపోయింది. దేశం దాటి దూరంగా ఉన్నా మనసు మాత్రం ఎప్పుడూ తన వాళ్లతోనే ఉండేదని, పుట్టిన ఊరు కోసం సేవ చేయాలన్న సంకల్పం బలంగా ఉండేదని, ఇలాంటి మంచి మనిషి ఇక లేడనే విషయాన్ని జీర్ణించు కోలేకపోతున్నామని పలువురు ఆవేదనకు లోనయ్యారు. గంటన్నర పాటు జరిగిన అంతిమ యాత్రలో మహిళలు, వృద్ధులు పెద్దఎత్తున పాల్గొన్నారు. శ్రీనివాస చౌదరి కాంస్య విగ్రహాన్ని గ్రామంలో ఏర్పాటు చేయాలని యువత నిర్ణయించడం విశేషం.

# మంచుకొండ ఫౌండేషన్ నిమ్స్ హాస్పిటల్లో ఫౌంటెన్ ప్రారంభం



**ఖైరతాబాద్, మార్చి 24 (జనంసాక్షి) :** నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఆవరణలో మంచుకొండ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫౌంటెన్‌ను మంగళవారం నిమ్స్ డైరెక్టర్ ప్రొ.నగరి బీరప్ప ప్రారంభించారు. ఈ ఫౌంటెన్ నిర్మాణానికి సుమారు రూ.6 లక్షలు వ్యయం చేయబడినట్లు మంచుకొండ ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ మంచుకొండ ప్రకాశం తెలిపారు. నిమ్స్‌కు ఇలాంటి సేవలను అందించడం తమకు ఎంతో సం తోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. గత రెండు సంవత్సరాలుగా మంచుకొండ ఫౌండేషన్ నిమ్స్‌కు సుమారు రూ.70 లక్షల విలువైన సేవలను అందిం చింది. ఇందులో భాగంగా రోగులు, వారి సహాయ కులు (అటెండెంట్లు), వైద్యులు, సిబ్బంది కోసం 170 వాటర్ ప్యూరిఫికేషన్ ఫిల్టర్లు ఏర్పాటు చేసి శుద్ధమైన త్రాగునీటిని అందజేసింది. అదనంగా, సుమారు 30 ఆర్‌సీసీ బెంచ్‌లను కూడా ఏర్పాటు చేసి సేవలు అందించింది. నిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ నగరి బీరప్ప మాట్లాడుతూ, ఆసుపత్రి ఆవరణలో ఇలాంటి సౌకర్యాలు ఏర్పాటు చేయడం వల్ల పే షంట్లు, అటెండెంట్లు మరియు సిబ్బందికి ఆహ్లాద కరమైన వాతావరణం ఏర్పడుతుందని అన్నారు. మంచుకొండ ఫౌండేషన్ వంటి సంస్థలు సమాజ సేవలో ముందుండి ఆసుపత్రికి సహకరించడం అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించా లని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మీడియా రిలేషన్ ఆఫీసర్ సత్యగౌడ్, రవి కుమార్, మంచు కొండ ఫౌండేషన్ ట్రస్టీ వరుణ్ కుమార్, ఫౌండేషన్ సభ్యులు ప్రవీణ్ కుమార్, ఆదినారాయణ, మల్లేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం
25 మార్చి 2026

# ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో 48 శాతం రిజర్వేషన్స్ ఇవ్వాలి

- కామారెడ్డి డిక్లరేషన్‌ను కాకులకు ఇచ్చిన కాంగ్రెస్
- ఎంపీపీల ఫోరం జిల్లా అధ్యక్షులు హరికృష్ణ
- మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్



**శివ్వంపేట, మార్చి 24 (జనంసాక్షి) :** అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత రాహుల్ గాంధీతో కామారెడ్డి డిక్లరేషన్‌లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని రాహుల్ గాంధీతోని ప్రకటింపజేసీ అదే రాహుల్ గాంధీని రాష్ట్ర కాంగ్రెస్ నేతలు నేడు బోల్తా కొట్టించారని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రమణ గౌడ్, జిల్లా ఎంపీపీల ఫోరం మాజీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణలు పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రమైన శివంపేటలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు 420 హామీలను ఇచ్చి ఇప్పటి వరకు వాటిని అమలు చేయలేదన్నారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాల గడిచిన దానిని అమలు చేయకపోవడం రేవంత్ ప్రభుత్వం బీసీలపై కక్షగట్టి, బీసీలను నయవంచన చేస్తూ, మోసం చేసిందని రమణ గౌడ్ హరికృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. కామారెడ్డి డిక్లరేషన్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కాకులకు అప్పగించిందని వారు ఎద్దేవా చేశారు. రాబోయే ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల్లో బీసీలకు 48 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతనే ఎన్నికలకు వెళ్లాలని, ఎన్నికల అయిపోయిన తర్వాత రిజర్వేషన్ అమలు చేస్తామంటే తమ ఊరుకోమని ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా బీసీ ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు. తెలంగాణ ఉద్యమకారులపై తుపాకీ ఎక్కుపెట్టిన రైఫిల్ రెడ్డికీ తెలంగాణను పాలించే అర్హత లేదన్నారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొనని వ్యక్తి, తెలంగాణ ఉద్యమానికి ఏమాత్రం సంబంధం లేని వ్యక్తి ఈ రేవంత్ రెడ్డి ఈరోజు ముఖ్యమంత్రిగా సీట్లో కూర్చోవడం సిగ్గుచేటు, బాధాకరమన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అభివృద్ధిని పరుగులు పెట్టిస్తామని చెప్పి, నర్సాపూర్ నియోజకవర్గానికి సిసి రోడ్లు ఇవ్వవద్దని ఆ పార్టీ నేతలు ఇన్చార్జి మంత్రికి చెప్తున్నారని ఇదెక్కడి రాజకీయమని ఇది కాంగ్రెస్ నీతిమాలిన తనానికి నిదర్శనం కాదని హరికృష్ణ, రమణ గౌడ్ లు ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ పక్షాన మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో బీసీలకు ఎమ్మెల్యే 50 శాతం సీట్లు ఇస్తామని ప్రకటించి, కేవలం 29 సీట్ల ఇచ్చారని ఇది కాంగ్రెస్ ద్వందానీతి కీ నిదర్శనం కాదా అనీ వారు పేర్కొన్నారు. కెసిఆర్ హయంలో నియోజకవర్గానికి ఒక గురుకుల పాఠశాలను ఏర్పాటు చేసి ఒక్కొక్క విద్యార్థి పైన సంవత్సరానికి లక్ష రూపాయలు ఖర్చుచేసి వారికి నాణ్యమైన విద్యను భోజనాన్ని అందించడం జరిగిందని వారు గుర్తు చేశారు. నేడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యార్థులు కాస్మోటిక్ చార్జీలు పెంచలేదని సబ్బుకు 50 బట్టలకు 100 ఇస్తామని విద్యార్థులను చిన్నచూపు చూడడం దుర్మార్గకరమన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై అసెంబ్లీలో చర్చించి అన్ని రాజకీయ పార్టీల కమిటీని ఢిల్లీకి తీసుకెళ్లి కేంద్ర ప్రభుత్వ పెద్దలతో మాట్లాడించాలని వారు సూచించారు. ఈ సమావేశంలో సర్పంచులు రాజపేట వెంకటేశ్వర్, బ్యాగరీ నరసయ్య, సోము అశోక్, బీఆర్ఎస్ మండల పార్టీ నాయకులు తాటికొండ రాజశేఖర్ గౌడ్, ఉసిరిక పల్లి శ్రీనివాస్ గౌడ్, డీలర్ శేఖర్, నువ్వుల దశరథ, అశోక్ గౌడ్, నరేందర్, ఆకుల శ్రీనివాస్, ముద్దగాళ్ల లక్ష్మీ నరసయ్య, కుంట లక్ష్మణ్ లాయక్, సాధక్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రెవెన్యూ డివిజన్ సాధించే వరకు విశ్రమించం



**జడ్చర్ల, మార్చి 24 (జనంసాక్షి) :** జడ్చర్లను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించే వరకు తమ పోరాటం ఆపేది లేదని రెవెన్యూ డివిజన్ సాధన సమితి కో-ఆర్డినేటర్లు వడ్త్యావత్ రమేష్ నాయక్, బూర్గుపల్లి కృష్ణ యాదవ్ స్పష్టం చేశారు. మంగళవారం మండల విద్యా వనరుల కేంద్రం ఆవరణలో వారు మాట్లాడుతూ జడ్చర్ల ప్రజల దశాబ్దాల కల అయిన రెవెన్యూ డివిజన్ ఏర్పాటుపై ప్రభుత్వం తాత్సారం చేయడం తగదన్నారు. గత అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఈ అంశాన్ని ప్రస్తావించినప్పుడు, సాధ్యసాధ్యాలను పరిశీలించి డివిజన్ ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి, రెవెన్యూ మంత్రులు హామీ ఇచ్చినా నేటికీ అడుగు ముందుకు పడలేదని విమర్శించారు. జడ్చర్లను రెవెన్యూ డివిజన్‌గా చేయడంతో పాటు నవాబ్‌పేట మండలంలోని కొల్లూర్ గ్రామాన్ని కొత్త మండలంగా మార్చాలని, జడ్చర్ల మండలాన్ని రూరల్, అర్బన్ మండలాలుగా విభజించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లోనే ప్రభుత్వం దీనిపై అధికారిక ప్రకటన చేయాలని, లేని పక్షంలో అసెంబ్లీ ముట్టడికి సిద్ధమని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు వెంకటేష్, గోపాల్, ఆఫ్సర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి




**నారాయణపేట, మార్చి 24 (జనం సాక్షి) :** విద్యార్థులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని నారాయణపేట షి టీం పోలీసు అవగాహన కల్పించారు. మంగళవారం జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా కేంద్రం లోని దయానంద విద్యా మందిర్ పాఠశాలలో షీ టీం పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం పోలీ సు బాలరాజు,చేనప్ప లు మాట్లాడుతూ ముఖ్యంగా బాలికలు తమ భద్రతపై ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, పాఠశాలకు కళాశాలకు వచ్చిపోయే సమయంలో అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పాఠశాల, కాలేజీ, ప్రజా ప్రదేశాల్లో ఎవరైనా అనుమా నాస్పదంగా ప్రవర్తించిన ట్లయితే వెంటనే సమీప పోలీసులకు లేదా షీ టీంకు నంబర్ 8712670398కి సమాచారం ఇవ్వాలని తెలిపారు. సైబర్ నేరాల గురించి కూడా విద్యార్థులకు వివరించారు. సైబర్ నేరాలకు గురైతే 1930కి సమాచారం ఇవ్వాలని తెలిపారు. సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని, వ్యక్తిగత సమాచారాన్ని అనవసరంగా పంచుకోవద్దని సూచించారు. అపరిచితుల నుండి వచ్చే ఫ్రెండ్ రిక్వెస్ట్‌లు, మెసేజ్‌ల విషయంలో జాగ్ర త్తగా ఉండాలని తెలిపారు. అలాగే, ఈవ్ టీజింగ్, వేధిం పులు, బాల్య వివాహాలు, చైల్డ్ అబ్యూస్ వంటి అంశా లపై చట్టపరమైన చర్యలను వివరించి, ఇలాంటి సంఘట నలు ఎదురైనప్పుడు భయ పడకుండా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని విద్యా ర్థులకు ధైర్యం ఇచ్చారు. విద్యార్థులకు అందుబాటులో ఉన్న అత్యవసర హెల్ప్‌లైన్ నంబర్లు 100, 112, 1098 (చైల్డ్ హెల్ప్‌లైన్),181 (మహిళల హెల్ప్‌లైన్) గురించి వివరించారు. ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో వెంటనే ఈ నంబర్లను సంప్ర దించాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు చట్టాలపై అవగాహన,తమ హక్కులు,బాధ్యతల గురించి స్పష్టంగా తెలియజేశారు. ఈ కార్య క్రమంలో షీ టీం పోలీసులు జ్యోతి, కవిత,విద్యార్థులు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమం తర్వాతనే సాగునీటి ప్రాజెక్టులకు మోక్షం

- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**వనపర్తి బ్యూరో, మార్చి 24 (జనం సాక్షి) :** తెలంగాణ ఉద్యమం తర్వాతనే సాగునీటి ప్రాజెక్టులకు మోక్షం వచ్చిందని, తెలంగాణ రాష్ట్ర మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. మంగళవారం నాడు కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పరిధిలోని, గుడిపల్లి రిజర్వాయర్ ను రైతులతో కలిసి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలమూరు బిడ్డ అయి ఉండి,90 శాతం పూర్తయిన పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు, మిగిలిన10 శాతం పనులను పూర్తి చేయలేకపోయారన్నారు. కల్వకుర్తి పరిధిలో పంటలకు, మరో నలభై ఐదు రోజులు నీళ్లు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. శ్రీశైలం నీటిని, చుక్క చుక్క సద్వినియోగం చేసుకోవాలన్నారు. అన్ని ప్రాంతాలకు సమానంగా నీళ్ళు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కల్వకుర్తి మోటర్‌లతో, 240 రోజులపాటు నీటిని పంపింగ్ చేయొచ్చుఅన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్‌ను, అదే లెవెల్‌లో చేపట్టినమన్నారు. శ్రీశైలం లో బురద వచ్చే వరకు నీటిని తోడే అవకాశం ఉంటుందని గుర్తు చేశారు. డెడ్ స్టోరేజ్ వరకు నీటిని పంపింగ్ చేయొచ్చు అన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ జూరాల వద్ద, చేపడితే నీటిని పంపింగ్ చేయలేమని,శ్రీశైలం నుండి నలభై ఐదు రోజుల్లో, తొంబై టీఎంసిలు ఎత్తి పోయవచ్చు అన్నారు. నీళ్ళు లేని చోట పాలమూరు సోర్స్ పెట్టమని అంటారు. నీళ్ళు వున్న శ్రీశైలంను, ఆంధ్రాకు ధార దత్తం చేయడానికి అలా మాట్లాడుతారని దుయ్యబట్టారు. కల్వకుర్తి పంపింగ్ ఇవాల్టి కి కొనసాగుతుందన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ నుండి కూడా, మార్చి ఆఖరు వరకు పంపింగ్ చేయొచ్చుఅని గుర్తు చేశారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ ను పడావు పెట్టిందన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాను సస్యశ్యామలం చేయడం లక్ష్యంగా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టమన్నారు. మాజీ ముఖ్యమంత్రి కె.సి.ఆర్ అసంపూర్తిగా ఉన్న, కె.ఎల్. ఐ ప్రాజెక్ట్ పథకానికి 3వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ఎలక్ట్రో మెకానికల్ వర్క్స్ తన్నల్,కాల్వలు,పవర్ లైన్స్,సర్జ్‌పుల్, పంపు హౌజులు,మోటార్స్ పూర్తి చేసి, 4లక్షల ఎకరాలకు సాగు నీళ్లు, కాల్వల ద్వారా,భూగర్భ జలాల ద్వారా, మరో లక్ష ఎకరాలకు మొత్తం 5లక్షల ఎకరాలకు, సాగు నీళ్లు అందించారన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో మిగిలిన, 35లక్షల ఎకరాల కు సాగు నీళ్లు అందించి, రైతులను రాజులను చేయాలన్న సంకల్పంతో కె.సి.ఆర్ ,నీటి లభ్యత ఉన్న శ్రీశైలం ప్రాజెక్టు దగ్గర పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణం చేపట్టారని నిరంజన్ రెడ్డి అన్నారు. 90శాతం పూర్తి అయిన పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును, తట్టెడు మట్టి తీయకుండా పడావు పెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని విమర్శించారు. 27వేల ఎకరాల భూసేకరణ జరిపి, 32వేలకోట్ల ఖర్చు చేసి, 27వేల కోట్ల రూపాయల బిల్లులు చెల్లించి నిర్మాణం చేపట్టడం జరిగిందని అన్నారు. కేవలం 1000కోట్లు ఖర్చు చేసి 10శాతం పనులు పూర్తి చేయకుండా, కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని, విమర్శించారు. పాలమూరు బిడ్డగా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును పడావు పట్టడమే కాకుండా రేవంత్ దుష్ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. నీటి లభ్యత లేని జూరాల దగ్గర పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణం చేయాలని, చెప్పడం రైతులను మోసం చేయడం కోసమేనని నిరంజన్ రెడ్డి దుయ్యబట్టారు. నిరంజన్ రెడ్డి వెంట గట్టు యాదవ్ వాకిటి శ్రీధర్, నందిమల్ల అశోక్, భీమయ్య,సురేందర్ రెడ్డి, శివరామ్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, రఘుపతి రెడ్డి, వనం.రాములు, పృథ్వీ రాజ్, బి.బాలరాజు, వేణు యాదవ్, తిరుపతయ్య, మాణిక్యం, ధర్మా నాయక్, మురళీ సాగర్, ప్రేమ్‌నాథ్ రెడ్డి, సూర్యవంశం గిరి, ఇమ్రాన్, హేమంత్ ముదిరాజ్, స్వాతి హరిబాబు,బాబు నాయక్, తదితరులు ఉన్నారు.

## ప్రత్యేక ఓటర్ నమోదుకు బూత్ లెవల్ ఏజెంట్లను నియమించాలి

- జిల్లా కలెక్టర్ హైమావతి




**సిద్దిపేట బ్యూరో, మార్చి 26 (జనంసాక్షి) :** ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించేందుకు త్వరగా బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించుకోవాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి కే. హేమావతి అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం పై చర్చించి తగు సూచనలు చేశారు. ఓటరు నమోదు పరిక్రియలో బూత్ లెవెల్ అధికారులు మరియు బూత్ లెవెల్ ఏజెంట్ల పాత్ర చాలా ముఖ్యమైనదని అన్నారు. ప్రత్యేక ఓటర్ నమోదు ప్రక్రియ త్వరలో ప్రారంభం కానున్నందున ఓటర్ నమోదు ప్రక్రియ వేగవంతంగా జరగాలంటే తప్పనిసరిగా రాజకీయ పార్టీల బూత్ లెవెల్ ఏజెంట్లు, ఎన్నికల బూత్ లెవెల్ అధికారులతో కలిసి ఇంటింటికి వెళ్లి పరిశీలించవలసి ఉంటుందని 2002 ఓటర్ జాబితా మరియు 2025 ఓటర్ జాబితా సరిపోల్చుకొని ఓటర్ జాబితాలో తీసివేతలు మరియు కొత్త ఓటర్ నమోదు కు సంబంధించిన ప్రక్రియ వేగవంతం చేయవలసి ఉన్నందున ఆయా రాజకీయ పార్టీలు త్వరగా బూతు లెవల్ ఏజెంట్లను నియమించుకోవాలని అన్నారు. అలాగే రాజకీయ పార్టీల ప్రతినిధుల అభ్యర్థన మేరకు బూత్ లెవెల్ ఏజెంట్లకు, బూత్ లెవల్ అధికారులకు శాసనసభ నియోజకవర్గాల వారీగా ప్రత్యేక ఓటర్ నమోదు పై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు .ఈ కార్యక్రమంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు బిఆర్ఎస్ మోహన్ లాల్, బిజెపి భైరీ శంకర్, కాంగ్రెస్ అనిల్ కుమార్, ఎఐఎంఐఎం మునీర్, కలెక్టరేట్ ఎలక్షన్స్ సూపరింటెండెంట్ బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు..



**పటాన్‌చెరు, మార్చి 24 (జనంసాక్షి) :** పటాన్చెరు నియోజకవర్గ పరిధిలో అర్హులైన ప్రతి ఒక్కరికి సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని లకడారం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులకు ప్రొసిడింగ్ పత్రాలతో పాటు.. గృహ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్లు లేని నిరుపేదలకు సొంత స్థలం ఉంటే ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తూ సొంతింటిని నిర్మించడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం లక్ష్యమని తెలిపారు. నియోజకవర్గం వ్యాప్తంగా 3500 ఇల్లు మంజూరు అయ్యాయని తెలిపారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన వారిని గుర్తించి లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. పూర్తి పారదర్శకతతో రాజకీయాలకు అతీతంగా అర్హులకే వీటిని కేటాయించడం జరిగిందని స్పష్టం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని దుర్వినియోగం చేయకుండా ఇళ్లను నిర్మించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇళ్ల కోసం దళారులను ఆశ్రయించి మోసపోవద్దని కోరారు. ఇళ్ల నిర్మాణ దశకు అనుగుణంగా నిధులు విడుదల అవుతాయని తెలిపారు. నియోజకవర్గ పరిధిలో ఇల్లు లేని కుటుంబాలు వేల సంఖ్యలో ఉన్నాయని.. ఇందుకు అనుగుణంగా ఇళ్ల కేటాయింపును పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సుమలత, మున్సిపల్ కమిషనర్ వెంకట కిషన్, స్థానిక కౌన్సిలర్లు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీవీఆర్ఐటీలో ఘనంగా 'హ్యాక్‌ఫినిటి 2026' హ్యాకథాన్ ప్రారంభం

- పాల్గొన్న 126 జట్లు 500 మంది విద్యార్థులు




**నర్సాపూర్, మార్చి 24 (జనం సాక్షి) :** నర్సాపూర్ సమీపంలోని బి.వి.రాజు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డేటా సైన్స్ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం, 24 గంటల జాతీయ స్థాయి హ్యాకథాన్ అయిన హ్యాక్‌ఫినిటీ 2026ను విజయవంతంగా ప్రారంభించడం జరిగింది. ఉదయం 10 గంటలకు ప్రారంభమై, దేశం నలుమూలల నుంచి వచ్చిన 126 జట్లకు చెందిన సుమారు 500 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ హ్యాకథాన్ యువ సాంకేతిక నిపుణుల్లో సృజనాత్మకత, ఆవిష్కరణాత్మక ఆలోచన సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. ముఖ్య అతిథిగా యునైటెడ్ హెల్త్ గ్రూప్‌లో అసోసియేట్ డైరెక్టర్‌గా ఉన్న యుగ్ మాలిక్ , క్వెస్ట్ డయాగ్నస్టిక్స్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజినీరింగ్ డైరెక్టర్‌గా ఉన్న ప్రవీణ్ కుమార్ నంది పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిశ్రమ అకాడమిక్ రంగాలకు చెందిన జ్యూరీ సభ్యులు విద్యార్థులకు అనుభవాత్మక విద్య పరిశ్రమ ఆధారిత నైపుణ్యాల అభివృద్ధి పట్ల బి వి ఆర్ ఐటి యొక్క కట్టుబాటును ప్రతిబింబిస్తుందిని. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆవిష్కరణాత్మక ఆలోచనను పెంపొందించి, భవిష్యత్తులో వాస్తవ సమస్యలను ఎదుర్కొనేందుకు సిద్ధం చేస్తాయని వారు తెలిపారు. సంస్థ అకాడమిషియన్లు, పరిశ్రమ నిపుణులు విద్యార్థులను హృదయపూర్వకంగా ఆహ్వానిస్తూ, సాంకేతిక రంగ భవిష్యత్తును నిర్మించడంలో సహకార ఆవిష్కరణ ఎంతో ముఖ్యమని తెలియజేసింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ ప్రిన్సిపాల్ సంజయ్ దుబే దశరథ రామయ్య అమరేందర్ రెడ్డి అభయ్ కుమార్ ఉషశ్రీ కుమారి శ్రావ్య అభిషేక్ రాథోడ్ పాల్గొన్నారు.

# విద్యారంగంపై ప్రభుత్వం నిర్లక్ష్యం

- విద్యకు ప్రాధాన్యత లేని బడ్జెట్
- విద్యా కమిషన్ సిఫారసు మరచిన ప్రభుత్వం
- టీపీటీఫ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు నిరసన
- టీపీటీఫ్ నాయకులు లక్ష్మయ్య యాదవ్, సోమశేఖర్




**సంగారెడ్డి, మార్చి 24 (జనం సాక్షి) :** రాష్ట్ర బడ్జెట్‌లో ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేసిందని టిపిటిఎఫ్ సంఘం నాయకులు మండిపడ్డారు. మంగళవారం టీపీటీఫ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు. నిరసన కార్యక్రమానికి ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్ష్మయ్య యాదవ్, జిల్లా అధ్యక్షులు సోమశేఖర్, ప్రధాన కార్యదర్శి అనుముల రామచందర్ మాట్లాడుతూ... రాష్ట్ర బడ్జెట్ లో ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని మండిపడ్డారు. విద్యకు ఎలాంటి ప్రాధాన్యత లేకుండా బడ్జెట్ కేటాయించడం ఏమిటని వారు ప్రశ్నించారు. 20 శాతం నిధులు కేటాయించాలని విద్యావేత్తలు, ఉపాధ్యాయ లోకం కోరుకుంటుందని కనీసం 18 శాతం ఇవ్వాలని విద్యా కమీషన్ సిఫారసు చేసినప్పటికీ 15 శాతం కేటాయిస్తామని ప్రభుత్వ మేనిఫెస్టోలో ప్రకటించిందన్నారు. కానీ ప్రభుత్వం కేవలం 8.22 శాతం మాత్రమే కేటాయించి ప్రభుత్వం విద్యా రంగాన్ని విస్మయానికి గురి చేసిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రవేశ పెట్టిన రూ. 3,24,234 లక్షల కోట్ల బడ్జెట్ లో విద్యా శాఖకు రూ. 64 వేల కోట్లు కేటాయించాల్సిందిపోయి రూ. 26,674 కోట్లు కేటాయించడం ప్రభుత్వ సవతి ప్రేమ కనపడుతుందని అన్నారు. ప్రాథమిక పాఠశాలల్లో ప్రి ప్రైమరీ తరగతుల నిర్వహణ, ప్రాథమిక నుండి ఇంటర్ వరకు బ్రేక్ ఫాస్ట్, విద్యార్థుల కిట్ లాంటి పథకాలను ఈ విద్యా సంవత్సరం నుండి ప్రవేశపెట్టడం ఎలా సాధ్యమవుతుందని అన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ళు, స్కిల్ యూనివర్సిటీ, పబ్లిక్ స్కూళ్ళ ఏర్పాటు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. తక్కువ బడ్జెట్ తో గొప్ప గొప్ప పథకాలు అమలు అసాధ్యమన్నారు. ఫలితంగా పేద పిల్లలు విద్యకు దూరమవుతారు. ప్రస్తుత బడ్జెట్‌లో గత సంవత్సర కేటాయింపులకు కేవలం 0.63 శాతం మాత్రమే పెంచి కేటాయింపులను 8.2 శాతానికి కుదించడం జరిగిందన్నారు. విద్యా వ్యవస్థను సమూలంగా మారుస్తామని అట్టహాసంగా ప్రకటిస్తూ, ఉన్న స్కూళ్లను బలోపేతం చేయడం విస్మరించి ఇంటిగ్రేటెడ్ స్కూలంటూ, పబ్లిక్ స్కూలంటూ విద్యా కమిషన్ రిపోర్ట్ వచ్చిన తరుణంలో దిగువ స్థాయిలో విద్యా రంగానికి కేటాయింపులు జరపడం గర్హనీయమన్నారు. ఈ బడ్జెట్ వల్ల విద్యారంగం మరింత కునారిల్లి పేదలు నాణ్యమైన విద్యను పొందలేని పరిస్థితులు ఉత్పన్న మవడమే కాకుండా, అరకొర వసతులతో ఉన్న పాఠశాల వ్యవస్థ, మరింత దుర్భర స్థితిలోకి నెట్టివేయబడుతుందని అన్నారు. నూతన జిల్లాలకు జిల్లా విద్య శాఖ అధికారులు నియమించాలని, ఆంగ్ల భాష ప్రావీణ్యంకై జిల్లా విద్యా శిక్షణ కేంద్రాలలో ఇ.ఎల్. టి .సి. సెంటర్ లను బలోపేతం చేయాలి. డైట్, బీఈడీ కాలేజీలలోని ఖాళీలను భర్తీ చేయకుండా నాణ్యమైన విద్య అందదనే విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఆ దిశగా అడుగులు వేయాలంటే మొత్తం బడ్జెట్ కేటాయింపుల పైననే ఆధారపడుతుందన్నారు. ఈ బడ్జెట్లో విద్యారంగానికి 20 శాతం నిధులు కెటాయింపులు జరుపాలని, రిటైర్డ్ టీచర్ల పెన్షనరీ ప్రయోజనాలు, పెండింగ్ బిల్లులను ఏక మొత్తంలో విడుదల చేయాలని, టీచర్ల పెండింగు బిల్లులు, పీఆర్సీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించి, కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి మెమోరాండం సమర్పించడం జరిగిందన్నారు. నిరసన కార్యక్రమంలో సంఘం నాయకులు సంజీవయ్య, అశోక్ కుమార్, బాణోత్ రవీందర్, విజయ్ భాస్కర్, భాస్కర్, వెంకటరాజయ్య, మల్లికార్జున్, మాధురి, వాసవి, వసంత, సంధ్య, హిమబిందు, ఆదిరాజ్, చంద్రమోహన్, నర్సింలు, కంరొద్దీన్, మేకల శ్రీనివాస్, రాంతీర్థ్ నర్సింలు, సంతోష్ కుమార్, శివశంకర్, యాదగిరి, రవీందర్, సురేష్, సిద్దేశ్వర్, పుండరీకం, రాజశేఖర్, నీలి లక్మన్, ఆనందం, వాసీమ్, గోవర్ధన్, ఫారూఖ్, సర్ఫరాజ్, చంద్రమోహన్, రాంచందర్, శ్రీకాంత్, సంగారెడ్డి, సామెల్, మల్లప్ప మొదలగువారు పాల్గొన్నారు.

# టీబీపై పోరాటం మన అందరి బాధ్యత

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి): ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉంటేనే దేశం బలంగా ఉంటుందనీ, టీబీపై పోరాటం మన అందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. మంగళవారం ప్రపంచ టీబీ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో వైద్య ఆరోగ్య శాఖ ద్వారా ఏర్పాటు చేసిన టీబీ దినోత్సవంలో మున్సిపల్ కార్మికులకు ఏర్పాటు చేసిన ఉచిత టీబీ స్క్రీనింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ టీబీపై ప్రతి ఒక్కరూ అవగాహన పొందాలని సూచించారు. ప్రభుత్వం టీబీ నిర్మూలనకు అనేక కార్యక్రమాలు చేపట్టిందని ముఖ్యంగా టీబీ రహిత తెలంగాణ కోసం మన జిల్లాకు మొబైల్ ఎక్సరే మిషన్‌ను అందించడం జరిగిందని అన్నారు. జిల్లాలో టీబీ నిర్మూలనకు 35 గ్రామాలను గుర్తించి ఆయా గ్రామాలలో మొబైల్ ఎక్సర్ ద్వారా ప్రతి ఒక్కరికి స్క్రీనింగ్ చేపట్టి 6 నెలల పాటు చికిత్స అందించడం జరుగుతుందని తెలిపారు. లక్షణాలు గుర్తించిన వ్యక్తులకు ఉచిత వైద్య సేవలతో పాటు పోషణ కిట్లను సైతం అందించడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ కార్మికులు, ఆశా కార్యకర్తలు ప్రజల ఆరోగ్య పరిరక్షణలో సైనికులని అభినందించారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి కార్యాచరణలో భాగంగా మున్సిపల్ కార్మికులకు, ఆశా సిబ్బందికి ప్రత్యేకంగా వైద్య శిబిరం నిర్వహించి ఆరోగ్య పరీక్షలు నిర్వహిం చాలని జిల్లా వైద్యాధికారిని, మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య మాట్లాడుతూ క్షయ వ్యాధిసోకిన వ్యక్తులను గుర్తించి వైద్య సేవలు అందించి పరిపూర్ణ ఆరోగ్య వంతులుగా మార్చాలని తెలిపారు. వైద్యసేవలు అందించే వైద్య సిబ్బంది ప్రజలకు దేవుళ్ళతో సమానమని తెలిపారు. అనంతరం మొబైల్ ఎక్స్ రే ద్వారా మున్సిపల్ కార్మికులకు ఛాతీ ఎక్స్ రే తీయు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య సైతం ఎక్స్ రే తీపించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా మధుసూదన్, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, వైద్యులు డా. ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలి

- పిల్లలకు డైట్ మెనూ ప్రకారం ఆహారం అందించాలి
- షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలి
- కురవి మండలంలో విస్తృతంగా పర్యటించి ఆకస్మిక తనిఖీలు చేసిన
- జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



మహబూబాబాద్ బ్యూరో, మార్చి 24(జనం సాక్షి): మంగళవారం జిల్లా కలెక్టర్ కురవి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలోని కిచెన్ షెడ్, డైనింగ్ హాల్, టాయిలెట్స్ తరగతి గదులు పరిసరాలను పరిశీలించారు. విద్యార్థిని, విద్యార్థులకు ప్రభుత్వం కల్పించే కామన్ డైట్ మెనూ పక్కాగా అమలు చేయాలని, ప్రతిరోజు అందించే ఆహారంలో నాణ్యత, ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని, షెడ్యూలు ప్రకారం పిల్లలకు, సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించాలని, పాఠశాల ఆవరణంలోని పెండింగ్ లో ఉన్న టాయిలెట్, కిచెన్ షెడ్, వివిధ అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సబ్ సెంటర్ల ద్వారా ప్రజలకు సీజనల్ వ్యాధుల ప్రబలకుండా షెడ్యూల్ ప్రకారం నిర్వహించవలసిన ఆరోగ్య కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని, కావలసినన్ని మెడిసిన్స్ సిద్ధంగా ఉంచుకోవాలని, వేసవికాలం నేపథ్యంలో తగిన ఏర్పాట్లను చేయాలని ప్రజలకు వేసవి తీవ్రత ఆరోగ్య స్థితిగతులపై అవగాహన కల్పించాలన్నారు. మండల పరిధిలో ఉన్నటువంటి వసతి గృహాలు పాఠశాలలలో వైద్య పరీక్షలు షెడ్యూల్ ప్రకారం నిర్వహించి అట్టి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. పాఠశాల, వైద్యశాల తదితర ప్రదేశాలలో నిత్యం పరిశుభ్రంగా ఉంచుకొని సానిటేషన్ నిర్వహించాలని సూచించారు. మండలంలోని మొగిలిచర్ల గ్రామంలో మంజూరు అయిన 18 ఇందిరమ్మ ఇండ్ల లో ఇప్పటివరకు 10 స్లాబ్ లెవెల్, జగ్గయ్య తండాలో 15 మంజూరు కాగా అందులో 9 స్లాబ్ లెవెల్ పూర్తి అయ్యాయని మిగతా ఇంటి నిర్మాణం కోసం సంబంధిత అసిస్టెంట్ ఇంజనీర్స్ పంచాయతీరాజ్ రెవెన్యూ సిబ్బంది లబ్ధిదారులకు అవగాహన మోటివేషన్ చేసి ఇండ్ల నిర్మాణం పూర్తి చేయాలని, పూర్తిచేసిన లెవెల్ వరకు ఆన్లైన్ ద్వారా నమోదు చేసి డబ్బులు త్వరగా వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లావ్యాప్తంగా ఉన్నటువంటి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులలో వేగం పెంచాలని సాధ్యమైనంత త్వరగా వారికి ఇండ్ల నిర్మాణానికి సహకరించి, మెటీరియల్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, వసతి గృహాలు, విద్యాసంస్థలను అధికారులు తనిఖీ చేసి కామన్ డైట్ మెనూ, విద్య ఆరోగ్యం సానిటేషన్ తదితర అంశాలపై దృష్టి పెట్టి ఎలాంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కలెక్టర్ వెంట హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ హనుమ నాయక్, కురవి తహసిల్దార్ విజయ, ఎంపీడీవో కె.వీరబాబు, మండల విద్యాశాఖ అధికారి బలోజీ తదితరులు ఉన్నారు.

# ముఫ్త్ బిజిలి యోజన ద్వారా సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల ప్రతినిధి ,మార్చి 24, (జనంసాక్షి) : ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకం ద్వారా దేశవ్యాప్తంగా 1 కోటి కుటుంబాలకు లబ్ధి చేకూర్చి విద్యుత్ బిల్లులను తగ్గించడమే లక్ష్యంగా సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన ప్రచార వాహనాన్ని రెడ్ కో ఆదిలాబాద్ డి.ఎం. ఎల్. శ్రీనివాస్, టి జి ఎన్ పి డి సి ఎల్ ఎస్.ఈ. రాజన్న ఇతర అధికారులతో కలిసి ప్రారంభించి కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముఫ్త్ బిజిలి యోజన పథకం ద్వారా గృహ విద్యుత్ వినియోగదారులు తమ ఇండ్ల రూఫ్ టాప్ పై సోలార్ ప్లాంట్ ను ఏర్పాటు చేసుకుని ప్రతి నెల 360 యూనిట్ల వరకు విద్యుత్ పొందవచ్చని తెలిపారు. దేశవ్యాప్తంగా 1 కోటి కుటుంబాలకు లబ్ధి చేకూర్చడమే లక్ష్యంగా పథకం అమలు చేయడం జరుగుతుందని, 1 కిలో వాట్ కు 30 వేల రూపాయలు, 2 కిలోవాట్లకు 60 వేల రూపాయల రాయితీ కాగా 18 వేల రూపాయల వరకు ప్రతి కిలోవాట్ కు, జి.హెచ్.ఎస్./ఆర్.డబ్ల్యూ.ఎ. (సాధారణ సౌకర్యాలు, ఈ.వి. చార్జింగ్) కోసం 500 కిలోవాట్ల వరకు రాయితీ అందుబాటులో ఉంటుందని, 3 కిలోవాట్లు అంతకంటే ఎక్కువ విద్యుత్తుకు 78 వేల రూపాయలు కాగా రాయితీ మొత్తం నేరుగా వినియోగదారుల బ్యాంకు ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. సోలార్ ద్వారా నెలవారి వినియోగం, విద్యుత్ బిల్లులు, కాలుష్యం తగ్గించుకోవచ్చని తెలిపారు.

# జనగణనలో టెక్నికల్ అసిస్టెంట్లదే కీలకపాత్ర

- హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి
- టెక్నికల్ అసిస్టెంట్లకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్



హనుమకొండ ప్రతినిధి, మార్చి 24 (జనంసాక్షి) : జన గణన చేయడంలో టెక్నికల్ అసిస్టెంట్లదే కీలక పాత్ర అని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. మంగళవారం వరంగల్ ఎంజీఎం సర్కిల్ లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ బాలికల కళాశాలలో మే నెలలో చేపట్టనున్న జనగణన కార్యక్రమానికి సెన్సస్ చార్జ్ క్లర్కులు, టెక్నికల్ అసిస్టెంట్లకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ మే నెల 11 నుండి జనగణన ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. జిల్లాలో జనగణన పూర్తి చేసేందుకు అదనంగా టెక్నికల్ అసిస్టెంట్లను పిలిచామని తెలిపారు. జన గణనకు సంబంధించిన అంశాల పట్ల మూడు రోజులపాటు అవగాహన కల్పించి తుది పరీక్ష నిర్వహించి ఎంపిక చేస్తామన్నారు. పరీక్ష ఆధారంగా ఎంపిక చేసిన వారిని మండలాలకు కేటాయిస్తామన్నారు. మూడు రోజుల పాటు నిర్వహించే శిక్షణ కార్యక్రమంలో జన గణనకు సంబంధించిన అన్ని అంశాలపై అవగాహ నను పెంపొందించుకోవాల న్నారు. సిఎంఎస్ఎస్ పోర్టల్ లో జన గణనకు సంబంధిం చిన వివరాలను ఎలా నమోదు చేయాలి, తదితర అంశాలను జాగ్రత్తగా పరిశీలిం చాలన్నారు. జనగణనకు సంబంధించిన అన్ని అంశాల పట్ల క్లర్కులు, టెక్నికల్ అసిస్టెంట్లు పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలన్నారు. శిక్షణలో అందించే మెటీరియల్ ను పరిశీలించాలన్నారు. జనగణన నవీకరణ జాగ్రత్తగా చేయాలన్నారు. ఈ సందర్భంగా జనగణన జాయింట్ డైరెక్టర్ సుబ్బరాజు, హనుమకొండ జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి సత్యనారాయణ రెడ్డి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ సిటీ ప్లానర్ రవీంద్ర రాడేకర్, ఎస్ ఓ రాం దయాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారుల విస్తరణలో భూ సేకరణ త్వరగా పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల ప్రతి నిధి, మార్చి 24, (జనంసాక్షి) : జిల్లాలో జాతీయ రహదారుల విస్తరణలో భాగంగా చేపట్టిన భూసేకరణకు సంబంధించి దరఖాస్తుల పరిష్కారం పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని రాజస్వ మండల అధికారి కార్యాలయాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రావు తో కలిసి సందర్శించి దరఖాస్తుల పరిష్కారం వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... అభివృద్ధిలో భాగంగా భారత జాతీయ రహదారుల సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలో చేపట్టిన 63, 163జి రహదారుల ఏర్పాటులో భాగంగా జిల్లాలోని ప్రాంతాలకు సంబంధించిన దరఖాస్తుల పరిష్కార చర్యలను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు.

# వార్షిక ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించేలా కృషి చేయాలి

- ఏరియా సింగరేణి జిఎం శ్రీనివాస్



శ్రీరాంపూర్ (జనంసాక్షి) : ఆర్థిక సంవత్సరం ముగుస్తున్న నేపథ్యంలో 100% వార్షిక ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించేలా సమిష్టిగా కృషి చేయాలంటూ ఆర్కే 5 గని అధికారులకు శ్రీరాంపూర్ ఏరియా సింగరేణి జీఎం మునిగంటి శ్రీనివాస్ దిశానిర్దేశం చేశారు.మంగళవారం అధికారులతో కలిసి ఆర్కే 5 ఇంక్లైన్ గని అండర్‌గ్రౌండ్‌లో పని ప్రదేశాలలో ఉత్పత్తి తీరుతెన్నులు జిఎం పరిశీలించారు. గనిలోని 5వ సీమ్ డెవలప్మెంట్ డిస్ట్రిక్ట్‌ను పరిశీలించి రక్షణతో కూడిన నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి సాధన కోసం అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.గని నిర్వహణ,రక్షణతో కూడిన ఉత్పత్తి లక్ష్యాల సాధన,భద్రతా ప్రమాణాలపై గని అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఎత్తు తక్కువ సీమ్ లు అయినప్పటికీ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటికే 95 శాతం ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుకోవడం అభినందనీయమని, మిగిలిన కొద్ది రోజుల్లో నూటికి నూరు శాతం వార్షిక ఉత్పత్తి సాధన దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. 5వ సీమ్ నార్త్ సైడ్ లో మరింత బొగ్గు వెలికితీసే అవకాశం ఉండటం ద్వారా గని జీవితకాలం మరో రెండు,మూడేళ్లు పెరిగే అవకాశం ఉందని,అధికారులు కార్మికులు సమన్వయంతో పనిచేసి ఆర్కే-5 కి పూర్వవైభవం తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ ఏజెంట్ ఎన్. శ్రీధర్, గ్రూప్ ఇంజనీర్ భట్టాచార్య,మేనేజర్ సుధీర్ కుమార్ ఝా,రక్షణ అధికారి శివయ్య,ఇంజనీర్ శ్యామ్ కుమార్, సర్వేయర్ సంపత్,మైనింగ్ స్టాఫ్,సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# నిర్మాణాలు పూర్తయిన ఇందిరమ్మ ఇండ్లను గృహప్రవేశాలకు సిద్ధం చేయాలి

- జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణపు పనులను మరింత వేగవంతంగా పూర్తి చేయాలి
- వచ్చే వర్షాకాలం నాటికి మొక్కలు సిద్ధం చేయాలి
- అంగన్వాడీ విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలి



గోవిందరావుపేట (జనంసాక్షి) : నిర్మాణాలు పూర్తయిన ఇందిరమ్మ ఇండ్లను గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని, వివిధ దశలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణపు పనులను మరింత వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. మంగళవారం మండలంలోని ఎన్టీఆర్ కాలనీలో వివిధ దశ లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పరిశీలించారు. అనంతరం మండల కేంద్రంలోని నర్సరీని, అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండల కేంద్రం లో ఇందిరమ్మ పథకం కింద నిర్మిస్తున్న మొత్తం ఇండ్లు, ఇప్పటి వరకు ప్రారంభించినవి, ప్రారంభానికి సిద్ధంగా ఉన్న ఇండ్లు, మిగిలినవి ఏ.ఏ దశలో ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. నిర్మాణాలు పూర్తయి ప్రారంభానికి సిద్ధంగా ఉన్న ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయాలని సూచించారు. ఇంటి నిర్మాణానికి అవసరమైన మెటీరియల్ ను లబ్ధిదారు లకు తక్కువ ధరకు ఇప్పించి ఇండ్ల నిర్మాణపు పనులు త్వరగా పూర్తి అయ్యేలా కృషి చేయాలన్నారు. ఇప్పటి వరకు నిర్మాణం అయినంత వరకు లబ్ధిదారుల అకౌంట్ లలో డబ్బులు జమ అవుతు న్నాయా అని ఆరా తీశారు. వివిధ దశలో మిగిలి ఉన్న నిర్మాణ పనులను కూడా పూర్తి చేస్తే చివరి బిల్లు కూడా వస్తుందని త్వరగా పూర్తి చేసుకొని గృహ ప్రవేశాలు చేపట్టాలన్నారు.

# నూతన డీసీసీ ప్రధాన కార్యదర్శి జునైద్ మెమన్‌కు సన్మానం



నిర్మల్ బ్యూరో, మార్చి 24 (జనంసాక్షి) : నిర్మల్ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, కార్య కర్తలు నూతనంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన జునైద్ మెమన్‌ను మంగళవారం అభినందిస్తూ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన, మాజీ డీసీసీ అధ్యక్షులు, నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కూచాడి శ్రీహరి రావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ సోమ్ భీంరెడ్డిలను అలాగే నిర్మల్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ అర్జుమాంద్ అలీని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు అతీక్ అహ్మద్, జిల్లా అధికార ప్రతినిధి కొట్టె శేఖర్, నిర్మల్ మార్కెట్ చైర్మన్ భీమ్ రెడ్డి, భైన్సా మార్కెట్ చైర్మన్ ఆనంద్ రావు పటేల్, పీసీసీ మైనారిటీ ప్రధాన కార్యదర్శి అజర్ హుస్సేన్, నిర్మల్ పట్టణ అధ్యక్షులు, మున్సిపల్ కౌన్సిలర్ నాందేడప్పు చిన్ను, మైనార్టీ పట్టణ అధ్యక్షులు మతిన్, మున్సిపల్ కౌన్సిలర్లు ఇమ్రాన్ ఉల్లాహ్, ఇర్ఫాన్ అలీ, రఫీ దాదా, జకీర్ అహ్మద్ పాల్గొన్నారు.

# పాలకుర్తి అభివృద్ధికి నిధులివ్వండి సారూ

- సీఎం రేవంత్ రెడ్డిని కోరిన ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



పాలకుర్తి, మార్చి 24(జనంసాక్షి): పాలకుర్తి నియోజకవర్గంలో చేపట్టే పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరి చేయాలని మంగళవారం హైదరాబాద్ లోని క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీరెడ్డిలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గం అభివృద్ధికి నిధులు కెటాయించాలని కోరగానే సీఎం రేవంత్ రెడ్డి సానూకూలంగా స్పందించారని ఆమె తెలిపారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల అభివృద్ధికి నిధులు మంజూరి చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చినట్లు ఆమె తెలిపారు.

# జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగపరుచుకోండి

- వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు వి.బి.నిర్మలా గీతాంబ, జి.యల్.శ్రీదేవి
- ఈనెల 28న జాతీయ లోక్ అదాలత్




వరంగల్ బ్యూరో, మార్చి 24 (జనం సాక్షి) : వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నిర్వహించిన మీడియా సమావేశంలో వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు వి.బి. నిర్మలా గీతాంబ, జి.యల్.శ్రీదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తులు మాట్లాడుతూ "రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలను అనుసరించి ఈనెల 28 శనివారం రోజున జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం వరంగల్, హనుమకొండ జిల్లా కోర్టు మరియు నర్సంపేట, పర్కాల కోర్టులలో నిర్వహించతలపెట్టామని తెలియజేశారు.ఈ జాతీయ లోక్ అదాలత్ విజయవంతం చేయడం కొరకు వరంగల్, హనుమకొండ జిల్లాల వివిధ న్యాయమూర్తులతో, పోలీసు, రెవెన్యూ అధికారులతో, వరంగల్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు, ఇన్సూరెన్స్ సంబంధ, చిట్ ఫండ్ కంపెనీ మరియు బ్యాంకు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ జాతీయ లోక్ అదాలత్ లో రాజీ పడదగు క్రిమినల్, సివిల్, వివాహ /కుటుంబ తగాదా కేసులు, మోటార్ వెహికల్ యాక్ట్, బ్యాంకు, చిట్ ఫండ్, ఎక్సైజ్ కేసులు, ఎలక్ట్రిసిటీ సంబంధ కేసులను, రాజీ పడదగు ఇతర కేసులు పరిష్కరించుటకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కనుక ఇన్సూరెన్స్ బ్యాంకు మరియు చిట్ ఫండ్ అధికారులు కోర్టులలో పెండింగ్ లలో ఉన్న తమ తమ కేసులను అధిక సంఖ్యలో పరిష్కరించుకొని లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని కోరారు. కోర్టులలో లేని కేసులను ప్రీ- లిటిగేషన్ ద్వారా న్యాయసేవాధికార సంస్థ లో పరిష్కరించుకోవాలని తెలిపారు. ప్రి-లిటిగేషన్ కేసుల విషయాలలో న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శిని సంప్రదించాలని తెలిపారు. ఇన్సూరెన్స్, బ్యాంక్ మరియు చిట్ ఫండ్ కేసుల పరిష్కారం కొరకు ఏవైనా సలహాలు, సూచనలు అవసరమైనట్లయితే న్యాయసేవాధికార సంస్థ ను నేరుగా సంప్రదించి, ఉచిత సలహాలు పొందవచ్చునని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకుని, ఎక్కువ కేసులు పరిష్కరించబడుటకు న్యాయవాదులు, చిట్ ఫండ్, బ్యాంకు ఇన్సూరెన్స్ అధికారులు సహకరించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇప్పటివరకు వరంగల్ జిల్లా వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ లో గుర్తించబడిన కేసులలో మొత్తం 1056 రాజీపడదగు పెండింగ్ కేసులలోని కక్షిదారులకు నోటీసులు జారీ చేసి రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవాలని విజ్ఞప్తి చేశాం. వీటిలో క్రిమినల్ - 608, ఎన్.ఐ.యాక్ట్ - 150, ఎం.ఎ.సి.టి.- 47, మనీ రికవరీ-13, అదర్ సివిల్ -28, మరియు ఎలక్ట్రిసిటి కేసులు- 210, బ్యాంక్ ప్రీ-లిటిగేషన్ కేసులు - 1500, బి.ఎస్.యన్.ఎల్. ప్రీ-లిటిగేషన్ కేసులు-150 అని తెలిపారు. ఈ కేసులను పరిష్కరించుటకు వరంగల్ జిల్లాలో-09, నర్సంపేట మండల కోర్టులో-02 బెంచీలను ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు. ఇప్పటివరకు హనుమకొండ జిల్లా వ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ లో గుర్తించబడిన కేసులలో మొత్తం 751 రాజీపడదగు పెండింగ్ కేసులలోని కక్షిదారులకు నోటీసులు జారీ చేసి రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవాలని విజ్ఞప్తి చేశాం. వీటిలో క్రిమినల్ - 555, ఎన్.ఐ.యాక్ట్ - 68, ఎం.ఎ.సి.టి.- 46, వివాహ సంబంధ కేసులు-38, మనీ రికవరీ-05, సివిల్ -39, మరియు బ్యాంక్ ప్రీ-లిటిగేషన్ కేసులు - 3164, బి.ఎస్.యన్.ఎల్. ప్రీ-లిటిగేషన్ కేసులు-225 అని తెలిపారు. ఈ కేసులను పరిష్కరించుటకు హనుమకొండ జిల్లాలో 8, పర్కాల మండల కోర్టులో-02 బెంచీలను ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు.కావున కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకునేలా సహకరించాలని కోరారు. జాతీయ లోక్ అదాలత్ లో అధిక కేసుల పరిష్కారానికి ప్రి-లోక్ అదాలత్ ను న్యాయ సేవాధికార సంస్థ, వరంగల్ ఆధ్వర్యంలో ప్రారంభించామని తెలిపారు. ఈ ప్రి-లోక్ అదాలత్ కక్షిదారుల కేసును ఇరుపక్షాల అంగీకారంతో రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవడానికి సులభతరం అవుతుందని భావిస్తున్నాము. రాజీ పడదగు కక్షిదారులు తమ వీలును బట్టి తమ కేసులను సాయంత్రం 5.00 గంటలలోపు రాజీ కుదుర్చుకునేలా ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయ సేవాధికార సంస్థ, కార్యదర్శులు యం.సాయి కుమార్, జి.రామలింగం పాల్గొన్నారు.

# కొత్తకొండ వీరన్న హుండీ ఆదాయం రూ.11.50 లక్షలు



భీమదేవరపల్లి:మార్చి 24(జనం సాక్షి) : మండలంలోని కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానంలో మంగళవారం హుండీ లెక్కింపు కార్యక్రమం భక్తి శ్రద్ధల మధ్య నిర్వహించారు.ఈ కార్యక్రమం వరంగల్ జిల్లా ఇన్స్పెక్టర్ అనిల్, దేవస్థానం ఈఓ కిషన్ రావు సమక్షంలో జరిగింది. హుండీ లెక్కింపులో మొత్తం రూ.11,50,385 ఆదాయం లభించింది. ఇందులో నోట్లు రూ.10,47,020 కాగా, నాణేలు రూ.1,03,365 వచ్చాయి. అదనంగా 15 విదేశీ కరెన్సీ నోట్లు కూడా లభించాయి. భక్తులు సమర్పించిన వెండి,బంగారం తిరిగి హుండీలోనే ఉంచినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు,హరి హర సేవా సమితి హన్మకొండ, శ్రీనివాస సేవా సమితి హన్మకొండ,సరస్వతి సేవా సమితి కొత్తకొండ సభ్యులు పాల్గొన్నారు. దేవస్థానానికి భక్తుల ఆదరణ పెరుగుతుండటంతో హుండీ ఆదాయం గణనీయంగా పెరుగుతోందని అధికారులు పేర్కొన్నారు.

# దళితుల సంక్షేమ పథకాల అమలు నిర్లక్ష్యంపై ప్రభుత్వం వెంటనే నోరు విప్పాలి

**మహబూబ్‌నగర్ రూరల్, మార్చి 24 (జనం సాక్షి) :** మహబూబ్ నగర్ పట్టణ కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ప్రాంగణంలో యంఆర్‌పియస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పెద్దల్లి జంబలయ్య, రాష్ట్ర కార్యదర్శి దొబ్బలి ఆంజనేయులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా దక్షిణ తెలంగాణ అధ్యక్షుడు డా. మల్లెపోగు శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. హైదరాబాదులోని ఇంద్ర పార్క్ దగ్గర జరిగే మాదిగల నిరాహార దీక్ష క్రమపతాలను విడుదల చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దళితులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ చేస్తున్నాము తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రావడంతో ప్రధాన పాత్ర పోషించిన దళితులకు రావలసిన సంక్షేమ పథకాలు మాత్రం అందాలని ద్రాక్ష లాగే మిగిలాయి ఈ రాష్ట్ర మంత్రివర్గంలో ప్రధాన శాఖలో పదవులు అనుభవిస్తున్నారు దళిత మంత్రులు దళితులకు రావాలని మాట గురించి నోరు మెదపట్లేదు మాదిగలకు మాకు ప్రత్యేకమైన అనుబంధం ఉందని ప్రతి సందర్భంలో వేదికల పైన మాదిగల పట్ల అపరాలమైన ప్రేమను గౌరవ కావలసి పోతున్న



రాష్ట్ర ప్రధాని పార్టీ అధికారంలోకి వచ్చి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన నాటి నుంచి నేటి వరకు దళితుల వర్గాలకు ఏ రకమైన సంక్షేమ పథకాలను కేటాయించి వారి యొక్క ఆర్థిక అభివృద్ధి జీవన స్థితులుగా మెరుగుపరుస్తున్న పరుచుకుంటూ మాదిగలకు ఏం చేశారో రాష్ట్ర మంత్రి ముఖ్యమంత్రి మాకు సమాధానం చెప్పాలి అవసరం ఉంది. అందే విధంగా షెడ్యూలు కులాల అభివృద్ధి కోసం ఏర్పాటుచేసిన ఎస్సీ కార్పొరేషన్ శాఖను నిర్లక్ష్యం చేస్తూ దానికి నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం చేస్తూ కొత్తగా రెడ్డి సంక్షేమ సంఘాలు బ్రాహ్మణ సమీక్ష సంఘాలు ఏర్పాటు చేస్తూ వాటికి భవన నిర్మాణాలకు స్థలం కేటాయిస్తూ ప్రత్యేకమైన నిధులను సంక్షేమ సమకూరుస్తూ వాటిని కాపాడేనే దగ్గరకు ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారు అని సందర్భంగా తెలియజేస్తున్నాను అదేవిధంగా కులాల ప్రతిపాదిక ఈ రాష్ట్రంలో పదవులు అనుభవిస్తూ సందర్భంగా దళిత మంత్రులు వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి ఎస్సీ కార్పొరేషన్ 15 వేల కోట్ల రుణాలను మంజూరు చేయించి రాష్ట్రం రాష్ట్రంలో ప్రతి నిరుద్యోగ యువతకు రుణాలు బ్యాంకు షూరిటీ లేకుండా ఇప్పించాలని దళిత మంత్రులు డిమాండ్ చెయ్యాలని చేస్తున్నామని వారు తెలిపారు. లేని పక్షంలో ఈ నెల 30 వ ఇందిరా పార్క్ వేలాది మందితో నిర్వహించే నిరాహార దీక్ష ద్వారా ఈ రాష్ట్ర ప్రభుత్వం పాటు దళిత మంత్రులు కూడా కన్ను విప్పు కలిగేలా చేసి సంక్షేమ పథకాలు సాధించుకొనుట కొరకు ఎమ్మార్పీఎస్ పక్షాన ఎలాంటి త్యాగాలకైనా సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు పాలమూరు విష్ణు, రాజు, కొండయ్య, కురుమూర్తి, తిరుపతయ్య, చిన్న కురుమూర్తి, నరేష్, రేణుకా, నరేష్, మన్నెం కొండ,ఆంజనేయులు, వెంకటేష్, తిరుపతయ్య యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు ఉచితంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శానిటరీ నాప్కిన్స్ అందించాలి



**హుజూర్‌నగర్, మార్చి 24 (జనంసాక్షి) :** మహిళలకు ఉచితంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శానిటరీ నాప్కిన్స్ అందించాలని విన్నపం ఒక పోరాటం రాష్ట్ర అధ్యక్షురాలు చీకూరి లీలావతి అన్నారు. మంగళవారం ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అవసరానికి అవసరమైన పీరియడ్స్ సమయంలో సానిటరీ నాప్కిన్స్ అందుబాటులో లేకపోవడం వలన మహిళల ఆరోగ్యం పై ప్రభావం చూపుతుంది. విద్యార్థులకు , మహిళలకు, స్కూల్స్, రేషన్ షాపుల ద్వారా ఉచితంగా అందించాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్రాలుపై ఉందన్నారు. పార్లమెంట్లోనూ, అసెంబ్లీలోనూ దీనికోసం ప్రత్యేక బడ్జెట్ ని కేటాయించాలని చీకూరి లీలావతి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పుష్ప, మాధవి, సురేఖ, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ



**నూతనకల్, మార్చి 24 (జనంసాక్షి) :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఎస్పి నరసింహ ఐపిఎస్ మంగళవారం నూతనకల్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు పోలీస్ స్టేషన్ పరిసరాలు పోలీస్ స్టేషన్ లో నిర్వహిస్తున్న రికార్డ్స్ ఫిర్యాదుల నిర్వహణను పరిశీలించారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రాణాలిక కార్యక్రమంలో భాగంగా కేసులలో దర్యాప్తు వేగవంతం చేయాలని రికార్డు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల మర్యాదగా ప్రవర్తిస్తూ వారికి భరోసా కల్పించాలని సూచించారు ప్రజా సమస్యలపై సమాచారం అందిన వెంటనే వేగంగా స్పందిస్తూ బాధితుల వద్ద నుండి కేసులు నమోదు చేయాలని ఆదేశించారు సామాజిక కార్యక్రమాల ద్వారా ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలని సైబర్ మోసాలు రోడ్డు ప్రమాదాలు మహిళల భద్రతపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు సిబ్బంది అందరూ జట్టుగా పనిచేసి మంచి ఫలితాలు సాధించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎస్సై రావుల నాగరాజు, స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టీబీ రహిత జిల్లాగా మార్చేందుకు కృషి చేయాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట ప్రతినిధి, మార్చి 24 (జనంసాక్షి) :** క్షయ వ్యాధిని జిల్లా నుంచి పూర్తిగా నిర్మూలించి టీబీ రహిత జిల్లాగా మార్చేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పిలుపునిచ్చారు.ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా మంగళవారం జిల్లా కేంద్రంలో క్షయ వ్యాధి నిర్మూలనపై గాంధీ పార్క్ నుండి ప్రభుత్వ వైద్య కళాశాల వరకు నిర్వహించిన ర్యాలీని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ జెండా ఊపి ప్రారంభించారు.అనంతరం ప్రభుత్వ వైద్య కళాశాలలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ క్షయ వ్యాధి నివారణ, సామాజిక వ్యాప్తి జరగకుండా ఉండేందుకు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పూర్తిస్థాయి నిర్ధారణ పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్నీ పరికరాలు, పూర్తి స్థాయి చికిత్స తగిన సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రూ.20 లక్షల వ్యయంతో మొబైల్ ఎక్స్ రే మిషన్ కొనుగోలు చేసి వాటి ద్వారా జనవరి 2025 నుండి జిల్లా వ్యాప్తంగా 52901 మందికి టీబీ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం జరిగిందని అన్నారు. వీరిలో 1741 మందికి రోగ నిర్ధారణ కాగా 1356 మందికి చికిత్స పూర్తి అయిందని, ప్రస్తుతం 385మందికి చికిత్స అందిస్తున్నట్లు వివరించారు. 21 గ్రామ పంచాయితీలను టీబీ ముక్తి గ్రామ పంచాయితీలుగా గుర్తించడం జరిగిందని తెలిపారు.జిల్లాలో కొత్త కేసులు నమోదవకుండా 21 నుండి 100 టిబి ముక్తి జిపిలుగా,



టిబి ముక్తి మండలాలుగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు టిబి వారియర్లుగా కృషి చేయాలన్నారు.ఈ సందర్భంగా క్షేత్ర స్థాయిలో అవగాహన, అనుమానితులకు పరీక్షలు నిర్వహించి లక్ష్య సాధన చేరిన పిహెచ్సీలకు రూ.లక్ష ప్రోత్సాహకాన్ని, జిల్లాలోని మూడు టీబీ యూనిట్ల అభివృద్ధి కొరకై రూ.3లక్షల చొప్పున కలెక్టర్ ప్రకటించారు. అనంతరం టిబి ముక్తి జీపీలుగా తీర్చిదిద్దిన సర్పంచులను, గ్రామ కార్యదర్శులను, వైద్య సిబ్బందిని ప్రశంసపత్రాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ, ప్రోగ్రాం అధికారి డాక్టర్ ప్రసిద్, డాక్టర్ నాజియా తబస్సుమ్, హెచ్వోడిలు డాక్టర్ గురురాజు, డాక్టర్ ఈశ్వరమ్మ, డాక్టర్ శ్రీకాంత్ భట్, డాక్టర్ జనార్ధన్, పల్మనాలజిస్ట్ డాక్టర్ వెంకట పాపిరెడ్డి, డిప్యూటీ డిఎంహెచ్ఓలు డాక్టర్ జి.చంద్రశేఖర్, డాక్టర్ మాధవ్ కుమార్, ఆర్డిఓ వేణుమాధవ్, వైద్యాధికారులు,వైద్య సిబ్బంది, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నిర్ణీత ధరకు మించి గ్యాస్ వసూలు చేస్తే క్రిమినల్ కేసులు

- ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తహసీల్దార్ హెచ్చరిక



**నల్గొండ ప్రతినిధి, మార్చి 24 (జనం సాక్షి) :** గ్యాస్ సిలిండర్లను నిర్ణీత చిల్లర ధర కంటే ఎక్కువగా విక్రయిస్తే సంబంధిత ఏజెన్సీలపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం తప్పదని పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తహసీల్దార్ మాచన రఘునందన్ హెచ్చరించారు. మంగళవారం నాడు నల్గొండ జిల్లా మునుగోడు ప్రాంతంలో తనిఖీలు నిర్వహించిన ఆయన, గ్యాస్‌ను అధిక ధరకు విక్రయిస్తున్న సాయి దుర్గ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులను నిలదీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గరిష్ట చిల్లర ధర (వీ౯ా) కంటే ఎక్కువ వసూలు చేసే గ్యాస్ మాఫియాపై ప్రజలు ఫిర్యాదు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.అలాగే ఎండ తీవ్రత ఉన్న ఈ కాలంలో గ్యాస్ వినియోగదారులను ఎక్కువసేపు వేచి ఉంచడం సరైంది కాదని పేర్కొన్నారు. వినియోగదారులకు సమయానికి, నిర్ణీత ధరకు సేవలు అందించాల్సిన బాధ్యత గ్యాస్ ఏజెన్సీలపై ఉందని ఆయన అన్నారు. ప్రజలు ఎవరైనా అధిక ధరలు వసూలు చేస్తున్నట్లు గమనిస్తే వెంటనే అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు.

## క్షయరహిత గ్రామపంచాయతీలకు అవార్డులు



**నూతనకల్, మార్చి 24 (జనంసాక్షి) :** సూర్యాపేట మెడికల్ కాలేజీ లో మంగళవారం జరిగిన టీబి ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా జిల్లాలో 25 గ్రామపంచాయతీ లను ప్రకటించగా నూతనకల్ మండలంలో క్షయ రహిత గ్రామాలుగా చిల్పకుంట్ల,కొత్తతండా, అలుగునూరు గ్రామపంచాయతీలు ఎంపిక కావడం జరిగిందని ఎంపీడీవో సునీత తెలిపారు ఎంపికైన గ్రామాలను వారు అభినందించారు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా గ్రామ సర్పంచ్ లు, పంచాయతీ కార్యదర్శులు ఈ అవార్డులను అందుకున్నారు ఈ కార్యక్రమంలో అలుగునూర్ సర్పంచ్ కాస నరేందర్ యాదవ్, చిల్పకుంట్ల సర్పంచ్ అంజపెల్లి నరసమ్మ, కొత్తతండా సర్పంచ్ శ్రీనునాయక్, పంచాయతీ కార్యదర్శులు గంగరాజు, రమేష్, వినోద తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌సి యువతకు సబ్సిడీ లోన్లు గడువు పెంపుపై ఆశలు..

**చండూరు, మార్చి 24 (జనంసాక్షి) :** షెడ్యూల్ కులాల కార్యాచరణ ప్రణాళిక 2026-27 కింద ఎస్సి యువతకు సబ్సిడీ లోన్లు అందించనున్నట్లు ఎంపీడీవో బండి యాదగిరి తెలిపారు. మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, ఎస్సి కార్పొరేషన్ ద్వారా వివిధ ఉపాధి అవకాశాల కోసం రుణాలు మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు.ఈ పథకం కింద విద్యుత్ ద్విచక్ర వాహనాలు, విద్యుత్ మూడు చక్రాల వాహనాలు, యూనివర్సల్ పంపు కంట్రోల్, అలాగే వ్యవసాయ సంబంధిత పథకాలకు 60 శాతం నుంచి 90 శాతం వరకు సబ్సిడీ అందించనున్నట్లు తెలిపారు.ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 24వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఓబీఎంఎంఎస్ ద్వారా దరఖాస్తు పూర్తి చేసిన వారు అవసరమైన పత్రాలను జతచేసి ఎంపీడీవో కార్యాలయం, పట్టణ ప్రాంతాల్లో మున్సిపల్ కార్యాలయం లేదా జిల్లా ఎస్సి కార్పొరేషన్ కార్యాలయంలో సమర్పించాలని పేర్కొన్నారు. మరిన్ని వివరాల కోసం పంచాయతీ కార్యదర్శులు లేదా ఎంపీడీవో కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.అయితే, దరఖాస్తు గడువు నేడు చివరి రోజు కావడంతో చాలామంది ఆశావాహులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఎంపీడీవో బండి యాదగిరి స్పందిస్తూ, ఎస్సి కార్పొరేషన్ నుంచి సమాచారం అందిన వెంటనే గ్రామస్థాయిలో ప్రచారం చేయాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించామని తెలిపారు. గడువు పొడిగింపు చేసే అవకాశంపై ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకునే అవకాశముందని చెప్పారు.

## విద్యుత్ షాక్‌తో రైతు మృతి

**నేరేడుచర్ల, మార్చి 24 (జనంసాక్షి) :** వరి పంటను కోత మిషన్తో కోస్తున్న సమయంలో విద్యుత్ వైరు అడ్డు రావడంతో దాన్ని తొలగించే క్రమంలో విద్యుత్ షాక్ తో రైతు మృతి చెందిన సంఘటన మండలంలోని దిర్శించర్ల గ్రామంలో జరిగింది. స్థానికులు బంధువులు,పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దిర్శించర్ల గ్రామానికి చెందిన చిన్నబోయిన గోపయ్య( 37) తన బావమరిది మోదాల సాయి,వరి పొలంను కోత మిషన్ తో కోపించే క్రమంలో బోర్ మోటార్ కు ఉన్న కరెంట్ వైర్ పక్కకు తీస్తుండగా ప్రమాద శరత్ విద్యుత్ షాక్ తో గోపయ్య అక్కడికక్కడే మరణించాడు. మృతుడికి కూతురు కుమారుడు ఉన్నారు. మృతుని భార్య అనుష ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ రవీందర్ తెలిపారు.

## మైనర్ బాలికపై అత్యాచారం కేసులో నిందితునికి 7 ఏళ్ల జైలు శిక్ష

**రేవల్లి, మార్చి 25 (జనంసాక్షి) :** మైనర్ బాలికపై అత్యాచారం చేసిన కేసులో నిందితునికి జైలు శిక్ష విధించిన ఘటన గోపాల్ పేట్ మండలంలో చోటుచేసుకుంది. గోపాల్‌పేట్ మండలం, ఏదుల గ్రామానికి చెందిన బాలిక తేదీ 31-10-2023 రాత్రి మైనర్ బాలిక తన పొలం వద్ద మోటర్ ఆఫ్ చేసి ఇంటికి తిరిగి వస్తుండగా, అదే గ్రామానికి చెందిన నిందితుడు సింగం శివుడు తండ్రి పుల్లయ్య బలవంతంగా ఆమెను తీసుకెళ్లి అత్యాచారానికి యత్నించాడు. బాధితురాలు ధైర్యంగా ప్రతిఘటించి అక్కడి నుండి తప్పించుకొని, అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేసింది. గోపాల్ పేట్ ఎస్సై, వెంకటేశ్వర్లు కేసు నమోదు చేసి సమగ్ర విచారణ చేపట్టి ప్రత్యక్ష సాక్షుల వాంగ్మూలాలు సేకరించి సంఘటన స్థల పరిశీలించి సాంకేతిక ఆధారాల సేకరణ నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలింపు కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేశారు.

## మైనర్ వాహనదారులపై ప్రత్యేక తనిఖీలు

- 10 వాహనాలు స్వాధీనం



**హాలియా, మార్చి 24 (జనం సాక్షి) :** హాలియా పట్టణంలో మైనర్లు వాహనాలు నడపడం నియంత్రించేందుకు ఎస్సై బి.సాయి ప్రశాంత్ ఆధ్వర్యంలో పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో మైనర్లు నడిపిన 10 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. మైనర్ వాహనదారుల చర్యలు ప్రాణాలకు ప్రమాదకరమని పోలీసులు హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించిన పక్షంలో రూ.25 వేల వరకు జరిమానా విధించడంతో పాటు వాహనం నమోదును రద్దు చేయడం, తల్లిదండ్రులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. అవసరమైతే జైలు శిక్ష కూడా విధించే అవకాశం ఉందని పేర్కొన్నారు. తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించి, మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నిర్లక్ష్యం వల్ల పిల్లల ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలు కూడా ప్రమాదంలో పడతాయని తెలిపారు. ఇలాంటి తనిఖీలు కొనసాగుతాయని పోలీసులు స్పష్టం చేస్తూ, నిబంధనలు పాటించి సురక్షితంగా ఉండాలని సూచించారు.

## ఖాతాదారుల విశ్వాసమే బ్యాంకు అభివృద్ధికి పునాది




**భూదాన్ పోచంపల్లి, మార్చి 24 (జనం సాక్షి) :** ఖాతాదారుల విశ్వాసంతోనే బ్యాంకు అభివృద్ధి సాధ్యమవుతుందని పోచంపల్లి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్ అన్నారు. మంగళవారం పోచంపల్లి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ 52వ సర్వసభ్య సమావేశం బ్యాంకు కేంద్ర కార్యాలయంలోని కొంగరి భాస్కర్ ఆడిటోరియంలో ఆయన అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా తడక రమేష్ మాట్లాడుతూ బ్యాంకు దినదినాభివృద్ధి సాధిస్తూ రాష్ట్రవ్యాప్తంగా 22 శాఖలతో విస్తరించిందని, రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి సాధించేందుకు కృషి చేస్తామని తెలిపారు. బ్యాంకు సీఈఓ సీత శ్రీనివాస్ మాట్లాడుతూ మార్చి 23, 2026 నాటికి బ్యాంకు డిపాజిట్లు రూ. 313.62 కోట్లు, మంజూరు చేసిన రుణాలు రూ. 242.03 కోట్లు ఉండగా, మొత్తం వ్యాపారం రూ. 556 కోట్లకు చేరిందని వెల్లడించారు. ప్రభుత్వం, కార్పొరేట్ బ్యాంకులకు ధీటుగా ఆధునిక సాంకేతిక సేవలను ఖాతాదారులకు అందిస్తున్నామని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ భారత రాజేంద్రప్రసాద్, డైరెక్టర్లు కర్నాటి బాలసుబ్రమణ్యం, ఏలే హరిశంకర్, సూరెపల్లి రమేష్, రాపోలు వేణు, గుండు కావ్య, కర్నాటి భార్గవి, బిట్టు భాస్కర్, మక్తాల నర్సింహా, కొల్లి రామగోపాలరావు, మిర్యాల యాదగిరి, రాపోలు భావణాఋషి, కొండమడుగు ఎల్లస్వామి, కొండ శంకరయ్య, కుడికాల బాలనర్సింహా, భోగ సిద్ధిరాములు, గత పాలకవర్గ సభ్యులు, వాటాదారులు, వివిధ శాఖల మేనేజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# మారుమూల గిరిజన ప్రాంతమైన పొగిళ్లను సందర్శించిన కలెక్టర్

**దేవరకొండ, మార్చి 24 (జనం సాక్షి) :** నల్గొండ జిల్లా, చందంపేట మండలం, పొగిళ్ల, కంబాలపల్లిలలో ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న భూ సమస్యల పరిష్కారానికి శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. మంగళవారం ఆయన దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, జిల్లా అధికారులతో కలిసి పొగిళ్ల, కంబాలపల్లి గ్రామాలను సందర్శించారు. ముందుగా గ్రామంలో పర్యటించి ఇందిరమ్మ ఇండ్లు, గ్రామ సమస్యలను గ్రామస్తుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక పాఠశాల ను తనిఖీ చేసి విద్యార్థులతో మాట్లాడారు. వంటగదిని, పాఠశాలలో సౌకర్యాలు, మధ్యాహ్న భోజనం, తదితర వివరాలను పరిశీలించడమే కాకుండా తనిఖీ చేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో గ్రామస్థులతో మాట్లాడారు. గ్రామంలో ఉన్న భూ సమస్యల విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, గ్రామస్తులతో కలెక్టర్ మాట్లాడుతూ పొగిళ్ల గ్రామంలో సర్వేనెంబర్ 2లో సుమారు 1056 ఎకరాలు ఉందని, గతంలో డిఫామ్ పట్టాలు ఇవ్వడం జరిగిందని, 2023 లో ఎల్ ఆర్ యు పి అమలు సందర్భంగా కొంతమంది రైతుల భూములకు పట్టాలు రాలేదని, కొంతమంది రైతులకు ఎక్కువ భూమి రికార్డు కావడం, కొంతమందికి రికార్డు కాకపోవడం జరిగాయని, ఈ సమస్యను



ప్రభుత్వం దృష్టికి తీసుకురాగా, కంబాలపల్లిలో ఇదే విషయమై మోకా సర్వే నిర్వహించడం జరుగుతున్నదని, అక్కడ సర్వే పూర్తయిన తర్వాత ఏప్రిల్ 15 నుండి పొగిళ్లలో భూముల సర్వేతో పాటు, మోక సర్వే నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతులు సర్వేకు సహకరించాలని, ప్రస్తుతం ఉన్న పట్టాలు, రికార్డుల ఆధారంగా సర్వే నిర్వహించి, మోకాపై ఉన్న రైతుల జాబితాను గ్రామం పంచాయతీ నోటీస్ బోర్డులో ప్రదర్శించి అభ్యంతరాలు స్వీకరించిన అనంతరం, వాటిని పరిష్కరించి, పూర్తి విచారణ నిర్వహించి భూ భారతి ద్వారా అర్హులైన రైతులకు పట్టాలు ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకోగా కంబాలపల్లి నుండి పొగిళ్ల వరకు ఆర్ అండ్ బి రహదారి మరమ్మతులు చేయించాలని ,సబ్ స్టేషన్ మంజూరు అయిందని వెంటనే పనులు మొదలుపెట్టాలని, గ్రామ సమాఖ్య భవనం మంజూరు కాగా, వివాదాల కారణంగా నిలిచిపోయిందని, అలాగే పట్టాలతో పాటు, ఫారెస్ట్ భూములకు సంబంధించిన సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఆ తర్వాత పల్లె దవఖానాను సందర్శించి ప్రజలకు అందిస్తున్న వైద్య సౌకర్యాలపై ఆరా తీశారు. మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ రెగ్యులర్గా పల్లె దవఖానను సందర్శించాలని ఆదేశించారు. ప్రస్తుతం నర్సు వైద్య సేవలు అందిస్తున్నదని, రోగం తీవ్రతను బట్టి ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రం, లేదా ఆస్పత్రికి పంపించాలని ఆదేశించారు. గ్రామంలో పరిశుభ్రత ఉండేలా చర్యలు చేపట్టాలని సర్పంచ్ జటావత్ జయేందర్ ను, కార్యదర్శి రవిని ఈ సందర్భంగా కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట దేవరకొండ ఆర్ డి ఓ రమణారెడ్డి, జిల్లా అధికారులు డిపిఓ శంకర్ నాయక్, డిఈఓ బిక్షపతి, జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి, ఆర్డబ్ల్యూఎస్, ట్రాన్స్కో, మైనింగ్ తదితర శాఖ అధికారులు, చందంపేట తహసిల్దార్, ఎంపీడీవో, ఎంఈఓ, తదితర అధికారులతో పాటు పొగిళ్ల, కంబాలపల్లి సర్పంచులు తదితరులు ఉన్నారు.




# భారీ లాభాల్లో సూచీలు

## సెన్సెక్స్ 1372, నిఫ్టీ 400 పాయింట్లు పైకి

**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ లాభాల్లో ముగిశాయి. ఇరాన్‌పై దాడుల విషయంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఐదు రోజుల విరామం ప్రకటించడం స్టాక్ మార్కెట్‌కు ఊతమిచ్చింది. ట్రంప్ ప్రకటనతో అంతర్జాతీయంగా చమురు ధరలు దిగి రావడమూ కలిసొచ్చింది. దీంతో నిన్నటి భారీ నష్టాల నుంచి సూచీలు గట్టెక్కాయి. సెన్సెక్స్ ఓ దశలో 1700 పాయింట్లకు పైగా లాభపడగా.. నిఫ్టీ సైతం ఇంట్రాడేలో 23 వేల మార్కును అందుకుంది. మదుపర్ల సంపదగా భావించే బీఎస్‌ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ ఒక్కరోజులోనే రూ.7 లక్షల కోట్లు పెరిగి రూ.423 లక్షల కోట్లకు చేరింది.

సెన్సెక్స్ ఉదయం 74,212.47 పాయింట్ల వద్ద లాభాల్లో (క్రితం ముగింపు 72,696.39) ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 74,489.39 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 1372.06 పాయింట్ల లాభంతో 74,068.45 వద్ద ముగిసింది. నిఫ్టీ 399.75 పాయింట్ల లాభంతో 22,912.40 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 93.86గా ఉంది. సెన్సెక్స్-30 సూచీలో ఎల్అండ్‌టీ, ఇండిగో, ఎటర్నల్, ఏషియన్ పెయింట్స్, బజాజ్ ఫైనాన్స్ స్టాక్స్ లాభపడగా.. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎస్‌బీఐ స్టాక్స్ నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 101 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 4430 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

### చమురుపై రూ.5400కోట్ల మిస్టరీ ట్రేడింగ్..!

ఇరాన్ ఇంధన మౌలిక సదుపాయాలు, విద్యుత్ కేంద్రాలపై దాడులను వాయిదా వేస్తున్నామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించగానే.. అంతర్జాతీయంగా చమురు ధరలు భారీగా పతనమయ్యాయి. అయితే, ఈ ప్రకటనకు కొన్ని నిమిషాల ముందు చమురు మార్కెట్ల లో ఏకంగా రూ.5,400కోట్ల విలువైన ట్రేడింగ్ జరగడం ఇప్పుడు



చర్చనీయాంశంగా మారింది. ఈ అసాధారణ చర్య యాదృచ్ఛికమా? లేదా ఇన్‌సైడర్ ట్రేడింగే దీనికి కారణమా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. న్యూయార్క్ కాలమానం ప్రకారం సోమవారం ఉదయం 6:49 నుంచి 6:50 గంటల మధ్య బ్రెంట్ క్రూడ్, వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియెట్ క్రూడ్‌తో సంబంధం ఉన్న దాదాపు 6,200 ఫ్యూచర్ కాంట్రాక్టులు ట్రేడ్ అయ్యాయి. చమురు ధరలు తగ్గుతాయి, స్టాక్ మార్కెట్లు పెరుగుతాయని ట్రేడర్లు ఈ కాంట్రాక్టులతో బెట్టింగ్ చేశారు. వీటి విలువ దాదాపు 580 మిలియన్ డాలర్లు (భారత కరెన్సీలో దాదాపు రూ.5,400కోట్లు) ఉంటుందని బ్లూమ్‌బెర్గ్ డేటా వెల్లడించింది. ఆ సమయంలో ఎస్అండ్‌పీ 500 సూచీకి సంబంధించి ఫ్యూచర్స్ కూడా పెరిగాయి.

### యుద్ధం కుదిపేసినా..

పదిలంగా భారత ఆర్థిక వ్యవస్థ

ఈ ట్రేడింగ్ జరిగిన 15 నిమిషాల తర్వాత అంటే ఉదయం 7:04 గంటల సమయంలో.. ఇరాన్‌పై దాడులను వాయిదా వేస్తూ ట్రంప్ పోస్ట్ చేశారు. ఆ వెంటనే ఇంధన మార్కెట్లలో అమ్మకాలు వెల్లువెత్తాయి. ఫలితంగా చమురు ధరలు భారీగా తగ్గాయి. అటు పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తగ్గే అవకాశం ఉందన్న అంచనాలతో అమెరికా, ఐరోపాల్లోని ఈక్విటీ మార్కెట్లు లాభాల్లో ట్రేడ్ అయ్యాయి.

'టైమింగ్'పై చర్చ..

భౌగోళిక రాజకీయ అనిశ్చితులపై ప్రకటనలు వెలువడొచ్చన్న అంచనాలతో ట్రేడర్లు ఇలా భారీఎత్తున బెట్టింగ్‌లు చేయడం సహజమే. అయితే, ఎలాంటి సంకేతాలు లేనప్పుడు జరిగిన ఈ ట్రేడింగ్ పలు అనుమానాలకు తావిస్తోంది. ప్రధాన ఆర్థిక గణాంకాలు, పాలసీ ప్రకటనలు లేని రోజున ఈ స్థాయిలో ట్రేడింగ్ జరగడం చర్చకు దారితీసింది. అంతేకాదు.. దీనివెనక ఒకే సంస్థ ఉందా? లేక ఎక్కువమంది ట్రేడింగ్‌కు పాల్పడ్డారా? అన్నదానిపై కూడా స్పష్టత లేదు. దీనికి 'ఇన్‌సైడర్ ట్రేడింగ్' (రహస్య సమాచారాన్ని ముందుగానే తెలుసుకొని సొంత ప్రయోజనాల కోసం స్టాక్ ఎక్స్ఛేంజీల్లో చట్టవిరుద్ధ ట్రేడింగ్‌కు పాల్పడటం) కారణమై ఉంటుందా? అనే సందేహాలు బలంగా వినిపిస్తున్నాయి. అయితే, ఇప్పటివరకు అందుకు ఎలాంటి ఆధారాలు లేవని సమాచారం.



## నిర్మాణ వ్యయం, ఇళ్ల ధరలు పెరిగే అవకాశం

పశ్చిమాసియా ఉద్రిక్తతలు ఎక్కువ కాలం కొనసాగితే ముడి సరకు వ్యయం పెరిగి, అంతిమంగా ఇళ్ల ధరల పెరుగుదలకు దారి తీస్తుందని స్థిరాస్తి సంఘాలైన క్రెడాయ్ జాతీయ అధ్యక్షుడు శేఖర్ పటేల్, నారెడ్కో అధ్యక్షుడు పర్వీన్ జైన్ అభిప్రాయం వ్యక్తం చేశారు. దేశ వ్యాప్తంగా 20,000 మంది డెవలపర్లకు ఈ సంఘాలు ప్రాతినిధ్యం వహిస్తున్నాయి. నిర్మాణ సామగ్రి కొరత వల్ల, కొన్ని స్థిరాస్తి ప్రాజెక్టులు పూర్తి కావడంలో జాప్యం జరిగే అవకాశం ఉందని పేర్కొన్నాయి. 'కీలక ముడి సరకు దేశీయంగానే ఉత్పత్తి అవుతున్నందున, భారతీయ స్థిరాస్తి రంగం చాలావరకూ స్థిరంగానే ఉంది. అంతర్జాతీయంగా ఇంధన ధరల్లో హెచ్చుతగ్గుల కారణంగా, సరఫరా వ్యవస్థల్లో తాత్కాలిక అంతరాయాలు ఏర్పడుతున్నాయని' అని శేఖర్ పటేల్ వివరించారు. ఇంధన సరఫరా ఇబ్బందుల వల్ల గుజరాత్‌లోని మోర్బీలో మార్బుల్, టైల్స్ తయారీ కేంద్రాల్లో కార్యకలాపాలకు ఆటంకం ఏర్పడుతోందని, రవాణా రంగానికి స్వల్పకాలిక సవాళ్లు ఎదురవుతున్నాయని పటేల్ తెలిపారు. నియంత్రిస్తున్నా..: 'ప్రస్తుతం స్టీల్, పీవీసీ ఉత్పత్తులు, వైర్లు, పైపులు, అద్దాలు వంటి కీలక సామగ్రికి కొరత ఉంది. ఇంధన సంబంధిత సవాళ్ల కారణంగా సిరామిక్ ఉత్పత్తుల తయారీ రంగం దెబ్బతింది. యుద్ధం దీర్ఘకాలంపాటు కొనసాగితే, నిర్మాణ వ్యయాలు పెరుగుతాయ'ని అని నారెడ్కో అధ్యక్షుడు పర్వీన్ జైన్ పేర్కొన్నారు. వ్యయాలను డెవలపర్లు వీలైనంత మేర నియంత్రిస్తున్నారని.. అయినా ముడి సరకు ధరలపై ఒత్తిడి కొనసాగితే, అంతిమంగా ప్రాజెక్టు ధరలపై ప్రతిఫలిస్తుందని.. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వ మద్దతు చాలా ముఖ్యమని పేర్కొన్నారు.

## బరువు తగ్గించే ఔషధాలపై కేంద్రం నియంత్రణ

**న్యూఢిల్లీ:** మధుమేహం, ఊబకాయం తగ్గించే ఔషధాల విక్రయాలపై కేంద్రం దృష్టి సారించింది. ఇటీవల పేటెంట్ గడువు ముగియడంతో మధుమేహం, బరువు తగ్గించేందుకు వినియోగించే జీఎల్‌పీ -1 సెమాగ్లుటైడ్ జనరిక్ ఔషధాలను పలు కంపెనీలు విరివిగా దేశీయ మార్కెట్లోకి విడుదల చేశాయి. ఇవి రిటైల్ ఫార్మసీలు, ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లు, టోకు వ్యాపారులు, వెల్‌నెస్ క్లినిక్‌ల ద్వారా సులభంగా లభించడంపై ఆందోళన నెలకొంది. ఈ నేపథ్యంలో అనధికారిక అమ్మకాలపై డ్రగ్స్ కంట్రోలర్ ఆఫ్ ఇండియా నియంత్రణ చేపట్టింది. ఈ క్రమంలోనే ఈ ఔషధాల వినియోగం ప్రచారంపై నిషేధం విధించింది. బరువు తగ్గించే ఈ ఔషధాలను సరైన వైద్య పర్యవేక్షణ లేకుండా ఉపయోగిస్తే తీవ్రమైన దుష్ప్రభావాలు ఎదురవుతాయని, ఆరోగ్య ప్రమాదాలకు దారితీయొచ్చని నిపుణులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఈ నేపథ్యంలో కేంద్రం రంగంలోకి దిగింది. దేశవ్యాప్తంగా క్లినిక్‌లు, ఆన్‌లైన్‌ఫార్మసీ గిడ్డంగులు సహా 49 సంస్థల్లో డ్రగ్స్ కంట్రోల్ నియంత్రణ ఆథారిటీ అధికారులు తనిఖీలు చేపట్టారు. నిబంధనలు ఉల్లంఘించిన కొన్ని కంపెనీలకు నోటీసులు జారీ చేసింది. వైద్యుడి సలహా మేరకే జీఎల్పీ-1 డ్రగ్స్ అమ్మకాలు జరపాలని కేంద్రం స్పష్టం చేసింది.







## మొన్న జొమాటో.. నేడు స్విగ్గీ

### కస్టమర్లపై ప్లాట్‌ఫామ్ ఫీజుల భారం

**న్యూఢిల్లీ:** ఫుడ్ డెలివరీ యాప్‌లు కస్టమర్లకు షాకిస్తున్నాయి. మొన్నటికి మొన్న జొమాటో ప్లాట్‌ఫామ్ ఫీజును పెంచిన సంగతి తెలిసిందే. ఇప్పుడు స్విగ్గీ కూడా అదే బాట పట్టింది. ప్లాట్‌ఫామ్ ఫీజును రూ.14.99 నుంచి రూ.17.58కి (జీఎస్టీ కలిపి) పెంచింది. అంటే.. వినియోగదారులు ఒకపై ఒక్కో ఆర్డర్‌కు అదనంగా రూ.2.59 చెల్లించాల్సి ఉంటుంది.పశ్చిమాసియా ఉద్రిక్తతల కారణంగా చమురు




ధరలు పెరుగుతున్నాయి. మరోవైపు ఇంధన కొరత కూడా వేధిస్తోంది. ఈ నేపథ్యంలో ఖర్చు భారాన్ని తగ్గించుకునేందుకు ఫుడ్ డెలివరీ యాప్‌లు ఈ ఫీజులను పెంచుతున్నట్లు తెలుస్తోంది. అయితే, ఈ పెంపుపై నెటిజన్లు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. "డిస్కౌంట్లు, సబ్సిడీల కాలం పోయింది. కంపెనీల లాభాల దశ మొదలైంది" అంటూ విమర్శలు గుప్పిస్తున్నారు.స్విగ్గీ యూనిట్ ఎకనామిక్స్‌ను మెరుగుపరిచేందుకు 2023 ఏప్రిల్ నుంచి కంపెనీ ప్లాట్‌ఫామ్ ఫీజును వసూలు చేయడం ప్రారంభించింది. తొలుత ఈ ఛార్జీ రూ.2 మాత్రమే కాగా.. ఆ తర్వాత నుంచి క్రమంగా పెంచుతూ పోతోంది. చివరిసారిగా గతేడాది సెప్టెంబరులో రూ.14.99కి పెంచింది. ఇప్పుడు మరోసారి ఈ ఫీజును సవరించింది. వినియోగదారులకు ఈ పెంపు పెద్దగా భారం అనిపించకపోయినా.. ప్రతిరోజూ లక్షల ఆర్డర్లను సప్లై చేసే స్విగ్గీకి మాత్రం ఇది గణనీయమైన అదనపు ఆదాయాన్ని సమకూర్చనుంది.

# ట్రంప్ దూకుడుకు బ్రేకులు

## అంతా రెడీ అనుకున్న వేళ అదృశ్యం.. మళ్లీ ట్రంప్ 'టాకో'..!

**వాషింగ్టన్:** ఇరాన్ యుద్ధంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ లెక్కలు తప్పాయి హర్మూజ్‌ను తెరవక పోతే ఇరాన్‌లోని విద్యుత్ కేంద్రాలపై భీకర దాడులు చేస్తామన్న ట్రంప్.. అనూహ్యంగా ఐదు రోజుల బ్రేక్ ఇచ్చారు. దీంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు త్వరలో తగ్గొచ్చన్న అంచనాలతో స్టాక్ మార్కెట్లకు ఊపొచ్చింది. ఈ క్రమంలోనే మరోసారి ట్రంప్ టాకో మూమెంట్‌పై చర్చ మొదలైంది. ఇంతకీ ఏంటిది..? ఇప్పటివరకు ట్రంప్ పలు అంశాల్లో తీవ్ర గందరగోళం సృష్టించి, పరిస్థితి చేయిదాటుతుందన్నప్పుడు ఒక్కసారిగా వెనక్కి తగ్గారు. ఆయన రెండోసారి అధికారంలోకి వచ్చిన దగ్గరినుంచి ఇలాంటి సందర్భాలు అనేకం. ముఖ్యంగా ప్రపంచ దేశాలపై టారిఫ్‌లతో విరుచుకుపడిన సమయంలో వాల్‌స్ట్రీట్ (అమెరికా మార్కెట్లు)లో ఈ 'టాకో' పదం ఎక్కువగా వినిపించింది. సుంకాల విషయాన్నే తీసుకుంటే.. ట్రంప్ తీవ్ర బెదిరింపులు చేస్తారు. దాంతో మార్కెట్లన్నీ కుదేలవుతుంటాయి. ఆ వెంటనే వెనక్కి తగ్గడమో, తన నిర్ణయం అమలును ఆలస్యం చేయడమో చేస్తుంటారు. దీనినే మార్కెట్ నిపుణులు 'టాకో' అని పిలుస్తుంటారు. అంటే 'ట్రంప్ ఆల్వేస్ చికెన్స్ ఔట్' అని అర్థం. చికెన్స్ ఔట్ అంటే.. భయం, ఆందోళన, పిరికితనం కారణంగా అనుకున్న ప్లాన్ నుంచి చివరినిమిషంలో వెనక్కి తగ్గడం. ఇజ్రాయెల్‌తో కలిసి అమెరికా మిలిటరీ ఇరాన్‌పై విరుచుకుపడింది. దాంతో హర్మూజ్ అంతరాయాలు, ఇంధన క్షేత్రాలపై దాడులతో చమురు ధరలు



భగ్గుమన్నాయి. యుద్ధం ముందు ఒక బ్యారెల్‌కు 70 డాలర్లుగా ఉన్న ముడిచమురు 100 డాలర్లు దాటింది.దాంతో ప్రపంచవ్యాప్తంగా మార్కెట్లు కుదేల య్యాయి. ద్రవ్యోల్బణ భయాలు ముసురుకున్నాయి. ఇంధన కొరత ఉంటుందన్న ఆందోళనతో సాధారణ ప్రజలు ఎల్పీజీ సిలిండర్లను నిల్వ చేసుకోవడం మొద లుపెట్టారు. కొన్ని దేశాలు వారానికి నాలుగు రోజుల పనికి మారాయి. మరికొన్ని ఇంధన కొరతను ఎదుర్కొ నేందుకు వ్యూహాత్మక నిల్వలను బయటకు తీశాయి. హర్మూజ్ జలసంధిని 48 గంటల్లో తెరవాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అల్టిమేటం జారీ చేయడం.. ప్రతిగా తాము హర్మూజ్‌ను పూర్తిగా మూసివేస్తామని ఇరాన్ హెచ్చరికలతో యుద్ధం ఎటు వెళ్తుందోనన్న భయాలు తీవ్రమయ్యాయి.ఇలాంటి సమయంలో ఒక్కసారిగా ఐదు రోజుల బ్రేక్ ఇస్తున్నా అని ట్రంప్ ప్రకటించారు. ఆ దేశ ఇంధన మౌలిక సదుపాయాలు, విద్యుత్ కేంద్రాలపై దాడులను ఐదు రోజుల వరకు వాయిదా వేయాలని తమ బలగాలను ఆదేశించినట్లు చెప్పారు. ఆ వెంటనే అంతర్జాతీయంగా చమురు ధరలు భారీగా పతనం కాగా.. తగ్గినట్లే తగ్గిన బంగారం, వెండి ధరలు మళ్లీ పరుగులు పెట్టాయి. ట్రంప్ ఇలా ప్రకటనలు చేయడం ఒక జోక్ కాదని, అంతా ప్లాన్ ప్రకారమే చేస్తారని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. మార్కెట్లు ప్రతికూలంగా స్పందించినప్పుడు ట్రంప్ ఇలా వెనక్కి తగ్గుతుంటారని పేర్కొన్నారు.ట్రంప్ సరికొత్త టాకో మూమెంట్‌తో ప్రస్తుతం మార్కెట్లు పుంజుకున్నప్పటికీ.. టారిఫ్‌ల నుంచి బయటపడినట్టుగా యుద్ధం నుంచి బయటకు రావడం సులభం కాదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇరాన్ (ఎతీజీని) నేతతో చర్చలు జరుగుతున్నాయని ట్రంప్ ప్రకటించగా.. అలాంటిదేమీ లేదని ఆ దేశం చెప్పింది. హర్మూజ్ అంతరాయాలు అలాగే ఉన్నాయి. ఇప్పటికే ఇంధన మౌలిక సదుపాయాలు దెబ్బతినడంతో చమురు, గ్యాస్ ధరలు యుద్ధం ముందునాటికి వెంటనే దిగొచ్చే పరిస్థితులు ఏమీ కనిపించడం లేదని వెల్లడించారు. యుద్ధం కొనసాగితే మాత్రం ఈసారి 'టాకో' ట్రేడ్ పనిచేయకపోవచ్చని హెచ్చరించారు. ట్రంప్ టాకోను ముందుకుతెచ్చేది ప్రభుత్వ వ్యూహాల పరంగానా లేక మార్కెట్ ఒత్తిడి పరంగానా అనే ప్రశ్నలు ఎదురవుతున్నాయి.

## 'ఇరాన్‌పై దాడి చేయమని చెప్పింది నువ్వేగా'..

### పీట్ హెగ్సెత్‌పై నెట్టేసిన ట్రంప్..!

**వాషింగ్టన్:** ఇరాన్‌పై యుద్ధానికి సంబంధించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేస్తున్న విభిన్న ప్రకటనలు గందరగో ళానికి దారితీస్తున్నాయి. యుద్ధం నేపథ్యంలో తనపై వస్తున్న విమర్శల నుంచి తప్పించుకునేందుకు.. పక్కవారిపై నిందలు మోపేందుకు ప్రయత్నిస్తున్నట్లుగా కన్పిస్తోంది. తాజాగా ఇరాన్‌పై దాడి చేయమని తొలుత యుద్ధశాఖ మంత్రి పీట్ హెగ్సెత్ పేర్కొన్నట్లు ట్రంప్ తెలిపారు. టెన్నెసీలో జరిగిన ఓ రౌండ్‌టేబుల్ సమావేశంలో ట్రంప్ మాట్లాడారు. ఇరాన్‌పై సైనిక చర్య చేపట్టేముందు కొందరు అధికారులతో తాను జరిపిన చర్చల గురించి వివరించారు. 'నేను పీట్‌తో సహా అనేకమంది యూఎస్ అధికారులకు ఫోన్ చేశాను. పశ్చిమాసియాలో నెలకొన్న సమస్య గురించి వివరించా. కొన్నిరోజుల పాటు సైన్యంతో అక్కడ పోరాడి.. ఆ సమస్యను పరిష్కరించే విషయాన్ని ప్రస్తావించా' అని ట్రంప్ వెల్లడించారు. టెహ్రాన్‌పై దాడికి తొలుత పీట్ హెగ్సెతే (ఖవబివ ఊవణబవబిష్ట్ర) మద్దతు తెలిపినట్లు పేర్కొన్నారు. తన



పక్కన కూర్చున్న హెగ్సెత్‌ను ప్రస్తావిస్తూ.. "పీట్.. ఈ విషయంపై మొదటగా మాట్లాడింది మీరే అనుకుంటున్నా. 'ఇరాన్ వద్ద అణ్వాయుధం ఉండకూడదు. కాబట్టి.. మనం దాడి చేద్దాం' అని మీరే అన్నారు" అని ట్రంప్ వ్యాఖ్యానించారు.ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం నెట్టింట తీవ్ర చర్చకు దారితీశాయి. కాగా.. దీనిపై హెగ్సెత్ ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. ఇక, ఇరాన్‌తో యుద్ధంపై ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ అంత ఆసక్తిగా లేరని ట్రంప్ స్పష్టం చేశారు. ఇరాన్‌పై తమ దాడులకు ప్రతీకారంగా.. గల్ఫ్ దేశాలన్నింటినీ ఆ దేశం లక్ష్యంగా చేసుకోవడం తమను ఆశ్చర్యపరిచిందన్నారు. దీని గురించి తాము ఆలోచించలేదన్నారు.

## వేడిని పట్టుకుంది.. పిచ్చుక దాడి చేసింది..

- అమెరికా ఎఫ్ 35 యుద్ధవిమానాన్ని ఢీకొట్టిన ఇరాన్ తేలికపాటి క్షిపణి
- తాజా పరిణామంతో అత్యాధునిక ఫైటర్‌జెట్ భవితవ్యంపై సందేహాలు..

**వాషింగ్టన్:** ఆర్థికంగానే కాదు... మిలటరీ శక్తిలో అగ్రరాజ్యం అమెరికా. ప్రపంచానికి పోలీసు అని చెప్పవచ్చు. ఎక్కడ అలజడి జరిగినా అక్కడకి వెళుతుంది. అమెరికా మిలట్రీ బడ్జెట్ కొన్ని దేశాల బడ్జెట్ కన్నా ఎక్కువగానే ఉంటుంది. భారీ యుద్ధనౌకలు, రాడార్లు సైతం పసిగట్టలేని స్టెల్త్ విమానాలు వీరి అమ్ముల పొదిలో ఉన్నాయి. అమెరికా వద్ద ఉన్న ఎఫ్-35 యుద్ధవిమానం శత్రువుల రాడార్లకు చిక్కదు. దీంతో శత్రుదేశాల గగనతలాలపై స్వేచ్ఛగా విహరించి దాడులు చేయగలదు. ఇది అమెరికా వద్ద ఉన్న బ్రహ్మాస్త్రం. ఈ విమానం ధర వందల కోట్లలో ఉంటుంది. అయితే పిచ్చుక లాంటి ఇరాన్ ఉష్ణాన్ని పసిగట్టేన్ఫ్రారెడ్ క్షిపణి (మాజిద్ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ) దీనిపై దాడిచేసిందన్న వార్తలు సంచలనంగా మారాయిఎంత అధునాతన ఆయుధమైనా వాటికి కొన్ని పరిమితులు, బలహీనతలు ఉంటాయి. ఎంత రాడార్ల కన్నుగప్పినప్పటికీ ఇంజిన్ బాగా వేడిగా ఉంటుంది. ఇక్కడే ఇరాన్ దెబ్బకొట్టింది. ఆకాశంలో వస్తున్న విమాన ఇంజిన్ ఉష్ణోగ్రతలను



గుర్తించింది. వెంటనే ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థతో దాడి చేసింది. ఫలితంగా దెబ్బతిన్న విమానం కిందవున్న ఎయిర్‌బేస్‌లో అత్యవసరంగా దిగాల్సివచ్చింది. ఇన్‌ఫ్రారెడ్ సెర్చ్ అండ్ ట్రాక్ సెన్సార్లను ఇరాన్ వాడి ఉండవచ్చన్న అనుమానాలను అమెరికా నిఘావర్గాలు వ్యక్తంచేస్తున్నాయి.

### భవితవ్యంపై సందేహాలు..

ఎఫ్-35 విమానాలంటే ఆకాశంలో రారాజు అని చెప్పుకుంటారు. వీటిని దాదాపు 20 దేశాలు వినియోగిస్తున్నాయి. ఖరీదైన ఈ విమానాల్లో మూడు వేరియంట్స్ ఉన్నాయి. ఇరాన్‌పై దాడుల్లో ఇజ్రాయెల్ వీటినే ఉపయోగించి ఆధిపత్యం సాధించింది. మరి ఇలాంటి విమానమే దాడికి గురైందన్న వార్తలు వీటి భవితవ్యంపై సందేహాలు వ్యక్తంచేస్తున్నాయి. అయితే అమెరికా ఈ వార్తలను ధ్రువీకరించలేదు.

## రైల్వే ప్రయాణికులకు అలర్ట్!

### టికెట్ క్యాన్సిలేషన్‌కు కొత్త రూల్స్

**న్యూఢిల్లీ:** భారతీయ రైల్వే టికెట్ క్యాన్సిలేషన్ ఛార్జీల విషయంలో కీలక మార్పులు చేసింది. ట్రైన్ బయల్దేరే సమయం ఆధారంగా టికెట్ సొమ్మును రిఫండ్ చేసే విధానాన్ని సవరించింది. కొత్త రూల్స్ ప్రకారం 72 గంటల ముందు ఎవరైనా కన్ఫామ్ టికెట్‌ను రద్దు చేసుకుంటే పూర్తి మొత్తం రిఫండ్ (క్యాన్సిలేషన్ ఛార్జీలకు లోబడి) చేసేలా మార్పులు చేసింది. బోర్డింగ్ పాయింట్ నిబంధనలనూ మార్చింది. ఈ మేరకు కొత్తగా తీసుకొచ్చిన పలు సంస్కరణలను రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వివరించారు. ఏప్రిల్ 1 నుంచి ఏప్రిల్ 15 మధ్య దశలవారీగా ఈ మార్పులు అమలు చేయనున్నట్లు ప్రకటించారు.ప్రయాణానికి 72 గంటల ముందు టికెట్‌ను రద్దు చేసుకుంటే 'మ్యాగ్జిమమ్ రిఫండ్' చేస్తారు. కొంత క్యాన్సిలేషన్ ఛార్జీలను ఉపసంహరించుకుని మిగిలిన మొత్తాన్ని రిఫండ్ చేస్తారు.ట్రైన్ బయల్దేరడానికి 72 గంటల నుంచి 24 గంటల మధ్య టికెట్ రద్దు చేస్తే 'స్టాండర్డ్ పెనాల్టీ'



విధిస్తారు. టికెట్ ధరలో 25 శాతం మినహాయించుకుని మిగిలిన మొత్తాన్ని (కనీస ఛార్జి ఆధారంగా) రిఫండ్ చేస్తారు.ట్రైన్ బయల్దేరడానికి 24 గంటల ముందు నుంచి 8 గంటల మధ్య టికెట్ రద్దు చేసుకుంటే 'లేట్ క్యాన్సిలేషన్'గా పరిగణించి 50 శాతం ఫేర్‌ను మినహాయించి మిగిలిన మొత్తం రిఫండ్ చేస్తారు.ప్రయాణానికి 8 గంటల ముందు గానీ, ట్రైన్ బయల్దేరిన తర్వాత ఎవరైనా టికెట్ రద్దు చేసుకుంటే ఎలాంటి రిఫండ్ ఉండదు.దీంతో పాటు ప్రయాణానికి 30 నిమిషాల ముందు వరకు బోర్డింగ్ పాయింట్ మార్చుకునే సదుపాయాన్నీ రైల్వేశాఖ కల్పించింది. ముఖ్యంగా నగరాల్లో ఎక్కువ స్టేషన్లు ఉన్నప్పుడు ఈ వెసులుబాటును ప్రయాణికులు ఉపయోగించుకునే అవకాశం ఉంటుంది. ప్రస్తుతానికి చార్ట్ ప్రిపేర్ చేయడానికి ముందు వరకు మాత్రమే అనుమతిస్తున్నారు.గతంలో కౌంటర్ టికెట్‌ను రద్దు చేసుకోవాలంటే రైలు ప్రారంభమయ్యే స్టేషన్‌లో మాత్రమే వెసులుబాటు ఉంది. ఇకపై ఏ స్టేషన్‌లోనైనా క్యాన్సిల్ చేసుకోవచ్చు.అలాగే, ఇ-టికెట్ కలిగిన ప్రయాణికులు టికెట్ డిపాజిట్ రిసీట్ (౧ఆఖీ) ఫైల్ చేయాలంటే మాన్యువల్‌గా చేయాల్సి వచ్చేది. ఇకపై ప్రయాణికుడి ప్రమేయం లేకుండా టీడీఆర్ రూల్స్‌ను అనుసరించి ఆటోమేటిక్‌గా రిఫండ్ చేస్తారు.కౌంటర్ టికెట్‌పై ప్రయాణానికి 30 నిమిషాల ముందు కూడా ఇకపై ప్రయాణ తరగతిని అప్‌గ్రేడ్ చేసుకునే వెసులుబాటును కల్పిస్తున్నట్లు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు.

క్యాన్సిలేషన్ ఛార్జీలు ప్రస్తుతం ఇలా..

ప్రస్తుతం రైలు బయల్దేరడానికి 48 గంటల ముందు టికెట్ రద్దు చేసుకుంటే ఏసీ ఎగ్జిక్యూటివ్, ఏసీ ఫస్ట్ ప్రయాణికుల నుంచి రూ.240+ జీఎస్టీ, ఏసీ ఛైర్‌కార్‌కు రూ.180+ జీఎస్టీ చొప్పున క్యాన్సిలేషన్ ఛార్జీలు విధిస్తున్నారు. స్లీపర్ క్లాస్‌కు రూ.120, సెకండ్ క్లాస్‌కు రూ.60 చొప్పున వసూలు చేస్తున్నారు. అదే ప్రయాణానికి 48 గంటల నుంచి 12 గంటల ముందైతే 25 శాతం, 12 గంటల నుంచి 4 గంటల మధ్య 50 శాతం టికెట్ ధరను మినహాయించుకుని మిగిలిన మొత్తాన్ని రిఫండ్ చేస్తున్నారు. ప్రయాణానికి 4 గంటల కంటే తక్కువ సమయం ఉంటే రిఫండ్‌ను అనుమతించడం లేదు.

## సార్వభౌమ దేశాల హక్కులను అగ్రరాజ్యం కాలరాస్తోంది

### అమెరికా దూకుడును తప్పుపట్టిన కిమ్ జాంగ్

ప్యోంగ్‌యాంగ్(జనంసాక్షి): ఇరాన్‌పై దాడి చేసిన అమెరికా దూకుడు వైఖరిని ఉత్తర కొరియా నేత కిమ్ జాంగ్ ఉన్ తప్పుపట్టారు. సోమవారం పార్లమెంట్‌లో మాట్లాడుతూ తమ దేశం సమకూర్చుకుంటున్న అణ్వాయుధాలను ఆయన సమర్థించుకున్నారు. కిమ్ ప్రసంగానికి చెందిన అంశాలను మంగళవారం ఆ దేశ మీడియా రిలీజ్ చేసింది. దేశంలో అన్ని రంగాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నట్లు కిమ్ చెప్పారు. సైన్యం, భద్రత అంశంలోనూ తమ ప్రభుత్వం చర్యలు తీసుకున్నదన్నారు.ఇరాన్‌లో కొనసాగుతున్న అమెరికా దాడుల గురించి ప్రస్తావిస్తూ.. సార్వభౌమ దేశాల హక్కులను అగ్రరాజ్యం కాలరాస్తోందన్నారు. ఈ నేపథ్యంలో తమ ప్రాంత సుస్థిరత, శాంతి కోసం అణ్వాయుధాల సమీకరణ అవసరం అని అన్నారు. కిమ్ తన ప్రసంగంలో నేరుగా ట్రంప్ పేరును ప్రస్తావించలేదు. కానీ, అమెరికా ప్రభుత్వం ఉగ్ర దాడులకు పాల్పడుతున్నట్లు ఆరోపించారు. ప్రపంచవ్యాప్తంగా దూకుడుగా వ్యవహరిస్తోందన్నారు. ఇరాన్‌తో ఫలప్రదంగా చర్చలు జరుగుతున్నట్లు ట్రంప్ చేసిన వ్యాఖ్యలను ఆయన ప్రస్తావిస్తూ.. సమరమైనా, సంధి అయినా, ఆ నిర్ణయం అమెరికా చేతుల్లోనే ఉందన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం
25 మార్చి 2026

## మహిళపై బలత్కారానికి ప్రయత్నించిన యువకుడికి 7నేలల జైలు శిక్ష

### రెండు వేల జరినామా విధించిన జడ్జి

**చిగురుమామిడి:** ఇంట్లో ఒంటరిగా ఉన్న మహిళపై బలత్కారానికి ప్రయత్నించిన తాటిపల్లి ఉదయ్ కుమార్ అనే యువకుడికి 7నెలల జైలు శిక్షతో పాటు,రెండు వేల రూపాయల జరినమను కరీంనగర్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి రాజేశ్వర్ విధించినట్లు చిగురుమామిడి ఎస్ఐ పృథ్వీధర్ గౌడ్ తెలిపారు.ఎస్సై పృథ్వీధర్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం 2015సంవత్సరంలో చిగురుమామిడి మండలం ఓగులాపూర్ గ్రామానికి చెందిన ఓ మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు తాటిపల్లి ఉదయ్ కుమార్‌పైన అప్పటి హెడ్ కానిస్టేబుల్ చంద్రమౌళి దర్యాప్తు చేసి అతనిపై 448,354 బి సెక్షన్ల ప్రకారం కేసు నమోదు చేశారు.క్రైమ్ నెంబర్ 60/2015పై కోర్టులో విచారణ జరిపిన జడ్జి రాజేశ్వర్ నిందితునికి 7నెలల జైలు శిక్షతోపాటు 2వేల జరిమానా విధించడం జరిగిందన్నారు. తప్పు చేసిన నిందితుడికి శిక్ష పడేందుకు కృషి చేసిన కోర్ట్ కానిస్టేబుల్ గణేష్, అరవింద్‌ను ఎస్సై అభినందించారు.

## నిబంధనలు పాటించని ఇటుక బట్టి పర్మిషన్ రద్దు చేయాలి

- కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన కౌన్సిలర్ పోతర వేణి శ్రీలత క్రాంతి



**మంథని, ( జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని - పెద్దపల్లి ప్రధాన రహదారిపై గంగాపురి - బొయిన్ పేట్ ముఖ్య రహదారి మధ్యలో ఉన్న ఇటుక బట్టి యజమాని కనీస నిబంధనలు పాటించడం లేదని.. ఇటుక బట్టి వలన అనేక అనర్థాలు ప్రమాదాలు, మరణాలు జరుగుతున్నాయని వెంటనే ఈ ఇటుక బట్టి అనుమతులను రద్దు చేసి అక్కడి నుంచి తొలగించాలని కోరుతూ మంగళవారం మంథని మున్సిపల్ ఆరో వార్డు కౌన్సిలర్ పోతార వేణి శ్రీలత క్రాంతి పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఇటుక బట్టికి కావాల్సిన బొగ్గును అనుమతి లేకుండా అక్రమంగా తీసుకువచ్చి ఇటుక బట్టీలో వాడుతున్నారని ఆమె ఆరోపించారు. ఇన్ని సంవత్సరాల నుండి బొగ్గు కొనుగోలు ఎక్కడ చేస్తున్నాడు వాటి అనుమతి పత్రాలు ఉన్నాయా లేదా తనిఖీ చేయాలని కోరారు. అలాగే ఇటుక తయారీకి కావలసిన మట్టి ఎక్కడి నుంచి తీసుకొస్తున్నారు వాటి వివరాలను కూడా పరిశీలించాలని కోరారు. ప్రధాన రహదారికి ఆనుకుని బట్టి ఉండడంతో వాయు కాలుష్యం ఏర్పడి వాటి నుంచి వచ్చే బూడిద రేణువులు కళ్ళల్లో పడి ఇప్పటికి వందల సంఖ్యలో రోడ్డు ప్రమాదాలు జరగడమే కాకుండా పదుల సంఖ్యలో మరణాలు కూడా జరిగాయి అన్నారు. ఇటుక బట్టి సమీపంలో ఉన్న వారి విద్యుత్ వైర్ల కారణంగా ఇటుక బట్టీలోకి వచ్చే లారీలతో విద్యుత్ ప్రమాదాలు జరిగి మరణించిన సంఘటనలు కూడా ఎన్నో ఉన్నాయన్నారు. ఇటుక బట్టీలో ఇతర రాష్ట్రాల నుండి కూలీలను పనిచేయడానికి తీసుకవచ్చి కార్మికులకు కార్మిక చట్టాలను అమలు చేయకుండా, వారికి కనీస వసతులు కూడా ఏర్పాటు లేదన్నారు. కార్మికుల పిల్లలకు పాఠశాల, కనీస వైద్య సదుపాయాలు లేవని, పూర్తిస్థాయిలో నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న ఇటుక బట్టి పై చర్యలు తీసుకోవాలని కోరారు. మంత్రి శ్రీధర్ బాబు గంగాపురి నుండి బొయిన్ పెట్ కు ఇటివల బొక్కలవాగు మీదుగా ప్రభుత్వం భారి బ్రిడ్జి మంజూరు చేసింది. ఈ ఇటుక బట్టి వలన బ్రిడ్జి పనులకు ఆటంకాలు కలగడమే కాకుండా ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని, వీటన్నిటిని పరిగణంలోకి తీసుకొని ఎంతో మంది మరణాలకు కారణమైన ఈ ఇటుక బట్టి పర్మిషన్ తక్షణమే రద్దు చేసి అక్కడి నుంచి తొలగించాలని కలెక్టర్ కు చేసిన ఫిర్యాదులు కౌన్సిలర్ శ్రీలత క్రాంతి పేర్కొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

### - పాలకుర్తి మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.



**గోదావరిఖని, జనంసాక్షి :** భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాలకుర్తి మండలంలో పర్యటించారు. పాలకుర్తి మండలంలోని తహసిల్దార్ కార్యాలయం, కన్నాల మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల, కన్నాల అంగన్వాడీ కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ తహసిల్దార్ కార్యాలయంలో స్లాట్ బుకింగ్ ప్రకారం రిజిస్ట్రేషన్ సజావుగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. భూ భారతి పోర్టల్ లో వచ్చే దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. 99 రోజుల కార్యక్రమంలో భాగంగా కార్యాలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పాత సామాగ్రిని పూర్తిస్థాయిలో విక్రయించాలని అన్నారు. కన్నాల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన నాణ్యతను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు ప్రాథమిక విద్య ప్రమాణాలు అదే విధంగా ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అనంతరం పాలకుర్తి మండలం లోని నక్కి రెడ్డి పల్లి(కన్నాల) అంగన్వాడి కేంద్రం ఆకస్మిక తనిఖీ చేసి అంగన్వాడీ కేంద్రంలో పిల్లల ఎదుగుదల పై శ్రద్ధ పెట్టాలని, నిబంధనల ప్రకారం పౌష్టికాహారాన్ని అందించాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్య ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ఈ పర్యటనలో తహసిల్దార్ సునీత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో ఎన్‌సిసి శిబిరం

### అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి.




**కరీంనగర్ బ్యూరో, మార్చి 24 (జనంసాక్షి) :** విద్యార్థులకు దేశభక్తి పట్ల ఆసక్తిని పెంపొందించాలని, దేశం పట్ల నిర్వర్తించేటువంటి పలు హక్కులను, విధులను ప్రణాళిక బద్ధంగా తెలియపరచాలని తద్వారా వారు బాధ్యతయుతంగా వ్యవహరిస్తారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్నటువంటి ఎన్‌సిసి శిబిరంలో శిక్షణ పొందుతున్న కెడెట్లతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నేటి పోటీ ప్రపంచంలో ప్రతి విద్యార్థికి నైతిక విలువల పట్ల కనీస అవగాహనతో పాటు వాటిని అమలుపరిచే విధానాలను తెలుసుకోవాలని వారు సూచించారు. విధేయతతో ప్రవర్తించాలని, ఏకాగ్రతతో పనులను చేపట్టాలని తోటి వారితో ప్రేమ ఆప్యాయలతో మెదలాలని, ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తం అందించాలని ఈ విధంగా తదితర గుణాలను విద్యార్థులకు తెలియపరచాలని ప్రధానంగా విద్యార్థులు పలు బాధ్యతలను ఎటువంటి సందేహం లేకుండా ఆటంకం లేకుండా నిర్వర్తించాలని చెప్పారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో ఎన్‌సిసి క్రెడిట్లకు ప్రత్యేకత ఉన్నదని, వారికి ఎన్సిసి మార్గదర్శకాలను పాటిస్తూ శిక్షను ఇప్పిస్తున్నామని వారు చెప్పారు. ఈ క్రమంలో సుమారు 150 మంది విద్యార్థులకు శిక్షణతో పాటు భోజన వసతిని కల్పిస్తున్నామని తెలుపుతూ ప్రభుత్వం వారి ఆదేశానుసారం ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. విద్యార్థులకు ఎటువంటి లోటు లేకుండా అత్యంత నాణ్యమైన ఆహారాన్ని అందించడం ద్వారా విద్యార్థులు సంతోషాన్ని వ్యక్తం చేయడంతో పాటు యజమాన్యానికి కృతజ్ఞత తెలిపారు. ఎన్సిసి అధికారులు సైతం చక్కటి వసతులను కల్పించిన నరేందర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎన్సిసి అధికారులు సిద్దిపేట, కరీంనగర్, సిరిసిల్ల పాఠశాలల నుండి విచ్చేసిన క్రెడిట్‌లు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## షీ లీడ్స్ - 2026" కాన్ఫరెన్స్‌తో మహిళా పోలీసులకు సాధికారత వేదిక

### కరీంనగర్ పోలీస్ వినూత్న కార్యక్రమం



**కరీంనగర్ బ్యూరో, మార్చి 24 (జనంసాక్షి) :** మహిళా పోలీసు అధికారుల్లో నైపుణ్యం, ఆత్మవిశ్వాసం, లీడర్‌షిప్ లక్షణాలను పెంపొందించే లక్ష్యంతో కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో "షీ లీడ్స్ - 2026" (కాన్ఫరెన్స్ విత్ విమెన్ పోలీస్ ఆఫీసర్స్ 3.0) కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మంగళవారం అస్త్ర కన్వెన్షన్ హాల్‌లో జరిగిన ఈ సదస్సును కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ముఖ్య అతిథిగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజ రక్షణలో మహిళా పోలీసులు కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. కేవలం అధికారం కోసం కాకుండా, సేవా భావంతో, రక్షణాత్మక దృక్పథంతో బాధ్యతలు నిర్వహించాలని మహిళా అధికారులను ప్రోత్సహించారు. ఒక రోజంతా నిర్వహించిన ఈ సదస్సులో పలు ఆసక్తికర అంశాలపై చర్చలు, అవగాహనా కార్యక్రమాలు జరిగాయి. డా. మొహమ్మద్ అబ్దుల్ కలాం మహిళా అధికారుల్లో మనోధైర్యాన్ని నింపే విధంగా ప్రసంగించారు. దీప్తి ఆరోగ్యం, యోగా, పోషకాహారం, ఆహార నియమాలపై వివరించారు. ఏసీపీ హుజూరాబాద్ వి. మాధవి బాధితులు, నిందితులు, ఆందోళనకారులతో వ్యవహరించాల్సిన తీరుపై ప్రత్యేక అవగాహన కల్పించారు.మధ్యాహ్నం సెషన్‌లో మహిళా అధికారుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించి ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఇందులో జనరల్ చెకప్, గైనకాలజీ సంప్రదింపులు, క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు, నేత్ర పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమం ముగింపులో పాల్గొన్న మహిళా అధికారులకు బహుమతులు అందజేసి, అతిథులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (అడ్మిన్) వెంకటరమణ, ఏసీపీ హుజూరాబాద్ వి. మాధవి, ఏసీపీ సీటీసీ వేణుగోపాల్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు రజినీకాంత్, కిరణ్ కుమార్, కరీంనగర్ కమిషనరేట్‌కు చెందిన మహిళా అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆశా వర్కర్లకు18,000.వేల వేతనం ఇవ్వాలి

### బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు టైగర్ కృష్ణయ్య.



**ధారూర్ మర్చి 24(జనంసాక్షి) :** మండల కేంద్రంలో ఆశా వర్కర్ల సమ్మె ఉధృతంగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా ధారూర్ నాగసముందర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆశా కార్యకర్తలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంల ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు టైగర్ కృష్ణయ్య పాల్గొని మాట్లాడుతూ...ఆశా వర్కర్లకు నెలకు రూ.18,000 వేల వేతనం తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇప్పటివరకు పెండింగ్‌లో ఉన్న జీతాలను వెంటనే చెల్లించాలని,ఆశా కార్యకర్తలకు రూ.50 లక్షల ప్రమాద బీమా కల్పించాలని, ఇండ్లు లేని ఆశాలకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని ఆయన కోరారు. సమ్మెలో ఉన్నప్పటికీ కొంతమంది మెడికల్ అధికారులు, నర్సులు ఆశాలను డ్యూటీలు చేయాలని ఒత్తిడి చేయడం సరైన పద్ధతి కాదని,వెంటనే ఈ వేధింపులను నిలిపివేయాలని హెచ్చరించారు.గత మూడు నెలలుగా జీతాలు అందక ఆశా కార్యకర్తలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,కుటుంబ పోషణ,పిల్లల విద్య, రోజువారీ అవసరాలు ఎలా నిర్వహించాలో పరిస్థితి దయనీయంగా ఉందని కృష్ణయ్య ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రవ్యాప్తంగా ఆశా వర్కర్లు ఐక్యంగా సమ్మె కొనసాగించడం అభినందనీయం అని తెలిపారు.ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.అలాగే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీలో ఆశా వర్కర్ల సమస్యలను ప్రస్తావిస్తూ వారికి మద్దతుగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సునీత, జమున, విజయ లక్ష్మి, కళావతి,లక్ష్మి,లావణ్య, మంజుల, అపరంజిత, సుజాత, గంగమ్మ, అనిత, అరుణ, ప్రమీల, సలీమా బేగం, అంజమ్మ, లత, సుగుణ,సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదు!

- ధరణి 2020 నుంచి భూభారతి 2025 వరకు..
- ప్రజామిత్ర రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు
- లక్షల ఎకరాలు నిషేధిత జాబితాలో.. కొత్తగా 18 లక్షల ఇళ్లు, 9 లక్షల ప్లాట్లు జోడింపు
- భూకబ్జాలు, కుంభకోణాలు పెరిగాయి..
- రైతులు ఇంకా రెవెన్యూ ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారు



**కరీంనగర్ బ్యూరో, మార్చి 24 (జనంసాక్షి) :** నాటి ధరణి 2020 నుంచి నేటి భూభారతి 2025 వరకు భూ సమస్యలు పరిష్కారం అయినాయా అని ప్రజామిత్ర ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మంగళవారం ప్రజామిత్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత రెవెన్యూ చట్టాలైన 1971 ఆర్ఓఆర్ యాక్ట్‌ను రద్దు చేసి ధరణి 2020 తీసుకురావడం ద్వారా రెవెన్యూ వ్యవస్థను అగాధంలోకి నెట్టేశారని ఆరోపించారు.

లక్షల ఎకరాల భూమిని నిషేధిత జాబితాలోకి పంపి రైతులను, ప్రజలను అల్లకల్లోలం చేశారని విమర్శించారు. నిషేధిత జాబితాలో ఉండాల్సిన భూములను జనరల్ కేటగిరిగా మార్చి భూకబ్జాలకు ఆస్కారం కల్పించారని, దీంతో కోట్ల రూపాయల భూ కుంభకోణాలు జరిగాయని అన్నారు. భూ సమస్యలతో కొద్దిమంది రైతులు చనిపోయిన సంఘటనలు కూడా జరిగాయని, లక్షలాది మంది రెవెన్యూ ఆఫీసుల చుట్టూ తిరిగి విసిగిపోయారని తెలిపారు. ధరణి సమస్యలు ఇంకా పరిష్కారం కాకుండానే భూభారతి 2025 వచ్చిందని, కానీ సమస్యలు మరింత పెరిగాయని ఆయన ఆరోపించారు. తెలంగాణ హైకోర్టు సూచనల మేరకు నిషేధిత జాబితాను పునరుద్ధరించడంతో రాష్ట్రవ్యాప్తంగా 18 లక్షల ఇళ్లు, 9 లక్షల ఓపెన్ ప్లాట్లు, కరీంనగర్ పట్టణంలోనే 4,500 ఇళ్లు నిషేధిత జాబితాలోకి వెళ్లాయని వివరించారు. ఉన్న సమస్యలు పరిష్కారం కాకుండా కొత్త సమస్యలు తలెత్తాయని, ఇది ప్రజలను, రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌ను ఇబ్బందుల్లోకి నెట్టేస్తుందని హెచ్చరించారు. ఈ చర్యల వల్ల అవినీతికి మరింత ఆస్కారం ఏర్పడుతుందని, ప్రభుత్వ పెద్దలు ప్రజల సమస్యలను ఎలా పరిష్కరిస్తారో చూడాలని కొరివి వేణుగోపాల్ అన్నారు. ఆనాటి ధరణి నుంచి నేటి భూభారతి వరకు భూ సమస్యలు పరిష్కారం అయినాయా లేవా అనే అంశంపై రాష్ట్ర స్థాయి సదస్సును కరీంనగర్‌లో త్వరలో ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఈ మీడియా సమావేశంలో ప్రజామిత్ర నాయకులు ఉరుమల్ల విశ్వం, నల్లాల కనకరాజు, చామనపల్లి లక్ష్మి, పున్నం జగదీష్, మంద మధుకరణ్, మహాదేవుని భార్గవి, గొర్రె రాజయ్య, సంధ్య గౌడ్ పాల్గొన్నారు.

## ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని బాధ్యతాయుతంగా అమలు చేయాలి

- 99 రోజుల ప్రణాళికలో ఒక్క ఫైల్ కూడా పెండింగ్‌లో ఉండకూడదు
- వేసవిలో తాగునీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు
- నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం : జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి ఆదేశం



**ఇబ్రహీంపట్నం, మార్చి 24 (జనం సాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక' కార్యక్రమాన్ని బాధ్యతాయుతంగా, సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్లు కె. చంద్రారెడ్డి, కె. శ్రీనివాస్‌లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా అధికారులు, ఆర్‌డీఓలు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, ఇంజినీరింగ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం 10 థీములతో చేపట్టిన 'ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక' పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల వారీగా పారిశుద్ధ్యం, విద్యుత్ మరమ్మత్తులు, భవనాల మరమ్మత్తు, పెయింటింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని, కార్యాలయాల పరిశుభ్రత, ఫైళ్ల క్లియరెన్స్ పూర్తి చేయాలని ఆదేశించారు. ఏ ఒక్క శాఖలో కూడా ఒక్క ఫైల్ కూడా పెండింగ్‌లో ఉండకూడదని, మంజూరైన పనులను వెంటనే గ్రౌండింగ్ చేయాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు మరియు వాటి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, జనన-మరణ ధృవీకరణ పత్రాలు, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ ఫైళ్లు త్వరగా క్లియర్ చేయాలని తెలిపారు. 99 రోజుల 'ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక' కార్యక్రమాన్ని నిర్లక్ష్యంగా కాకుండా బాధ్యతాయుతంగా అమలు చేయాలని, నిర్లక్ష్యం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ప్రస్తుతం వేసవి కాలం కాబట్టి తాగునీటి సమస్య ఎక్కడా రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, పైపు లీకేజీలు లేకుండా చూడాలని, అవసరమైన చోట బోరు మోటార్లు, హ్యాండ్ పంపులు, ఇతర తాగునీటి వనరుల మరమ్మత్తు పనులు వేగంగా చేపట్టాలని ఆదేశించారు. జిల్లా స్థాయి అధికారులు మారుమూల ప్రాంతాలను కూడా సందర్శించి వాస్తవ పరిస్థితిని స్వయంగా పరిశీలించాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్లు, మిషన్ భగీరథ, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, ఎంపీడీఓలు సమన్వయంతో పని చేయాలని, నీటి కొరత ఏర్పడకుండా చేపడుతున్న చర్యలను ప్రజలకు తెలిసేలా చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి శాఖ ఈ-ఆఫీస్ నిర్వహణను కూడా సక్రమంగా చేపట్టాలని ఆదేశించారు. ఈ వీడియో సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. చంద్రారెడ్డి, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) కె. శ్రీనివాస్, డీఆర్‌ఓ సంగీతం, జడ్‌పీ సీఈఓ కృష్ణారెడ్డి, డీపీఓ సురేష్ మోహన్, సీపీఓ సౌమ్య, పీడీ డీఆర్‌డీఏ శ్రీలత, వ్యవసాయ శాఖ అధికారి ఉషా, పౌరసరఫరాల శాఖ అధికారి వనజా, మిషన్ భగీరథ అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు, సంక్షేమ శాఖ అధికారులు, ఆర్‌డీఓలు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ సిరిసిల్లగా తీర్చిదిద్దుకోవాలి

### ఎంసీఎస్, చైర్ పర్సన్ జిందం కళ

**సిరిసిల్ల టౌన్ మార్చి 24 (జనం సాక్షి) :** పట్టణాన్ని స్వచ్ఛ సిరిసిల్లగా రూపుదిద్దుకోవాలని, మునిసిపల్ చైర్ పర్సన్ జిందం కళ చక్రపాణి పట్టణ ప్రజలకు పిలుపునిచ్చారు.సిరిసిల్ల పట్టణంలో పురపాలక సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక పారిశుధ్య నిర్వహణ కార్యక్రమాలను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని పరిసరాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దడం కోసం అన్ని వార్డులలో ఈ ప్రత్యేక పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని. ప్రజలందరూ సిరిసిల్ల పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడంలో భాగస్వాములు అవుతూ బహిరంగ ప్రదేశాలలో మురికినీటి నిర్వహణ కాలువల్లో చెత్తను వేయకుండా తడి,పొడి హానికరమైన చెత్తలుగా వేరు చేసి మున్సిపల్ చెత్త సేకరణ వాహనంకు అందించాలని కోరారు. అందరం కలిసి సిరిసిల్లను స్వచ్ఛ సిరిసిల్లగా తీర్చిదిద్దాలన్నారు. అదేవిధంగా ఈ ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున ప్రజలందరూ పురపాలక సంఘానికి చెల్లించవలసిన పన్నులను సకాలంలో చెల్లించి సిరిసిల్ల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జిందం చక్రపాణి, మున్సిపల్ కౌన్సిలర్ దార్ణం అరుణ లక్ష్మీనారాయణ, సానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్, మున్సిపల్ జవాన్లు సిబ్బంది పాల్గొన్నారు.

## టీబీ రహిత జిల్లాగా తీర్చిదిద్దడంలో భాగస్వామ్యులు కావాలి





- బోయినపల్లి మండలం కొదురుపాక పీహెచ్ సీలో ప్రపంచ టీబీ నివారణ దినోత్సవం
- పేషెంట్లకు పోషకాహార కిట్ల పంపిణీ : కలెక్టర్ గరిమ అగ్రవాల్
- ఉత్తమ వైద్య సేవలు అందించిన వైద్యులకు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేత

**బోయిన్ పల్లి, మార్చి 24 (జనం సాక్షి) :** టీబీ రహిత జిల్లాగా తీర్చిదిద్దే కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు.ప్రపంచ టీబీ నివారణ దినోత్సవాన్ని బోయినపల్లి మండలం కొదురుపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్ సీ)లో మంగళవారం నిర్వహించగా, కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా 15 మంది టీబీ బాధితులకు పోషకాహార కిట్లు, కోడిగుడ్లను కలెక్టర్ గరిమ అగ్రవాల్, అధికారులు పంపిణీ చేశారు.అలాగే టీబీ రహిత గ్రామాలుగా ప్రకటించిన 20 గ్రామాల కార్యదర్శులు, వైద్య సిబ్బందికి ప్రశంసా పత్రాలు, ఉత్తమ సేవలు అందిస్తున్న డాక్టర్లు, వైద్య సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందించి, శాలువాతో సన్మానించారు. వారి సేవలను కొనియాడారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలో మొబైల్ ఎక్స్ రే యంత్రం ద్వారా జిల్లాలోని 42 గ్రామాల్లో మొత్తం 100 రోజుల్లో చేయనున్న వ్యాధి నిర్ధారణ పరీక్షల ప్రోగ్రామ్ ను కలెక్టర్ ప్రారంభించారు. రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. టీబీ నివారణ దినోత్సవం సందర్భంగా పోస్టర్లు ఆవిష్కరించి, ప్రతిజ్ఞ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మార్చి 6 నుంచి జూన్ 12 వ తేదీ వరకు అన్ని శాఖలకు సంబంధించిన కార్యక్రమాలు చేపడు తున్నామని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య నిపుణులతో సేవలు అందిస్తున్నామని వివరించారు. రెసిడెన్షియల్ విద్యాలయాల్లో విద్యార్థులకు సైతం వైద్య పరీక్షలు చేయిస్తున్నామని తెలిపారు.టీబీ ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా జిల్లాలో టీబీ నిర్ధారణ ఆరోగ్య పరీక్షలు మొబైల్ వాహనం, ఎక్స్ రే యంత్రం ద్వారా ప్రణాళిక ప్రకారం చేస్తారని, మందులు పంపిణీ చేస్తారని తెలిపారు. మెరుగైన వైద్య సేవల కోసం జిల్లా, ఇతర ఆసుపత్రులకు తరలించి వైద్యం అందించాలని సూచించారు. టీబీ బాధితులకు ప్రతి నెలా వెయ్యి రూపాయల ఆర్థిక సహాయం ప్రభుత్వం అందిస్తున్నదని వెల్లడించారు. పేషెంట్లు కచ్చితంగా మందులు వాడుతూ పోషకాహారం తీసుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా 360 మందికి పోషకాహార కిట్లు పంపిణీ చేశామని కలెక్టర్ తెలిపారు.సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి రజిత, ప్రోగ్రామ్ ఆఫీసర్ అనిత, డిప్యూటీ డీఎం హెచ్ ఓ నాగేంద్ర బాబు, వైద్యులు శంకర్, సత్యనారాయణ, ఆనంద్ రెడ్డి, మెడికల్ ఆఫీసర్ రేణు ప్రియాంక, రాజు కుమార్, తహసీల్దార్ నారాయణ రెడ్డి, సర్పంచ్‌కే మంజుల, ఎంపీఓ శ్రీధర్, టీబీ సూపర్ వైజర్లు పాల్గొన్నారు.

## యాసంగి ధాన్యం కొనుగోళ్లకు సన్నద్ధం కావాలి

- కొనుగోలు కేంద్రాల్లో అన్ని మౌలిక సదుపాయాలు ఉండాలి
- జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా




**కరీంనగర్ బ్యూరో, మార్చి 24 (జనంసాక్షి) :** యాసంగి సీజన్ ధాన్యం కొనుగోళ్లకు అధికారులు సన్నద్ధం కావాలని, కొనుగోలు కేంద్రాల్లో అన్ని మౌలిక సదుపాయాలు సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు. ఈ ఏడాది యాసంగి ధాన్యం కొనుగోళ్ల ప్రణాళికపై జిల్లా ధాన్యం కొనుగోలు కమిటీ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగింది. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ... ఈ ఏడాది యాసంగి సీజన్‌లో 2 లక్షల 73 వేల 550 ఎకరాల్లో వరి ధాన్యం సాగైందని తెలిపారు. 6 లక్షల 46వేల 320 మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అంచనా వేస్తున్నామని, 3 లక్షల 67 వేలా 776 మెట్రిక్ టన్నుల ధాన్యం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని అన్నారు. జిల్లాలో ఐకెపి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, డిసిఎంఎస్, హాకా ద్వారా 322 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా పౌరసరఫరాలు, కో-ఆపరేటివ్, డి ఆర్ డి ఓ, మార్కెటింగ్ తదితర శాఖల అధికారులు ఇందుకు సన్నద్ధంగా ఉండాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో తార్పాలిన్, తేమయంత్రాలు, బరువుతూచే యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, డ్రైయర్లు, కాలిపర్స్ వంటి సదుపాయాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. రైతులకు అవసరమైన అన్ని వసతులు కల్పించాలని అన్నారు. పూర్తిగా పక్వానికి వచ్చిన ధాన్యం మాత్రమే కోసేలా రైతులకు, హార్వెస్టర్ల యజమానులకు అవగాహన కల్పించాలని సూచించారు. రైస్ మిల్లులకు ధాన్యం కేటాయింపు ధాన్యం, రవాణా తదితర ఏర్పాట్లు నిబంధనల ప్రకారం జరగాలని ఆదేశించారు. అకాల వర్షాలకు ధాన్యం తడవకుండా తగిన ఏర్పాట్లు చేయాలని, లోతట్టు ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయవద్దని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, అడిషనల్ డీసీపీ వెంకటరమణ, జిల్లా పౌరసరఫరాల అధికారి నర్సింగారావు, పౌరసరఫరాల సంస్థ డిఎం రజనీకాంత్, డి.ఆర్.డి.ఓ శ్రీధర్, డి.సి.ఓ రామానుజాచార్య, డిఎమ్ఓ షాబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.




# నకిలీ కుల సర్టిఫికేట్‌తో... టీచర్ కొలువు

## ఒకే వ్యక్తి ఒక చోట ఎస్‌సీ.. మరో చోట ఎస్‌టీ

**తెలంగాణ విద్యాశాఖలో అర్హులైన నిరుద్యోగుల కళ్లకు గంతలు కట్టి నకిలీ కుల ధృవీకరణ పత్రాలతో ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగాన్ని చేజిక్కించు కున్న ఒక సంచలన ఉదంతం రంగారెడ్డి జిల్లాలో వెలుగులోకి వచ్చింది. పక్క రాష్ట్రం నుండి వచ్చి, తన అసలు సామాజిక వర్గాన్ని దాచిపెట్టి, రిజర్వేషన్ కోటాను అడ్డదారిలో పొందిన ఒక మహిళా ఉపాధ్యాయురాలి వ్యవహారం ఇప్పుడు జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఈ అక్రమ నియామకంపై పూర్తి ఆధారాలతో సహా ఉస్మానియా యూనివర్సిటీ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకుడు, విద్యావంతుడైన బర్యావత్ నరేందర్ నాయక్ రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో ఈ వ్యవహారం వెలుగు చూసింది.**

- **అడ్డదారిలో ప్రభుత్వ ఉద్యోగం సాధించిన మహిళా ఉపాధ్యాయురాలు**
- **ఉద్యోగానికి పంగనామా పెట్టి... ఎంబీఏ పూర్తి... ఎస్సీ కోటాలో స్కాలర్‌షిప్**
- **ఎంబీఏ స్కాలర్‌షిప్ కూడా ఎస్‌సీ కోటాలో.. ఉద్యోగం పొందిన తర్వాత పంగనామా**
- **ఫిర్యాదు చేసిన యూనివర్సిటీ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకుడు**

**రంగారెడ్డి, మార్చ్ 22 (జనం సాక్షి)**
రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం, ఎలిమినేడు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఎర్ర రమణ అనే మహిళ సెకండరీ గ్రేడ్ టీచర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. అయితే, ఆమె ఉద్యోగ ప్రస్థానం వెనుక పెద్ద మోసం దాగి ఉందని ఫిర్యాదుదారు ఆరోపిస్తున్నారు. వాస్తవానికి ఆమె నల్లగొండ జిల్లా దేవరకొండ రెవెన్యూ డివిజన్ పరిధిలోని, పీఏపల్లి మండలం దుగ్యాల గ్రామవాసి ఎర్ర చిన్న మల్లయ్య భార్య ఎర్ర కాంతమ్మ కులం ఎస్సీ మాల వీరికి సులోచన, వెంకటమ్మ, సుశీల, ఎర్రసరస్వతి, ఎర్ర రమణ ఐదు మంది సంతానం అందరూ కూతుర్లే . నాలుగో కూతురు ఎర్ర సరస్వతి హైదరాబాద్ నగరంలోని ఎల్బీనగర్ బహదూర్ గూడ మండల పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా 2021 వరకు విధులు నిర్వహించారు. ఆమె ఎస్సీగా భూమిని పొంది, రైతుబంధు పథకంలో, పాస్ పుస్తకం నెంబర్ టి 250141163 ద్వారా ప్రయోజనం పొందుతున్నట్లు సమాచారం,
ఒకే వ్యక్తి ఒక చోట ఎస్సీగా ప్రయోజనం పొందుతూ, మరోచోట ఎస్టీ కోటాలో ప్రభుత్వ ఉద్యోగం చేయడం తీవ్రమైన నేరమని సామాజిక విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అంతేకాకుండా, ఆమె అడ్మిషన్ రిజిస్టర్ నెం. 2354లో కూడా ఆమె సామాజిక వర్గం ఎస్సీ మాల అని, స్పష్టంగా నమోదై ఉన్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, గుంటూరు జిల్లా తెనాలి మండలం, అంగలకుదురు గ్రామానికి చెందిన వారిగా నకిలీ ధ్రువపత్రాలు సృష్టించి 2001 జిల్లా సెలక్షన్ కమిటీ డిఎస్సీ నియామకాల్లో ఆమె తెలంగాణలోని ఎస్టీ గిరిజన మహిళా కోటా కింద, తప్పుడు సర్టిఫికెట్లను సమర్పించి ఉద్యోగం సాధించినట్లు ఆధారాలు ఉన్నట్లు తెలుస్తుంది. రికార్డుల ప్రకారం.. ఆమె 28 అక్టోబర్ 2002 నాటి ప్రొసీడింగ్ నంబర్ 11548/ఏ2/2002-1 ద్వారా ఎస్టీ ఉమెన్ కేటగిరీలో మెరిట్ లిస్ట్ సీరియల్ నంబర్ 36గా ఎంపికయ్యారు. ఈ అక్రమ నియామకానికి బలమైన సాక్ష్యంగా ఆమెకు సంబంధించిన, ఇతర ప్రభుత్వ రికార్డులను ఫిర్యాదుదారు కలెక్టర్‌కు సమర్పించారు. 2016-17 సంవత్సరంలో ఉద్యోగానికి వెళ్లకుండా జీతం తీసుకుంటూ రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఖానాపూర్ సమీపంలోని సెయింట్ కాలేజీలో రెగ్యులర్ ఎంబీఏ పూర్తి చేశారు. ఇక్కడ కూడా ఎస్సీ కోటాలో స్కాలర్షిప్ తీసుకోవడం విశేషం.
ఇలాంటి నకిలీ ధృవీకరణ పత్రాల వ్యవహారం కేవలం ఒక్క ఉపాధ్యాయు రాలికే పరిమితం కాదని, లోతుగా విచారిస్తే మరిన్ని అక్రమాలు బయటపడే అవకాశం ఉందని తెలుస్తోంది. స్థానిక గిరిజన బిడ్డలకు దక్కాల్సిన రాజ్యాంగ బద్ధమైన అవకాశాలను, పక్క రాష్ట్రాల నుండి వచ్చి తప్పుడు పద్ధతుల్లో, కొల్లగొట్టడం వల్ల తెలంగాణ నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరుగుతోంది. పదేళ్ల క్రితం జరిగిన నియామకాల్లో ఇప్పటికీ ఇలాంటి అక్రమపరులు, కొనసాగడంపై గిరిజన సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సదరు ఉపాధ్యాయురాలిపై తక్షణమే శాఖాపరమైన విచారణ జరిపి, ఆమెను సర్వీసు నుండి తొలగించడమే కాకుండా, ఇప్పటివరకు ఆమె అక్రమంగా పొందిన జీతభత్యాలను, ప్రభుత్వం తిరిగి వసూలు చేయాలని ఫిర్యాదుదారు బర్యావత్ నరేందర్ నాయక్ డిమాండ్ చేశారు. నిరుద్యోగుల ఆవేదనను పరిగణనలోకి తీసుకుని, ప్రభుత్వం ఇలాంటి బోగస్ సర్టిఫికెట్ల వ్యవహారాలపై ఉక్కుపాదం మోపాలని ప్రజలు కోరుతున్నారు.

# మొక్కుబడిగా.. ప్రజాపాలన కార్యక్రమం

## శేరిలింగంపల్లి డిసి ప్రశాంతి దీర్ఘకాలిక సెలవు

- సీఎంసి కమిషనర్ ప్రశ్నలకు బదులు సెలవు పై వెళ్లిన డిసి
- వసూళ్ల మీద మక్కువ.. విధి నిర్వహణలో నిర్లక్ష్యం
- ప్రజావాణి కార్యక్రమం అస్తవ్యస్తం.. సిబ్బంది అమర్యాద
- అక్రమ భవనాలు, డబుల్ రిజిస్ట్రేషన్లు.. అవినీతి ఆరోపణలు
- ప్రజా సంఘాల మండిపాటు.. అవినీతి అధికారులను తొలగించాలి



**శేరిలింగంపల్లి, మార్చి 24 (జనం సాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక' కార్యక్రమం శేరిలింగంపల్లి సర్కిల్‌లో పూర్తిగా మొక్కుబడి వ్యవహారంగా మారింది. సోమవారం వచ్చిందంటే ప్రజావాణి కార్యక్రమం ఏర్పాటు చేసి ఫిర్యాదులు స్వీకరించాల్సిన ఉన్నతాధికారులు హాజరు కావడం లేదు. కిందిస్థాయి సిబ్బంది మాత్రమే కూర్చుని 'అధికారులు వీలున్నప్పుడు చూస్తారు' అని నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారు. ఇది ప్రజల నుంచి తీవ్ర విమర్శలకు దారితీస్తోంది.
శేరిలింగంపల్లి సర్కిల్ ఉప కమిషనర్ ప్రశాంతి తన విధులకు హాజరు కావడం లేదని, ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొనడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. సీఎంసి కమిషనర్ సర్కిల్ నుంచి సమగ్ర నివేదిక తెప్పించుకుని ఆమెను ప్రశ్నించగా సరైన సమాధానం రాలేదని, దీంతో ఆమె దీర్ఘకాలిక సెలవు పై వెళ్లినట్లు కార్యాలయ సిబ్బంది తెలిపారు. ఇటీవల సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సృజన చేసిన సమీక్షలో ఆమె వ్యవహారణ తీవ్రంగా తప్పుపట్టడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. డిసి ప్రశాంతి వసూళ్లపై మక్కువ చూపిస్తూ, విధి నిర్వహణను పక్కనపెట్టిందని ప్రజా సంఘాలు మండిపడుతున్నాయి. పట్టణ ప్రణాళిక విభాగంలోని కీలక అధికారులతో అంటకాగుతూ అనేక ఫైళ్లను తారుమారు చేయడం, వివాదాస్పద భవనాలకు అనుమతులు మంజూరు చేయడం, డబుల్ రిజిస్ట్రేషన్లు, అక్రమ కట్టడాలకు మద్దతు ఇవ్వడం వంటి ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఇటీవల ఏసీబీ దాడులు కూడా ఈ సర్కిల్ కార్యాలయంపై జరిగాయి. ప్రజా సంఘాలు, సీనియర్ సిటిజన్లు ఈ అవినీతి అధికారులను వెంటనే విధుల నుంచి తొలగించి, నిజాయితీపరులైన అధికారులకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. శేరిలింగంపల్లి సర్కిల్‌లో ప్రజాపాలన కార్యక్రమం సక్రమంగా జరగాలంటే ఉన్నతాధికారులు తక్షణం సమీక్షించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత

- భక్తిశ్రద్ధలతో భగవంతుని కొలవాలి : ఆర్బీఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి
- సోమనాథ జ్యోతిర్లింగ దర్శనం జన్మజన్మల పుణ్యఫలం



**తాండూరు మార్చి 24(జనంసాక్షి) :** ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆర్బీఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని వినాయక ఫంక్షన్ హాల్లో ఆర్ట్ ఆఫ్ లింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ ఋషి దేవ వ్రతజీ ఆధ్వర్యంలో "1000 సంవత్సరాల సోమనాథ జ్యోతిర్లింగ దర్శనం, పూజ సత్సంగ కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్బిఓఎల్ సీఈవో బుయ్యని సరళ శ్రీనివాస్ రెడ్డి దంపతులు జ్యోతిర్లింగాలను దర్శించుకుని ప్రత్యేక పూజాలు నిర్వహించి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా బుయ్యని శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో భగవంతుడిని కొరవాలన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రజలకు జ్యోతిర్లింగాల దర్శన భాగ్యాన్ని కలిగించిన స్వామీజీకి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ప్రముఖ హార్ట్ ఆఫ్ లివింగ్ ఫౌండేషన్ ఋషి దేవ వ్రతజీ మాట్లాడుతూ సోమనాథ జ్యోతిర్లింగ ప్రాముఖ్యతను భక్తులకు వివరించారు. సోమనాథ్ జ్యోతిర్లింగ ఆలయం... చరిత్రలో ఎన్నో దాడులను ఎదుర్కొందనీ. ముఖ్యంగా మహ్మద్ గజ్నీ దాడి సమయంలో ఈ ఆలయం తీవ్రంగా ధ్వంసమైంది. వాటి అవశేషాలే ఈ జ్యోతిర్లింగాలని వీటికి 1000 సంవత్సరాలు పూర్తయిందని పేర్కొన్నారు.అయస్కాంత శక్తితో ఉన్న ఈ జ్యోతిర్లింగాలకు విశేష మహిమలు ఉన్నాయని రెండు జ్యోతిర్లింగాల అయస్కాంత శక్తిని ప్రత్యక్షంగా చూపించారు. జ్యోతిర్లింగాల దర్శన కార్యక్రమంలో భారీగా భక్తులు తరలివచ్చారు. మున్సిపల్ చైర్పర్సన్ నీరజ బాల్ రెడ్డిదంపతులు, డాక్టర్ సునీత సంపత్ దంపతులు, మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ల నర్సింహులు, మాజీ ఏఎంసీ చైర్మన్ విట్టల్ నాయక్, పట్టణంలోని మార్వాడి సంఘం ఆర్యవైశ్య వీరశైవ సమాజ ప్రతినిధులు, పలు స్వచ్ఛంద సంఘాల ప్రతినిధులు ముఖ్యంగా మహిళలు, శివ భక్తులు పెద్ద ఎత్తున హాజరై జ్యోతిర్లింగాలను దర్శించుకున్నారు.

# త్వరలో ఓటర్ జాబితా ప్రత్యేక సవివర సవరణ

**మేడ్చల్-మల్కాజ్‌గిరి, (జనం సాక్షి):**
ఓటర్ జాబితా ప్రక్షాళనలో భాగంగా త్వరలో ప్రత్యేక సవివర సవరణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విజయేందర్ రెడ్డి ప్రకటించారు. జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి ఎన్యుమరేషన్ ఫారంలు అందజేసి ఓటర్ల వివరాలను సేకరించనున్నట్లు తెలిపారు. ఈ ప్రక్రియ ద్వారా నిజమైన ఓటర్లను గుర్తించడం జరుగుతుందని చెప్పారు. ముందస్తు శిక్షణలో భాగంగా ఎన్నికల నమోదు అధికారులు, సహాయ ఎన్నికల నమోదు అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు బూత్ స్థాయి అధికారుల వినియోగానికి సంబంధించిన యాప్‌పై సాంకేతిక అవగాహన కల్పించారు. నియోజకవర్గాల వారీగా సూపర్‌వైజర్లు, బూత్ స్థాయి అధికారులు, రాజకీయ ప్రతినిధులకు రెండు రోజులపాటు ప్రత్యేక సవివర సవరణ శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు విజయేందర్ రెడ్డి వివరించారు. ఈ శిక్షణ అనంతరం బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి ఓటర్ వివరాలను సేకరించనున్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా ఆదాయ అధికారి చంద్రావతి, ఆర్డీఓలు రాజేశ్వర్ రావు, శ్యామసుందర్, జిల్లా భూ రికార్డు అధికారులు తిరుమలేశ్, రవీంద్ర చారి, తహసీల్దార్లు, ఉప తహసీల్దార్లు మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బషీరాబాద్‌లో బరితెగించిన ఇసుక మాఫియా

- పోలీస్ వాహనాన్ని ట్రాక్టర్‌తో ఢీకొట్టి పరారీ
- త్రుటిలో ప్రమాదం నుంచి తప్పించుకున్న ఎస్ఐ శ్రీశైలం
- వెనక చక్రం పగిలి పొలాల్లోకి దూసుకుపోయిన పోలీస్ వాహనం
- డ్యూటీలో ఉన్న అధికారులపై ఇసుక మాఫియా దాడి
- నిందితుల గుర్తింపు కోసం పోలీసుల వేట.. ఉన్నత స్థాయి దర్యాప్తు




**వికారాబాద్ జిల్లా బ్యూరో, మార్చి 24 (జనం సాక్షి):** బషీరాబాద్ మండలం కొరివి చెడు గ్రామం దగ్గర మంగళవారం తెల్లవారుజామున ఇసుక మాఫియా బరితెగించి పోలీస్ వాహనాన్ని ట్రాక్టర్‌తో ఢీకొట్టి పరారీ అయ్యారు. ఈ ఘటనలో ఎస్ఐ శ్రీశైలం, డ్రైవర్ త్రుటిలో ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. నైట్ పెట్రోలింగ్ ముగించుకుని స్టేషన్‌కు వెళ్తున్న బషీరాబాద్ ఎస్ఐ శ్రీశైలం పోలీస్ వాహనానికి ఇసుక లోడుతో వెళ్తున్న రెండు ట్రాక్టర్లు తరసపడ్డాయి. వాటిని వెంబడించి పట్టుకోవడానికి ఎస్ఐ ప్రయత్నించగా, ఇసుక మాఫియా ట్రాక్టర్లు అడ్డదిడ్డంగా తిప్పుతూ దారి ఇవ్వకుండా ప్రయత్నించారు. ఒక ట్రాక్టర్ డ్రైవర్ లోడుతో ఉన్న ఇసుక ట్రాక్టర్‌తో పోలీస్ వాహనాన్ని బలంగా ఢీకొట్టాడు. దీంతో పోలీస్ వాహనం వెనక చక్రం పగిలి పొలాల్లోకి దూసుకుపోయింది. వాహనం ముందు భాగం పాక్షికంగా దెబ్బతిన్నా, డ్రైవర్ సమయస్ఫూర్తితో బోల్తా పడకుండా తప్పించగలిగారు.
ఘటన జరిగిన వెంటనే ఎస్ఐ శ్రీశైలం బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించారు. పోలీసులు ద్విచక్ర వాహనాలపై ఇసుక మాఫియా ట్రాక్టర్ల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. నిందితులుగా దామరచెడు గ్రామానికి చెందిన సురేష్, నంద్యా నాయక్, శ్రీనివాసులుగా గుర్తించినట్లు సమాచారం. బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనతో పోలీసు వర్గాల్లో తీవ్ర కలకలం రేగింది. డ్యూటీలో ఉన్న అధికారులపై ఇసుక మాఫియా నుంచి ముప్పు పొంచి ఉందని, ఉన్నత స్థాయి దర్యాప్తుకు ఆదేశాలు జారీ అయినట్లు తెలుస్తోంది. గతంలో కూడా ఇసుక మాఫియా ఆగడాలు తీవ్రంగా ఉండడంతో వికారాబాద్ ఆర్డీఓ అలుగు వర్షిని రాత్రి వేళ బుల్లెట్ బైక్‌పై వెంబడించి పట్టుకున్న సంఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ప్రభుత్వాలు, పాలకులు, ఉన్నత అధికారులు మారినా ఇసుక మాఫియా ఆగడాలు ఆగడం లేదని, రాత్రి వేళ అక్రమ రవాణా విచ్చలవిడిగా కొనసాగుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇసుక మాఫియా ఆగడాలను అడ్డుకోవడానికి ప్రయత్నించిన అధికారులు, గ్రామస్తులకు ప్రమాదం తప్పడం లేదని వారు వాపోతున్నారు. పోలీసులు నిందితులను గుర్తించి వేటాడుతున్నారు. ఈ ఘటనను పోలీసు ఉన్నతాధికారులు తీవ్రంగా పరిగణించి దర్యాప్తు చేపట్టారు.

## భూదాన, ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకున్న

# పేదలకు తక్షణం పట్టాలు ఇవ్వాలి

- గుడిసెలు తొలగించాలని చూస్తే తీవ్రంగా ప్రతిఘటిస్తాం
- ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద రూ.5 లక్షలు మంజూరు చేయాలి
- ప్రభుత్వం దుందుడుగు చర్యలకు పాల్పడితే సిపిఐ సహించదు
- పేదల సమస్యలు పరిష్కరించకపోతే గ్రామ సభల్లో నిలదీస్తాం



**ముషీరాబాద్, మార్చి 24 (జనం సాక్షి):** ప్రభుత్వ, భూదాన భూముల్లో గుడిసెలు వేసుకుని నివసిస్తున్న నిరుపేదలకు తక్షణమే పట్టాలు ఇవ్వాలని, ఆ స్థలాల్లో ఇళ్లు కట్టుకోవడానికి ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద రూ.5 లక్షలు మంజూరు చేయాలని సిపిఐ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. గుడిసెలను తొలగించాలని చూసినా, ఈ భూములను పెద్దలకు ధారదత్తం చేయాలనుకున్నా తీవ్రంగా ప్రతిఘటిస్తామని హెచ్చరించింది. మంగళవారం ఇందిరా పార్క్ వద్దగల ధర్నా చౌక్‌లో సిపిఐ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో 'చలో అసెంబ్లీ' భాగంగా మహా ధర్నా నిర్వహించారు. సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం హాజరై మాట్లాడారు.
తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు రావి నారాయణ రెడ్డి తన వందలాది ఎకరాల సొంత భూమిని పేదలకు పంపిణీ చేయడం ద్వారా భూదాన ఉద్యమం ద్వారా సేకరించిన లక్షలాది ఎకరాల భూములు పేదలకు దక్కాల్సిందేనని సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి స్పష్టం చేశారు. ప్రభుత్వం పేదల గుడిసెలను తొలగించేందుకు యత్నిస్తే సిపిఐ సహించబోదని, ఇళ్ల స్థలాలు దక్కేంతవరకు ఇంటే భూమిపై లేకపోతే జైళ్లకైనా సిద్ధమన్నారు. ప్రభుత్వం కేసులు పెట్టినా, లాఠీ ఛార్జీలు చేసినా అదిరేది బెదిరేది లేదని పేర్కొన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ప్రభుత్వ, భూదాన భూముల్లో గుడిసెలు వేసుకుని నివసిస్తున్న నిరుపేదలు ముఖ్యమంత్రి ప్రత్యేక కోటా కింద ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. గుడిసెల వాసులకు తక్షణమే పట్టాలు జారీ చేయాలని, లేకపోతే గ్రామ సభల్లో నిలదీస్తామని హెచ్చరించారు.
సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటి నరసింహా మాట్లాడుతూ మురికివాడల చట్టం ప్రకారం మూడేళ్లుగా గుడిసెలు వేసుకుని నివసిస్తున్న నిరుపేదలకు చట్టప్రకారం కనీసం సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల్లో పారదర్శకత లోపించిందని, కేవలం కాంగ్రెస్ కార్యకర్తలకు మాత్రమే ఇళ్లు కేటాయిస్తున్నారని విమర్శించారు. వెంటనే ఆ పద్ధతి మార్చుకోవాలని, అర్హులైన పేదలకు ఇళ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉరుమల్ల విశ్వం, నల్లాల కనకరాజు, చామనపల్లి లక్ష్మి, పున్నం జగదీష్, మంద మధుకరణ్, మహాదేవుని భార్గవి, గౌర్రె రాజయ్య, సంధ్య గౌడ్, సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేశ్, సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి బి. స్టాలిన్, సిపిఐ హనమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, వరంగల్ జిల్లా కార్యదర్శి షేక్ బాషామియా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ. రవీంద్రచారి, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రామస్వామి, తెలంగాణ రాష్ట్ర మహిళా సమాఖ్య ప్రధాన కార్యదర్శి ఎన్. జ్యోతి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె. కాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

# పోర్టర్ డ్రైవర్ పార్ట్నర్స్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి

## సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ వీరయ్య



**ముషీరాబాద్, మార్చి 24 (జనం సాక్షి):**
పోర్టర్ ఆన్లైన్ బిజినెస్ యాప్ కి డ్రైవర్ పార్టనర్స్ పేరుతో అటాచ్ అయిన డ్రైవర్స్ సమస్యల పరిష్కారం చేసేందుకు పోర్టర్ మేనేజ్ మెంట్ తక్షణమే పరిష్కరించాలని సీఐటీయు రాష్ట్ర ఉపాధ్యక్షులు వీరయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద గల ధర్నా చౌక్లో ఏఐఆర్టిడబ్ల్యూఎఫ్ -(సిఐటియు )పోర్టర్ కమిటీ ఆధ్వర్యంలో ప్రెసిడెం ట్ కే.అజయ్ బాబు అధ్యక్షతన నిరసన దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ " గతంలో వలె డ్రైవర్స్ కోసం అడ్డల వద్దకి వెళ్ళే పరిస్థితి లేకుండా యాప్‌ల ద్వారా బుక్ చేసుకునే అవకాశం దొరకటం తో కస్టమర్స్ యాప్‌ల వినియోగానికి అలవాటు పడ్డారని ఇది అవకాశంగా తీసుకుని యాప్ మేనేజ్మెంట్స్ ప్రస్తుత ధరలుకి అనుగుణంగా రేట్లు ఇవ్వకుండా, గతం కంటే కమీషన్ మాత్రం పెంచుకుని డ్రైవర్స్ ను దోపిడీ చేస్తున్నారని ఆరోపిశీచారు. ప్రభుత్వం గిగ్ ఒ ప్లాట్ఫారం వర్కర్స్ సంక్షేమానికి చట్టం చేసి దానికి ఇంకా రూల్స్ రూపొందించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నద ని, ప్రభుత్వం ఆ చట్టానికి రూల్స్ రూపొందించి వెంటనే అసెంబ్లీలో ఆమోదింపచేయాలని డిమాండ్ చేశారు. పోర్టర్ యాప్ డ్రైవర్ను పార్టనర్ అని చెప్తూ కమీషన్ తీసుకోశీటుందని మరీ పార్టనర్ అంటే వారికి లాభాల్లో వాటా ఇవ్వాలి గదా అలా యివ్వగలదా అని ఆయన ప్రశ్నించారు. వెంటనే పోర్టర్ మేనేజ్మెంట్ దీక్షలకు కూర్చున్న పోర్టర్ కమిటీ ప్రతినిధులతో చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. ~ాఅతీఏట రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి శ్రీకాంత్ మాట్లాడుతూ.. పోర్టర్ మేనేజ్మెంట్ స్పందించి తగిన చర్యలు తీసుకోనట్లయితే ఏప్రిల్ 6 న పోర్టర్ డ్రైవర్స్ చేసే సమ్మె కి సిఐటియు సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా పోర్టర్ యాప్లో 30 వేల మంది సర్వీస్ పార్టనర్స్ పేరుతో పనిచేస్తున్న డ్రైవర్లు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. సర్వీస్ పార్టనర్స్ పేరుతో డ్రైవర్ల సేవల్ని వినియోగించుకుంటూ కమిషన్ 12-19% వరకు తీసుకుంటు.. చిన్న చిన్న కారణాలతో డ్రైవర్లను సస్పెన్షన్ చేస్తున్నారనీ, సర్వీస్ అందించే క్రమంలో యాక్సిడెంట్ అయినా, కస్టమర్ సమస్యలు వచ్చినా మేనేజ్మెంట్ కలగజేసుకోవట్లేదన్నారు. విపరీతంగా పెరుగుతున్న జీవన వ్యయాన్ని దృష్టిలో ఉంచుకుని, ప్రస్తుత ఛార్జీల రేట్లను పెంచాలనీ, డ్రైవర్లతో సంప్రదించిన తర్వాతే ఛార్జీల రేట్లను ఖరారు చేయాలన్నారు. మోటారు వాహన అగ్రిగేటర్ల మార్గదర్శకాల చట్టం 2025' ప్రకారం పోర్టర్ సంస్థలు తమ డ్రైవర్లకు ఒక్కొక్కరికి రూ. 5 లక్షల ప్రమాద బీమా, జీవిత బీమాను కల్పించాలనీ, ఆర్డర్లను రద్దు చేసే హక్కు డ్రైవర్లకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఓటర్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ బి మహేష్, జనరల్ సెక్రటరీ సయ్యద్ మునీర్, కే సతీష్ శ్రీకాంత్ రెడ్డి, ఏడుకొండలు, పి దేవా, లక్ష్మీకాంతరెడ్డి, హరిదాస్, రామాంజ నేయులు, నారాయణస్వామి, నాగేష్ బాబు, ఎం సతీష్, పాల్గొన్నారు.

# ఏడుగురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

## స్వయంగా అందించిన రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జి.చిన్నారెడ్డి



హైదరాబాద్ (జనంసాక్షి) : ఆరోగ్య సమస్యలతో వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన ఏడుగురు వ్యక్తులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 2,92,500 విలువగల చెక్కులను రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్, సీఎం ప్రజావాణి ఇంచార్జి డాక్టర్ జీ. చిన్నారెడ్డి అందజేశారు. మంగళవారం మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్ లో జరిగిన కార్యక్రమంలో చిన్నారెడ్డి సంబంధిత వ్యక్తులకు ఆర్థిక సహాయం చెక్కులను అందజేశారు. హైదరాబాద్ కాటేదాన్ కు చెందిన మహమ్మద్ మజీద్ కు 60,000 రూపాయలు, కాటేదాన్కు చెందిన మధుసూదన్ రెడ్డికి 85,000 రూపాయలు, కరీంనగర్ జిల్లా సుల్తానాబాద్ కు చెందిన అశోక్ రావుకు 60 వేల రూపాయలు, హైదరాబాద్ చార్మినార్ కు చెందిన సర్ఫరాజ్ హుస్సేన్ కు 38,500 రూపాయలు, బొమ్మలరామారం గ్రామానికి చెందిన రవి కి 17వేల రూపాయలు సిద్దిపేట రాయపూర్ కు చెందిన ఉదయపు 8 వేల రూపాయలు, సరూర్నగర్ ఆర్కే పురంనకు చెందిన మహేష్ కు 24 వేల రూపాయల చెక్కులను చిన్నారెడ్డి అందజేశారు.

**సీఎం ప్రజావాణిలో 399 దరఖాస్తులు**

మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో మంగళవారం నిర్వహించిన 210వ సీఎం ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 399 దరఖాస్తులు అందాయి. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 138, రెవెన్యూ శాఖకు సంబంధించి 56, ఇందిరమ్మ ఇండ్ల కోసం 122 దరఖాస్తులు వచ్చాయి. ఇతర శాఖలకు సంబంధించి 83 దరఖాస్తులు అందాయి. సీఎం ప్రజావాణి ఇంచార్జ్, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి దరఖాస్తులు స్వీకరించి ప్రజల సమస్యలు విని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పలు సమస్యలను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సూర్య ప్రకాష్, ఏ.సీ.పీ. ఉమేందర్, ఎన్.ఆర్.ఐ.సలహా మండలి వైస్ చైర్మన్ మంద భీం రెడ్డి, ప్రవాసి ప్రజావాణి సమన్వయకర్త బొజ్జా అమరేందర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నేటి డిజిటల్ యుగంలోనూ వార్తల ప్రసారంలో ఆకాశవాణి పాత్ర సుస్థిరం

- ఆకాశవాణి డైరెక్టర్ జనరల్ రాజీవ్ కుమార్ జైన్




హైదరాబాద్, మార్చి 24 (జనంసాక్షి) : వేగంగా మార్పు చెందుతున్న డిజిటల్ యుగంలోను ఆకాశవాణి వార్తలు తమకంటూ ఒక ప్రత్యేకతను సంతరించు కున్నాయని, ఆకాశవాణి డైరెక్టర్ జనరల్, శ్రీ రాజీవ్ కుమార్ జైన్ అన్నారు. సంప్రదాయ రేడియో వార్తా ప్రసారంతో పాటు సోషల్ మీడియాలోనూ ప్రత్యేకత చాటుకుంటుం దని చెప్పారు. ఆకాశవాణి హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాదులోని కవాడీ గూడ సిజిఓ టవర్స్ కాన్ఫరెన్స్ హాల్లో పార్ట్‌టైమ్ కరస్పాండెంట్స్, క్యాజువల్ న్యూస్ ఎడిటర్స్, న్యూస్ రీడర్లకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆకాశవాణి హైదరాబాద్ రీజినల్ న్యూస్ యూనిట్ హెడ్, డిప్యూటీ డైరెక్టర్ ఓఃూ మహేష్ అతిథులకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాజీవ్ కుమార్ జైన్ మాట్లాడుతూ, ఆకాశవాణి తన కరస్పాండెంట్లకు ఎప్పటికప్పుడు శిక్షణ తరగతులు నిర్వహిస్తూ వారి వృత్తి మెళకువలను పెంపొంది స్తుందని అన్నారు. సోషల్ మీడియా ఒత్తిడితో వార్తలను తక్షణమే ప్రసారం చేయాల్సిన పరిస్థితి ఏర్పడినా, విశ్వసనీయతను పోగొట్టుకోకుండా, ఆ సవాలును అధిగమించాలని రాజీవ్ కుమార్ జైన్ కరస్పాండెంట్లకు సూచించారు. తాము సేకరించిన సమాచారాన్ని పరిశీలించి, నిర్ధారించుకోవాల్సిన బాధ్యత కరస్పాండెంట్లపై ఉందన్నారు. తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, సాంకేతిక పరిజ్ఞానం వల్ల వార్తలకు నిర్వచనమే మారిపోయిందనీ పేర్కొన్నారు. గవర్నమెంట్ ఆర్గనైజేషన్‌గా ఆకాశవాణిలో ఖచ్చితత్వం, ధర్మనిష్టను పాటించాల్సిన అవసరాన్ని ఆయన గుర్తు చేశారు. హైదరాబాద్ అదనపు డైరెక్టర్ జనరల్ శృతి పాటిల్ మాట్లాడుతూ, వాట్సప్ యూనివర్సిటీ ద్వారా వ్యాప్తి చెందుతున్న ఫేక్ న్యూస్ పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. కోవిడ్-19 మహమ్మారి సమయంలో ఖఃః లో ప్రారంభించిన ఫ్యాక్ట్ చెక్ విభాగం గురించి వివరించారు . ప్రభుత్వ కమ్యూనికేటర్లుగా విలేకరులు క్షేత్రస్థాయి అభివృద్ధి నివేదికలపై దృష్టి సారించాలని సూచించారు. ఆకాశవాణి హైదరాబాద్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్, క్లస్టర్ హెడ్ హరిసింగ్ మాట్లాడుతూ, ఆకాశవాణి విశ్వసనీయతకు, సమగ్రతకు, సంపూర్ణతకు మారుపేరు అని చెప్పారు. కొత్త టెక్నాలజీని అందిపుచ్చుకుని విశ్వసనీయతను పోగొట్టుకో కుండా ఆకాశవాణి ప్రఖ్యాతిని అలాగే నిలబెట్టాలని కరస్పాండెంట్లకు సూచించారు. ఆకాశవాణి హైదరాబాద్ రీజినల్ న్యూస్ యూనిట్ హెడ్, డిప్యూటీ డైరెక్టర్ మహేష్ మాట్లాడుతూ.. 1957 ఫిబ్రవరి 7న ఆకాశవాణి లో వార్తా విభాగం ప్రారంభమైందని గుర్తు చేశారు. 1965లో ఉర్దూ శ్రోతలను దృష్టిలో ఉంచుకుని ఉర్దూ బులెటిన్ ప్రారంభించినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా.. పలు అంశాలపై సీనియర్ జర్నలిస్టులు, ప్రముఖులు శిక్షణా తరగతులు నిర్వహించారు. 'మారుతున్న మీడియా వాతావరణంలో వార్తల సేకరణ, కంటెంట్ తయారీ' అనే అంశంపై ఆర్టీఐ మాజీ కమిషనర్, పీపుల్స్ పల్స్ డైరెక్టర్ ఆర్. దిలీప్ రెడ్డి అవగాహన కల్పించారు. 'సోషల్ మీడియా యుగంలో కంటెంట్ వినియోగం' అనే అంశంపై హిందూ బిజినెస్ లైన్ అసోసియట్ ఎడిటర్ ఆస. కూర్మనాథ్ వివరించారు. 'న్యూస్ రూమ్ పరిణామం, కంటెంట్ బదిలీ, మారుతున్న కంటెంట్ మూలాల స్వభావం' అనే అంశంపై ఐ న్యూస్ సీఈఓ, చీఫ్ ఎడిటర్ ఏ కే సాగర్ విశ్లేషించారు. అలాగే, 'ఫాక్ట్ చెక్, సోషల్ మీడియా హ్యాండిల్స్ మెరుగుపరచడానికి సోషల్ మీడియా టెక్నిక్స్' అనే అంశంపై ఫాక్ట్ లీ సంస్థ ఆపరేషన్స్ హెడ్ భరత్ వివరించారు. ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా మారుతున్న మీడియా పరిస్థితులలో ఆకాశవాణి విలేకరులకు కొత్త దిశానిర్దేశం లభించింది.

# రాష్ట్ర మీడియా అక్రిడిటేషన్ కమిటీ సమావేశం

- అర్హులైన జర్నలిస్టులకు కార్డుల మంజూరు
- ఏప్రిల్ మొదటివారంలో తిరిగి సమావేశం



హైదరాబాద్, మార్చి24 (జనంసాక్షి) : హైదరాబాద్‌లోని ఎఫ్‌డీసీ బోర్డు రూమ్‌లో మంగళవారం రాష్ట్ర మీడియా అక్రిడిటేషన్ కమిటీ సమావేశం జరిగింది. ప్రెస్ అకాడమీ, ఎస్ఎంఏసీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి, సమాచారపౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్, ఎస్ఎంఏసీ కో-చైర్‌పర్సన్ సీహెచ్ ప్రియాంకతో కలిసి అక్రిడిటేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. అక్రిడిటేషన్ కోసం జర్నలిస్టులు సమర్పించిన దరఖాస్తులను కమిటీ సభ్యులు సమగ్రంగా పరిశీలించారు. జర్నలిస్టుల నుంచి అందిన ప్రతి దరఖాస్తును కమిటీ సభ్యులు క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులను మంజూరు చేశారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం అర్హులైన వారికి అక్రిడిటేషన్ కార్డులు జారీ చేస్తామని, అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు కార్డు మంజూరులో ఎలాంటి లోపం ఉండదని స్పష్టం చేశారు. అక్రిడిటేషన్ కమిటీ సమావేశాన్ని వచ్చే నెల మొదటివారంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇంకా దరఖాస్తు చేసుకోని అర్హులైన జర్నలిస్టులు ఆన్‌లైన్ ద్వారా తమ దరఖాస్తులను సమర్పించాలని సూచించారు. జిల్లాల వారీగా కలెక్టర్లు పంపే 'జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ (డీఎంఏసీ)' ప్రతిపాదనలను కూడా పరిశీలించి ఆమోదం తెలుపుతుందని వెల్లడించారు. ఈ మేరకు జిల్లా స్థాయిలో అక్రిడిటేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్లను కోరారు. సమాచారపౌర సంబంధాల శాఖ డైరెక్టర్ కిషోర్ బాబు, అదనపు డైరెక్టర్ డి.ఎస్. జగన్ పాటు ఇతర కమిటీ సభ్యులు సమావేశంలో పాల్గొన్నారు.

# అంబేడ్కర్ ఓవర్సీస్ పథకంతో 2వేల మందికి లబ్ధి

- అసెంబ్లీలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ వెల్లడి



హైదరాబాద్, మార్చి24 (జనంసాక్షి) : విదేశీ విద్య ఉపకార వేతనాల పథకాన్ని ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిందని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అన్నారు. 2023 నుంచి ఇప్పటి వరకు అంబేడ్కర్ ఓవర్సీస్ పథకం ద్వారా సుమారు 2వేల మంది విద్యార్థులకు విదేశీ విద్య ద్వారా ఉపకార వేతనాలు చెల్లించామని చెప్పారు. శాసనసభ ప్రశ్నోత్తరాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్, సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. దీనికోసం ఇప్పటి వరకు రూ.607 కోట్లు ఖర్చు చేశామని చెప్పారు. విదేశాల్లో చదువుకునే వారికి ఈ పథకం కింద నిబంధనలకు అనుగుణంగా ప్రభుత్వమే ఫీజు చెల్లిస్తుందని చెప్పారు. అంతకుముందు కేటీఆర్ మాట్లాడుతూ 2025 అక్టోబర్‌లో విదేశీ విద్య ఉపకార వేతనాలు ఇస్తామని చెప్పినా ఇవ్వలేదన్నారు. విదేశాలకు వెళ్లిన విద్యార్థులు దీనికోసం ఎదురుచూస్తున్నారని చెప్పారు. అక్కడ ఫీజులు కట్టలేక.. ఇక్కడికి రాలేక ఇబ్బంది పడుతున్నారన్నారు. ప్రభుత్వం దీన్ని ప్రాధాన్య అంశంగా తీసుకుని అమలు చేయాలని కోరారు. కూనంనేని సాంబశివరావు మాట్లాడు తూ విదేశీ విద్య ఉపకార వేతనాలు ఎస్సీ వర్గాలకే మేలు చేస్తాయన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌ను వంద శాతం అమలు చేయాలని.. దీంతో ఆయా వర్గాలకు న్యాయం జరుగుతుందని చెప్పారు. ఇప్పటి వరకు సబ్సిడీ రుణాలు మంజూరు చేయలేదని.. కోనేరు రంగారావు సిఫార్సులను అమలు చేయడం లేదన్నారు. మాల, మాదిగలకు వేర్వేరు కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తామని చెప్పినా.. ఇప్పటి వరకు దానికి సంబంధిం చిన విధి విధానాలు రూపొందించలేదని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు.



# హైదరాబాద్‌లో భారీ వర్షం

హైదరాబాద్, మార్చి24 (జనంసాక్షి) : హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. ఈదురు గాలులు, ఉరుములతో వర్షం పడింది. పలు చోట్ల రహదారులపై భారీగా వరద చేరడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. గచ్చిబౌలి వంతెనపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. మణికొండలో వడగళ్ల వాన కురిసింది. యూసుఫ్‌గూడ, శ్రీకృష్ణనగర్‌లో రహదారులను వాన నీరు ముంచెత్తింది. బేగంబజార్, కోఠి, సుల్తాన్ బజార్, అబిడ్స్, నాంపల్లి, బషీర్‌బాగ్, లిబర్టీ, హిమాయత్ నగర్, లక్డీకాపుల్, కుత్బుల్లాపూర్ తదితర ప్రాంతాల్లో రహదారులపై వాన నీరు చేరి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

# ఏపీలో ఉగ్రలింకుల కలకలం

- విజయవాడలో ముగ్గురు యువకుల అరెస్ట్

విజయవాడ, మార్చి24 (జనంసాక్షి) : ఏపీలో ఉగ్రలింకులు కలకలం రేపాయి. ఉగ్రవాద కార్యకలాపాలతో సంబంధాలు న్నాయనే అనుమానంతో విజయవాడలో ముగ్గురు యువకులను ఏపీ కౌంటర్ ఇంటెలిజెన్స్ పోలీసులు మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. వించిపేటకు చెందిన ఇద్దరు 21 ఏళ్ల యువకులతో పాటు, భవానీపురానికి చెందిన 20 ఏళ్ల యువకుడిని అరెస్టు చేసి రహస్యంగా విచారిస్తున్నారు. దేశవ్యాప్తంగా ఉగ్రమూలాలపై కేంద్ర నిఘా సంస్థల హెచ్చరికల నేపథ్యంలో రాష్ట్ర కౌంటర్ ఇంటెలిజెన్స్ అధికారులు నిరంతర నిఘా పెట్టారు. ఇందులో భాగంగా సోషల్ మీడియా కార్యకలాపాలపైనా దృష్టి సారిం చారు. ఈ క్రమంలో ముగ్గురు యువకులు ఉగ్రవాద సంస్థలకు అనుకూ లంగా పోస్టులు పెడుతున్నట్లు గుర్తించారు. దీంతో వెంటనే రంగంలోకి దిగిన ఇంటెలిజెన్స్ పోలీసులు.. వారి నివాసాల్లో సోదాలు నిర్వహించారు. అనంతరం వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి సెల్‌ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. కాగా, విదేశాల్లో ఉగ్రవాద చర్యలకు ఆకర్షితులై సోషల "మీడియాలో పోస్టులు పెట్టినట్లుగా ముగ్గురు యువకులు ప్రాథమిక విచారణలో అంగీకరించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం వీరిని రహస్యప్రదేశంలో విచారిస్తున్నారు. వీరికి ఏ ఉగ్రవాద సంస్థలతో సంబంధాలు ఉన్నాయి? వీరిని ఉగ్రవాదం వైపు ఎవరు ప్రేరేపిస్తున్నారు? వీరికి సోషల్‌మీడియా లింకులు ఎలా వస్తున్నాయన్న కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. విజయవాడ టెర్రర్‌కు హైదరాబాద్‌తో సంబంధాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఉగ్ర కార్యకలాపాలతో సంబంధాలున్నాయని అనుమానిస్తున్న ముగ్గురు యువకులకు హైదరాబాద్‌కు చెందిన మహిళతో సంబంధాలు ఉన్నట్లుగా సమాచారం. ఆ మహిళే కీలక సూత్రధారి అని పోలీసులు భావిస్తున్నారు. విజయవాడలో ముగ్గురు అనుమానితుల్ని అరెస్టు చేసిన వెంటనే.. ఆమె పరారవ్వడం ఇప్పుడు పలు అనుమానాలకు తావిస్తోంది.

# రీజనల్ స్పోర్ట్స్ ఆఫీసర్‌గా రింకూ సింగ్

- నియామక పత్రం అందించి అభినందించిన సీఎం యోగి



లక్నో, మార్చి24 (జనంసాక్షి) : టీమిండియా పవర్ హిట్టర్, టీ20 ప్రపంచ కప్ 2026 విజేత రింకు సింగ్‌కు ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం నుంచి అరుదైన గౌరవం లభించింది. అతడిని రీజనల్ స్పోర్ట్స్ ఆఫీసర్‌గా యోగి సర్కార్ నియమించింది. ఈ మేరకు మంగళవారం లఖ్‌నవూలోని లోక్ భవన్ లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో నియామక పత్రాన్ని రింకుకు సీఎం యోగి ఆదిత్య నాథ్ అందజేశారు. పొట్టి ప్రపంచం కప్ సమయంలోనే రింకు తండ్రి మరణించిన సంగతి తెలిసిందే. అంతటి విషాదంలో ఉండి కూడా తండ్రి అంత్యక్రియలు ముగిసిన వెంటనే తిరిగి జట్టుతో చేరి తన అంకిత భావాన్ని చాటుకున్నాడు. రింకు టీ20 ప్రపంచ కప్ 2026లో మొత్తం 5 ఇన్నింగ్స్‌లో 24 పరుగులు మాత్రమే చేశాడు. ఈ అన్ని మ్యాచ్‌లలో అతడు ఆఖరిలో బ్యాటింగ్‌కు వచ్చాడు. పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో కేవలం 4 బంతుల్లోనే 11 పరుగులు చేశాడు.ప్రపంచ కప్ 2026లో అతడి అంకితభావానికి గుర్తింపుగా యోగి ప్రభుత్వం ఈ ఉద్యోగంతో సత్కరించింది. రింకు సింగ్ పొందిన పోస్ట్ గ్రూప్-ఏ కిందికి వస్తుంది. జీతం, అలవెన్సులతో కలిపి రూ. 70,000 వరకు చేతికి అందుతుంది. ఇక రింకు సింగ్‌తో పాటు అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించిన మరో ఐదుగురు అథ్లెట్లకు కూడా యూపీ ప్రభుత్వం ఉద్యోగాలను ప్రకటించింది. రాజ్‌కుమార్ పాల్ (హాకీ), ప్రవీణ్ కుమార్ (పారా హైజంప్), అజిత్ సింగ్, సిమ్రాన్‌లను కూడా గ్రూప్-1లో వివిధ పోస్టుల్లో యూపీ ప్రభుత్వం నియమించింది. 2024-25 సంవత్సరానికి గాను తొమ్మిది మంది క్రీడాకారులకు రాష్ట్ర అత్యున్నత పురస్కారాలైన లక్ష్మణ్ అవార్డు, రాణి లక్ష్మీబాయి అవార్డులను అందజేశారు. వీరికి రూ. 3.11 లక్షల నగదు బహుమతితో పాటు కాంస్య విగ్రహాన్ని బహూకరించారు.



# నకిలీ డాక్టర్ అరెస్ట్

- పది పాస్ కాలేదు.. 20 ఏళ్లుగా ఆస్పత్రి నిర్వహణ

మల్కాజిగిరి మార్చ్ 24 (జనంసాక్షి) : పదవ తరగతి పాస్ కాకుండానే డెంటల్ డాక్టర్ గా అవతారం ఎత్తి 20 ఏళ్లుగా డెంటల్ డాక్టర్ గా చలామణి అవుతున్న వ్యక్తిని ఎస్‌ఓటి పోలీసులు అదుపులోకి తీసుకొని నేరేడ్ మెట్ పోలీస్ స్టేషన్ కు అప్పగించారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, విశ్వాసనీయ సమాచారం మేరకు నే రెడ్ మెట్ లోని సత్య ఆదిత్య టవర్స్ లో అంజాలికా డెంటల్ ఆస్పత్రి పేరుతో 20 ఏళ్లుగా రమేష్ కుమార్ గుప్తా పది పాస్ కాకుండానే నకిలీ సర్టిఫికెట్లతో అమాయక రోగులకు చికిత్సలు అందిస్తున్నారని ఒక వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదుతో ఎస్ ఓ టి పోలీసులు అతని ఆసుపత్రిని పరిశీలించి సర్టిఫికెట్లను కోరడంతో అసలు విషయం బయటపడింది. పదవ తరగతి మాత్రమే చదివిన యూపీ కి చెందిన రమేష్ కుమార్ గుప్త నకిలీ డాక్టర్ గా అవతారం ఎత్తి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతూ అంది వచ్చిన సొమ్మును దండుకున్నాడని గుర్తించారు. బిడిఎస్ చేశానని చెప్పి తప్పుడు సర్టిఫికెట్లతో వైద్యం అందిస్తున్న రమేష్ కుమార్ గుప్తాను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా ప్రతిరోజు రాత్రి 10 గంటల నుండి తెల్లవారు జాము వరకు మాత్రమే ఇతని సేవలు ఉండడం అతని సేవలపై అనుమానించిన వ్యక్తి ఎస్ ఓటి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. రమేష్ గుప్తాను అదుపులోకి తీసుకుని తీసుకున్న ఎస్వోటీ పోలీసులు తదుపరి విచారణ నిమిత్తం నేరేడ్ మెట్ పోలీసులకు అప్పగించారు.కేసు నమోదు చేసి విచారణ చేపట్టామని తెలిపారు.

# రాష్ట్ర గవర్నర్‌ను కలిసిన ద.మ రైల్వే జనరల్ మేనేజర్



సికింద్రాబాద్ (జనంసాక్షి): దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ను మంగళవారం లోక్ భవన్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో కొనసాగుతున్న రైల్వే ప్రాజెక్టుల పురోగతి, భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికలపై గవర్నర్ తో చర్చించారు. తెలంగాణలో రైల్వే మౌలిక వసతుల అభివృద్ధి, ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేందుకు తీసుకుంటున్న చర్యలపై ఆయనకు వివరించారు. రైల్వే శాఖ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ఈ సందర్భంగా గవర్నర్ ప్రశంసించారు.

# మిట్టల్ ప్రాజెక్ట్ ఉత్తరాంధ్రకు వరం

- ఇక్కడి పారిశ్రామిక అభివృద్దిలో కీలకం
- కేంద్రమంత్రి రామ్మోమన్ నాయుడు

న్యూఢిల్లీ, మార్చి24 (జనంసాక్షి) : అనకాపల్లిలో మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు ఏపీ పారిశ్రామిక రంగంలో చారిత్రాత్మక ఘట్టమని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు వ్యాఖ్యానించారు. అనకాపల్లిలో మిట్టల్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుపై హర్షం వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్ర తలరాతను మార్చనున్న మెగా స్టీల్ ప్లాంట్ ప్రాజెక్ట్ ఇదని పేర్కొన్నారు. దేశంలోనే అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ గ్రీన్‌ఫీల్డ్ స్టీల్ ప్లాంట్‌గా ఏపీ ప్రాజెక్ట్ రికార్డు సృష్టించనుందని తెలిపారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. లక్షలాదిమందికి పైగా నిరుద్యోగులకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ అవకాశాలు కల్పించనుందని రామ్మోహన్ నాయుడు వ్యాఖ్యానించారు. ఏటా 17 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉక్కు ఉత్పత్తి లక్ష్యంతో ఈ ప్రాజెక్ట్ ముందుకు సాగనుందని వివరించారు. ఉత్తరాంధ్ర అభివృద్ధిలో ఈ ప్రాజెక్ట్ కీలక మైలురాయని ఉద్ఘాటించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కృషితో ఈ భారీ ప్రాజెక్ట్ సాకారమైందని చెప్పుకొచ్చారు. రాష్ట్ర పారిశ్రామిక ప్రగతికి ఆర్సెలార్ మిట్టల్ - నిప్పన్ స్టీల్ ఇండియా ప్లాంట్ ఇంజిన్‌గా మారనుందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.




Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at Flat No. 301, 8-2-273, 276 & 277, 3rd Floor,Pavani Estate, Indradhanush Complex,Road No. 2, Banjara Hills,Hyderabad – 500034, Telangana, Editor : M.M.RAHMAN RNI No. APTEL/2013/50370